జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 18 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 313 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , ఉత్తరాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:44 AM , సూర్యాస్తమయం : 06:15 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## జేఈఈ పరీక్షల అడ్మిట్ కార్డుల విడుదల

న్యూఢిల్లీ,జనవరి17(ప్రజాజ్యోతి): జేఈఈ మెయిన్ సెషన్-1 పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శనివారం విడుదల చేసింది. జనవరి 21, 22, 23, 24 తేదీల్లో జరగనున్న పరీక్షలకు సంబంధించిన అడ్మిట్ కార్డుల్ని వెబ్‌సైట్‌లో

మిగతా12లో..

## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఐజీగా అభిషేక్ మహంతి

హైదరాబాద్,జనవరి17(ప్రజాజ్యోతి): తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. మున్సిపల్ షెడ్యూల్ విడుదలకు

మిగతా 2లో..




# తృణమూల్‌ను సాగనంపే సమయం వచ్చింది

- బెంగాల్ అభివృద్ధికి మమత ప్రధాన అడ్డంకి
- చొరబాటుదారులకు తృణమూల్ అండతో నష్టం
- అవినీతి కారణంగా ప్రజలకు చేరని పథకాలు
- బీహార్ తరవాత ఇప్పుడు బెంగాల్ వంతు
- మాల్దా సభలో తృణమూల్‌ను ఏకిపారేసిన ప్రధాని మోడీ
- పట్టాలకెక్కిన తొలి వందేభారత్ స్లీపర్
- మాల్దాలో జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని



కోల్‌కతా,జనవరి17(ప్రజాజ్యోతి): బెంగాల్ ప్రజల పట్ల ఏమాత్రం కనికరం లేని అధికార తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సాగనంపే సమయం వచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇక్కడి చొరబాట్లకు తృణమూల్ అండగా నిలవడం పెద్ద సమస్యగా మారిందన్నారు. బీజేపీ అభివృద్ధి మోడల్‌ను జెన్‌జీ తరం విశ్వసిస్తోందని.. ఈసారి బెంగాల్ ప్రజలు మార్పు కోరుతూ బీజేపీకి పట్టం కడతారనే నమ్మకం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. బృహన్ ముంబై ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం అనంతరం తొలిసారి పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు.

మిగతా 2లో..

# పాలమూరు బిడ్డల శ్రమతోనే ప్రాజెక్టులు

- పాలమూరుకు అన్యాయం చేసిన కేసీఆర్
- బిఆర్ఎస్ పాలనలో ఉమ్మడి జిల్లాకు తీరని అన్యాయం
- పదేళ్లపాటు ప్రాజెక్టులు కట్టకుండా తీవ్ర నిర్లక్ష్యం
- రూ.1,284 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పిన సీఎం రేవంత్






మహబూబ్‌నగర్, జనవరి17(ప్రజాజ్యోతి): దేశంలో ఏ ప్రాజెక్టు కట్టినా.. వాటిలో పాలమూరు బిడ్డల శ్రమ దాగి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారి చెమట అందులో ఉంటుందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.1,284 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. దేశంలోనే అత్యంత వెనుకబడిన మండలం ఈ జిల్లాలోని గట్టు మండలం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం పదేళ్లపాటు పాలమూరు జిల్లా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది. కేసీఆర్ పదేళ్లపాటు పాలమూరు జిల్లాకు ఒక్క ప్రాజెక్ట కూడా తీసుకురాలేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును 2013లో అప్పటి కాంగ్రెస్ నేతలు సాధించారు. ప్రాజెక్టు పేరు మీద రూ.23 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించారు కానీ, ప్రాజెక్టు పూర్తి చేయలేదు. ఉద్ధండాపూర్ జలాశయం భూ నిర్వాసితులకు నిధులు

మిగతా 2లో..

## గుజరాత్‌లో మారుతి సుజుకీ భారీ పెట్టుబడి

### రూ.35 వేల కోట్లతో కొత్త కార్ల తయారీ పరిశ్రమ




గాంధీనగర్,జనవరి17(ప్రజాజ్యోతి): ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ గుజరాత్‌లో మరో ప్లాంట్ ఏర్పాటు చేయబోతోంది. ఖోరజ్ వద్ద రూ.35 వేల కోట్ల వ్యయంతో కొత్త కార్ల తయారీ పరిశ్రమను నెలకొల్పనుంది. ఏటా 10 లక్షల కార్ల తయారీ లక్ష్యంగా ఏర్పాటువుతున్న ఈ ప్లాంట్ ద్వారా 12 వేలమందికి నేరుగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇందుకోసం గుజరాత్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 1750 ఎకరాలను

మిగతా 2లో..

## గణతంత్ర దినోత్సవ వేళ రాష్ట్రాలకు హై అలర్ట్

### ఉగ్రదాడుల నేపథ్యంలో కేంద్రం అప్రమత్తం



న్యూఢిల్లీ,జనవరి17(ప్రజాజ్యోతి): గణతంత్ర దినోత్సవం-2026 సందర్భంగా అన్ని రాష్ట్రాలకు భద్రతా సంస్థలు హై అలర్ట్ ప్రకటించాయి. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీని లక్ష్యంగా చేసుకుని ఉగ్రదాడి జరిగే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా పనిచేసే ఉగ్ర గ్రూపులు ఢిల్లీ, హరియాణా,

మిగతా 2లో..

## మున్సిపల్ ఎన్నికల్లో కీలక ముందడుగు

### రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

### ఎన్నికల సంఘానికి అందనున్న రిజర్వేషన్ల జాబితా

హైదరాబాద్,జనవరి 17(ప్రజాజ్యోతి): తెలంగాణలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికల పక్రియలో కీలక ముందడుగు పడింది. 10 మున్సిపల్ కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీలకు సంబంధించిన

మిగతా 2లో..

## నేడు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో సీఎం పర్యటన

### సిపిఐ శతవార్షికోత్సవ సభలో పాల్గొననున్న రేవంత్


### జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

### మేడారంలో ఆలయం ప్రారంభించనున్న సీఎం

### అక్కడే కేబినెట్ భేటీకి ఏర్పాట్లు పూర్తి

వరంగల్,జనవరి17(ప్రజాజ్యోతి): ఖమ్మం వరంగల్ జిల్లాల్లో సిఎం రేవంత్ రెడ్డి నేడు పర్యటించనున్నారు. ఖమ్మంలో సిపిఐ వందో వార్షికోత్సవంలో పాల్గొననున్నారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరవుతారు. మద్దులపల్లిలో జెఎన్టీయూ కళాశాలకు శంకుస్థాపనతో పాటు, నర్సింగ్ కాలేజీని

మిగతా 12లో..



## జనవరి 28నుండి మేడారం జాతర

### కాకతీయ రాజుతో పోరాడి నేలకొరిగిన కోయరాజులు

### నాటినుంచే మేడారం జాతరకు శ్రీకారం

ములుగు,జనవరి17(ప్రజాజ్యోతి): రెండేళ్లకోమారు జరిగే మేడారం జాతర ఈ యేడు జనవరి 28 నుండి 31 వ తేదీ వరకు జరుగుతుంది. జాతర మొదటి రోజైన 28న కన్నేపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకు వస్తారు. అదే రోజు కొండాయి నుండి గోవిందరాజులును, పూనుగుండ్ల నుండి పడిగిద్దరాజులను గద్దెలపై ప్రతిష్టింప చేస్తారు. రెండవ రోజున 29నసమ్మక్కను చిలుకల గుట్ట నుండి పూజార్లు తీసుకోని వచ్చి గ్దదెపై ప్రతిష్టింప చేస్తారు. మూడో రోజున శుక్రవారం పూర్తి మొక్కుల చెల్లింపు, నాలుగవ రోజు సాయంత్రం దేవ దేవతలను తిరిగి వన ప్రవేశం చేస్తారు. వంశపారంపర్యంగా వస్తున్న ఆదివాసులే పూజార్లు కావడం ఈ జాతర పూర్తిగా ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం నిర్వహించడం ప్రత్యేకత. తమ కోర్కెలు తీర్చమని భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లము) నైవేద్యంగా సమర్పించుకుంటారు. తెలంగాణ రాష్ట్రంలో

మిగతా 12లో..

## బంగ్లాలో ఆగని హింస

### మరో హిందూ యువకుడి దారుణ హత్య

ఢాకా,జనవరి17(ప్రజాజ్యోతి): బంగ్లాదేశ్‌లో మైనారిటీలే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. తాజాగా మరో హిందువును కారుతో తొక్కించి మరీ దారుణంగా హత్య చేశారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.

మిగతా 12లో..

## ఇరాన్ అల్లర్ల కుట్రదారు ట్రంప్

### తీవ్ర విమర్శలు చేసిన ఇరాన్ సుప్రీం ఖమేని

టెహ్రాన్,జనవరి17(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిరసనలకు మద్దతిచ్చిన ట్రంప్‌ను నేరస్థుడిగా పరిగణిస్తున్నామన్న ఆయన.. ఇరాన్‌లో ఆందోళనలకు, ప్రాణ నష్టానికి ఆయనే కారణమని

మిగతా 12లో..

## తుగ్లక్ పాలన ఏంటో చూస్తున్నాం

- సికింద్రాబాద్ అస్తిత్వం దెబ్బతీసేలా చర్యలు
- సికింద్రాబాద్‌పై పోరాటం ఆపేది లేదు
- పునర్విభజన పేరుతో జిల్లాల రద్దు
- ప్రభుత్వ ప్రయత్నాలను తిప్పి కొట్టాలి
- పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు



హైదరాబాద్,జనవరి17(ప్రజాజ్యోతి): హైదరాబాద్, సికింద్రాబాద్ కు ఎంతో చరిత్ర ఉందని.. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని తొలగించే విధంగా చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో తుగ్లక్ గురించి పుస్తకాల్లో చదువుకున్నాం.. ప్రత్యక్షంగా తుగ్లక్ అంటే ఎలా ఉంటాడో కనిపిస్తుందని విమర్శించారు.

మిగతా 12లో..

# సంపాదకీయం

## అనేక దేశాల్లో అస్థిరతలకు కుట్రలు

ప్రపంచంపై పెత్తనం సాగించాలన్న ట్రంప్ రాజ్యకాంక్ష కారణంగా అనేక దేశాల్లో అస్థిరత నెలకొంటోంది. అయితే సుంకాలు లేదంటే బెదరింపులు..మరీ అయితే దాడులు అన్న మంత్రాన్ని ఎంచుకున్న ట్రంప్ రంపం కోతలు పెడుతున్నారు. అనేక దేశాలు ఇప్పుడు ట్రంప్ గుప్పిట్లో ఇరుక్కున్నాయి. పైకి తీయగా మాట్లాడుతూ..తన ధృతరాష్ట్ర కౌగిలిని బిగిస్తున్నారు. వెనిజులా తరవాత ఇరాన్‌లో అదే తరహా సన్నాహాలకు దిగినా ఎందుకనో వెనకడుగు వేశారు. అమెరికా సిఐఎ ఇప్పుడు ప్రపంచంలో చిచ్చు పెట్టే పనిలో ఉంది. శ్రీలంక,బంగ్లాదేశ్,నేపాల్, ఇరాన్, ఇరాక్, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక దేశాల్లో అంతర్గత కలహాలకు ఆజ్యం పోస్తోంది. భారత్‌ను దెబ్బతీసేందుకు నానారకాల గడ్డి కరిచింది. సిఐఎ గుప్పిట తెలియకుండానే పడ్డ ఎందరో తమ దేశంలో అస్థిరతకు కారణం అవుతున్నారు. అందులో భారత్‌లోని కొందరు నేతలు కూడా ఉన్నా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. ఎందుకంటే కొంతకాలంగా భారత్‌లో అస్థిరతకు అనేక రకాల ప్రయత్నాలు సాగాయి. మణిపూర్ అల్లర్లు, రైతుల ఆందోళనలు, సర్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు, సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, బంగ్లాను ఎగదోయడం, పాక్‌కు పాలుపోసి పెంచడం వంటివన్నీ భారత్‌లో అస్థిరతకు కారణాలుగా చూడాలి. తాజాగా ఇరాన్‌లో సాగుతున్న ఆందోళనలను అమెరికా ఎగదోస్తోంది. అక్కడి ప్రజల్లో విషం నిండానికి ప్రయత్నం చేస్తోంది. అయితే ఇరాన్‌పై సైనిక చర్య తప్పదంటూ ఇటీవల వరుస హెచ్చరికలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి వెనక్కి తగ్గినట్టే కనిపిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు చేపట్టిన నిరసనకారుల అణచివేత విషయంలో టెహ్రాన్ మొత్తబడినట్లు కనిపిస్తోందని పేర్కొన్న ఆయన.. సమీప భవిష్యత్తులో ఆ దేశంపై దాడి చేయబోమన్న సంకేతాలిచ్చారు. దనీఇకి కూడా కారణం లేకపోలేదు. ఇరాన్‌పై దాడులకు దిగితే ఆ దేశంలో అనిశ్చితి మరింత పెరిగే ముప్పుండటంతో పాటు అది దీర్ఘకాలిక యుద్ధంగా పరిణమించే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు వచ్చాయి. అలాగే ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తే అవకాశాలు ఉండటం క ఊడా అమెరికా గమనించి ఉంటుంది. పరిమిత స్థాయి సైనిక చర్యతో ఆగిపోకుండా దీర్ఘకాలం పాటు దాడులు కొనసాగించక తప్పని పరిస్థితులు నెలకొంటే కొత్త తలనొప్పులు రావచ్చని ట్రంప్‌కు సలహాలు అందాయని అంటున్నారు. అందుకే సైనిక చర్యపై ట్రంప్ నిర్ణయం మార్పునకు కారణమైనట్లు తెలుస్తోంది. నిరసనకారులపై ఉక్కుపాదం మోపితే ఇరాన్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ట్రంప్ పదేపదే హెచ్చరించాక కొంత తగ్గారని గమనించాలి. 24 గంటల్లోనే టెహ్రాన్‌పై వాషింగ్టన్ సైనిక చర్యకు దిగడం ఖాయమనీ అంతా అనుకున్నారు. పశ్చిమాసియాలోని పలు వైమానిక స్థావరాల నుంచి అమెరికా హడావుడిగా తన బలగాలను కొంతమేర ఉపసంహరించుకోవడంతో సైనిక చర్య తప్పదన్న వార్తలకు బలాన్నిచ్చాయి. అయితే ట్రంప్ కొంత తెలివిని ప్రదర్శించారనే అనుకోవాలి. అందుకే ప్రస్తుతానికి సైనిక చర్య ప్రయత్నాలు నిలిచిపోయినట్టే కనిపిస్తున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో చురుగ్గా పాల్గొన్న ఎర్ఫాన్ సొల్తానీ అనే 26 ఏళ్ల యువకుడికి ఈ నెల 14న మరణశిక్ష అమలు చేయాలని ఇరాన్ తొలుత భావించింది. కానీ చివరి నిమిషాల్లో ఆ శిక్ష అమలును నిలిపివేసింది. సైనిక చర్యపై ట్రంప్ వెనక్కి తగ్గడానికి ఇది బాగా ఉపయోగపడిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇరాన్‌పై దాడుల విషయంలో ట్రంప్ వెనక్కు తగ్గడానికి ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు కూడా ఓ ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇరాన్ అంత తేలికగా తలొగ్గబోదని ట్రంప్‌నకు నెతన్యాహు హితబోధ చ ఏసి ఉంటారని కూడా అంటున్నారు. గతంలో టెహ్రాన్‌పై సైనిక చర్యను కోరిన నెతన్యాహుయే ఇప్పుడు దాడులు వద్దని స్వయంగా చెప్పడం ట్రంప్‌ను పునరాలోచనలో పడేసి ఉంటుందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. గల్ఫ్‌లో అమెరికా మిత్రదేశాలైన సౌదీ అరేబియా, ఖతార్, ఒమన్ వంటి దేశాలతో పాటు ఈజిప్టు కూడా సైనిక చర్య నివారణకు ట్రంప్‌తో ముమ్మరంగా దౌత్య ప్రయత్నాలు చేశాయి. ఇరాన్‌పై దాడులు ప్రాంతీయంగా యుద్ధమేఘాలకు కారణమవుతాయని, దానివల్ల అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కుదుపులకు లోనవుతుందని సూచించాయి. అయితే ఇరాన్‌లో నిరసనకారులపై హత్యాకాండను ఆపడమే తన ప్రాథమిక లక్ష్యమని ఆయా దేశాల అధికారులతో ట్రంప్ తెలిపారు. టెహ్రాన్ ఆ దిశగా సంకేతాలిస్తే సైనిక చర్యకు దిగబోనని స్పష్టం చేశారు. ఆపై కొన్ని గంటలకే ఎర్ఫాన్ సొల్తానీ మరణశిక్షను టెహ్రాన్ నిలిపివేయడం, 'ఇది శుభవార్త.. ఇదే కొనసాగుతుందని ఆశిస్తున్నా' అంటూ అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యలు చేయడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. నిరసనకారుల మరణశిక్షలను నిలిపివేసినందుకు ఇరాన్‌కు ట్రంప్ కృతజ్ఞతలు తెలపడం గమనార్హం. ఇదిలావుంటే ఇరాన్ అత్యంత తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఆర్థిక కష్టాలపై ప్రారంభమైన నిరసనలు దేశవ్యాప్తంగా విస్తరించి, సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖామెనీ అధికారానికి నిరంతర సవాలుగా మారింది. హింస పెరుగుతున్న వేళ, ఉరిశిక్షల బెదిరింపులు, దాదాపు సంపూర్ణ ఇంటర్నెట్ నిలిపివేత, అలాగే ముఖ్యంగా అమెరికా వంటి విదేశీ శక్తుల జోక్యం...ఇరాన్ అంతర్గత కలకలిని మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. మానవ హక్కుల సంస్థలు పరిస్థితులు వేగంగా క్షీణిస్తున్నాయని హెచ్చరిస్తున్నాయి. సంపూర్ణ ఇంటర్నెట్ బ్లాక్‌ఔట్ కారణంగా హత్యలు, అరెస్టులపై ఖచ్చితమైన సమాచారం అందడం లేదని తెలుస్తోంది. ఇప్పటికే ఇరాన్‌లోని 31 ప్రావిన్సులన్నింటిలోనూ నిరసనలు చెలరేగాయి. 180కు పైగా నగరాల్లో వందలాది ప్రదర్శనలు నమోదయ్యాయి. ఇటీవలి వారాల్లో కనీసం 850 మంది మరణించారని, 2,300 మందికి పైగా అరెస్టయ్యారని హక్కుల సంఘాలు అంచనా వేస్తున్నాయి. బ్లాక్‌ఔట్ వల్ల కుటుంబాలు పరస్పరం సంబంధాలు కోల్పోయాయి. ఇదంతా జరుగుతుండగానే భద్రతా బలగాలు తమ దమన చర్యలను మరింత కఠినతరం చేశాయి. తాజా నిరసనలకు కారణం ఆర్థిక పతనం ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. ఇరానియన్ రియాల్ చరిత్రలో ఎన్నడూ లేని స్థాయికి పడిపోయింది. ద్రవ్యోల్బణం సుమారు 40 శాతానికి చేరింది. ఆహారం, ఇంధన ధరలు ఆకాశాన్నంటాయి. పెట్రోల్ ధరల పెంపు, చాలా వస్తువులపై సబ్సిడీ మారకపు రేట్ల రద్దు ఇవన్నీ అనేక కుటుంబాలను అంచుల దాకా నెట్టాయి. అయితే నిరసనలు త్వరలోనే ఆర్థిక అంశాలను దాటి, రాజకీయ దమనంపై ఉన్న కోపాన్ని ప్రతిబింబించాయి. నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘర్షణాత్మక ధోరణి అవలంబించారు. నిరసనలు కొనసాగించాలని ఇరానీయులను ప్రోత్సహిస్తూ వచ్చారు. మొత్తంగా ట్రంప్ వెనక్కి తగ్గినా ఇరాన్ తాజా పరిస్థితులు దారికి వస్తాయా అన్నది అనుమానమే. ఛాందసవాద పాలన కారణంగా ప్రజలు నలిగిపోతున్నారు. దీనినుంచి బయటపడే మార్గాలను ఇరాన్ ఆలోచించాల్సి ఉంది.

# తృణమూల్‌ను సాగనంపే సమయం వచ్చింది




మొదటిపేజీ తరువాయి..
ఈ ఏడాది ప్రథమార్ధంలో బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. రాష్ట్రంలో అవినీతి కారణంగా కేంద్ర పథకాల ప్రయోజనాలు.. పేద ప్రజలకు చేరడం లేదని ప్రధాని ఆరోపించారు. బెంగాల్‌లోని పేదలందరికీ సొంత ఇళ్లు, ఉచిత రేషన్‌తో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందాలన్నదే తన కోరిక అని అన్నారు. పేద ప్రజల కోసం పంపిన సొమ్ములను టీఎంసీ నేతలు లూటీ చేస్తున్నారన్నారు. 'టీఎంసీ ప్రభుత్వం నాకు, బెంగాల్ ప్రజలకు శత్రువుగా మారుతోంది' అని తీవ్రంగా ఆక్షేపించారు మోదీ. బెంగాల్ విజన్‌తోనే 2047 నాటికి అభివృద్ధి భారత్ విజన్ సాకారమవుతుందని ప్రధాని అన్నారు. ఒడిశా, త్రిపుర, అస్సాం, బిహార్‌లో బీజేపీ వరుస విజయాలను ప్రస్తావిస్తూ, ఇప్పుడు బెంగాల్‌లో సుపరిపాలనకు సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో బీజేపీ ఇటీవల చారిత్రక విజయం సాధించిందని, ముఖ్యంగా ముంబై పురపోరు ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిందని గుర్తుచేశారు. 'ఈసారి బెంగాల్లో మార్పు అవసరముందని నేను చెబుతాను.. బీజేపీ సర్కార్ కావాలి' అని మీరు చెప్పండి.. అంటూ సభికులను మోదీ ఉత్సాహపరిచారు. కేంద్ర పథకాలను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని అడ్డుకోవడంపై విమర్శలు గుప్పిస్తూ.. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అడ్డుకున్న ఏకైక రాష్ట్రం బెంగాల్ అని, పేద ప్రజలకు ఎలాంటి పథకాలు అందనీయడం లేదని మోదీ చెప్పారు. ఇలాంటి క్రూర ప్రభుత్వానికి గుడ్‌బై చెప్పే సమయం వచ్చిందన్నారు. మాల్దాలో ఫ్యాక్టరీలు లేకపోవడంతో మాల్దా, ముర్షిదాబాద్ ప్రజలు ఉద్యోగాల కోసం వలసలు వెళ్తున్నారని, మామిడి రైతులు ప్రభుత్వ విధానాలు, వరదల సమయంలో చూపిస్తున్న నిర్లక్ష్యంతో ఎంతో నష్టపోతున్నారని అన్నారు. గంగా, ఫులాహార్ నదీ తీర కోత కారణంగా వేలాది మంది ఇళ్లు కోల్పోయారని, రక్షణ గోడ కోరుతూ ప్రజలు చేస్తున్న ఆర్తనాదాలను టీఎంసీ సర్కార్ ఖాతారు చేయడం లేదని విమర్శించారు. కేంద్రం పంపిన వరద సహాయక నిధులు లబ్ధిదారులకు చేరలేదని కాగ్ నివేదకలు కూడా చెబుతున్నాయని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ అనుచిత విధానాలకు స్వస్తి చెప్పి, వరదల నివారణకు సమగ్ర పరిష్కారం కల్పిస్తామని, మామిడి సాగు చేసే మాల్దా రైతుల కోసం కోల్డ్ స్టోరేజీ సౌకర్యం కల్పించి ఆర్థికంగా బలపడేలా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆకాంక్షలను తీర్చడంలో మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం విఫలమైందని, బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చే భాజపా ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. బిహార్‌లో ఎన్డీయే విజయం సాధించిందని, ఇక బెంగాల్‌కు సమయం ఆసన్నమైందన్నారు. ఈ సందర్భంగా బెంగాల్‌కు అసలైన సవాల్ చొరబాట్లేనని, వీటిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. బెంగాల్‌కు అతిపెద్ద సవాల్ చొరబాట్లేనని.. వీటి కారణంగానే మాల్దా, ముర్షిదాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగుతున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. చొరబాట్ల ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల జనాభా వర్గీకరణలోనూ మార్పు వచ్చిందని, వీటిని అరికట్టడానికి తృణమూల్ కాంగ్రెస్ ఎటువంటి చర్యలు చేపట్టలేదని దుయ్యబట్టారు. రాష్ట్రానికి వరద సహాయ నిధులను 40 సార్లు అందించామని, అయినా అవి అసలైన లబ్దిదారులకు చేరలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కేంద్రం నిధులను తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం కొల్లగొడుతోందని.. ఆ పార్టీ అవినీతి, హింస, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడే పార్టీ అని అన్నారు. టీఎంసీ అధికారం కోల్పోయి.. భాజపా అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. తూర్పు భారత్ దశాబ్దాలుగా వెనకబడి ఉందన్నారు. భారత్‌లో తొలి వందేభారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో జరిగిన కార్యక్రమంలో ఈ అధునాతన రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు స్లీపర్ రైల్లో ప్రయాణించే విద్యార్థులతో మోదీ ముచ్చటించారు. రైలు లోపలికి వెళ్లి అందులోని సౌకర్యాలను ప్రధాని పరిశీలించారు. పశ్చిమ బెంగాల్‌లోని హావ్‌డా- నుంచి అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య ఈ రైలు రాకపోకలు సాగించనుంది. వందేభారత్ స్లీపర్ రైలు గంటకు 180 కి.మీ. గరిష్ఠ వేగాన్ని సాధించగలిగింది. రైల్వే భద్రత కమిషనర్ (సీఆర్ఎస్) సమక్షంలో కోటా (రాజస్థాన్) నుంచి నాగ్దా (మధ్యప్రదేశ్) మధ్య తుది పరీక్షలు నిర్వహించగా రైలు ఈ వేగాన్ని చేరుకుంది. గాజు గ్లాసుల్లో నీళ్లు నింపి ఒకదానిపై ఒకటిగా ఈ రైలింజిన్‌లో ఉంచినా.. రైలు గరిష్ఠ వేగాన్ని చేరుకున్నప్పుడు కూడా ఏమాత్రం నీళ్లు తొణకకపోవడాన్ని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గతంలో సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఈ రైల్లో 16 కోచ్‌లు ఉన్నాయి. వీటిలో ఆకర్షణీయమైన (ఏసీ) స్లీపర్ బెర్తులు, అధునాతన సస్పెన్షన్ వ్యవస్థ, నిప్పును గుర్తించే వ్యవస్థలు, సీసీటీవీ నిఘా వంటివి ఉంటాయి. విమానంలో ప్రయాణించిన అనుభూతిని కలిగించేలా ఇందులో సౌకర్యాలను ఏర్పాటుచేశారు. ఇందులో కనీస ఛార్జి రూ.960 నుంచి ప్రారంభమవుతుంది. ఆర్ఏసీ, వెయిటింగ్ లిస్ట్ వంటి వాటిని ఇందులో అనుమతించరు.

# పాలమూరు బిడ్డల శ్రమతోనే ప్రాజెక్టులు



మొదటిపేజీ తరువాయి..
చెల్లించలేదు. సంగంబండ వద్ద బండ పగుల గొట్టేందుకు కేసీఆర్ పదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారు. గతంలో పాలమూరు జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. జిల్లాలోని ప్రాజెక్టుల గురించి అడగలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ పెడితే సభకు రాకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. భాజపా ఎంపీలు రాష్ట్రానికి ఐఐఎం సాధిస్తే.. పాలమూరు జిల్లాలోనే భూమి ఇచ్చే బాధ్యత నాదని అన్నారు. పాలమూరు జిల్లాను వెనకబడిన జిల్లాగా ఇంకా ఎన్నాళ్లు చూపించాలి? పదేళ్లలో రూ.1.80లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ.. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటి పూర్తి చేశారు.. అది మూడేళ్లకే కుప్పకూలింది. పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే బాధ్యత నాది. ఇవాళ రాష్ట్రంలో 3.50 కోట్ల మంది పేదలకు రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తున్నాం. గతంలో పదేళ్ల పాటు పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. మారీచ, సుబాహులు ఏ రూపంలో వచ్చినా ఈ సారి ప్రజలు తరిమి కొడతారని సీఎం అన్నారు. భారత తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు, విద్యకే తొలి ప్రాధాన్యత ఇచ్చారని, తమ ప్రభుత్వం కూడా వాటికే ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి సీఎం భూమి పూజ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ హయాంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులే ఇప్పటికీ జీవనాధారం అయ్యాయన్నారు. గతంలో భూస్వాములు, దొరల వద్ద లక్షలాది ఎకరాలు ఉండేదదని, భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి మిగులు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచిందని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు పేదలకు పంచేందుకు ప్రభుత్వం వద్ద భూమి లేదని, ఇప్పుడు చేయగలిగింది మంచి విద్య అందించటమేనన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. నిబద్ధత లేని చదువు వల్ల ప్రయోజనం ఉండదని, ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలని సూచించారు. 25 ఏళ్లు కష్టపడి చదివితే.. 75 ఏళ్ల వరకు గౌరవంగా జీవించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహా, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీకే అరుణ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# గుజరాత్‌లో మారుతి సుజుకీ భారీ పెట్టుబడి

మొదటిపేజీ తరువాయి..
మారుతీ సుజుకీకి కేటాయించింది. గాంధీనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ఎండీ హిసాచీ తకేయూచీ పెట్టుబడుల ధ్రువీకరణ పత్రాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌కు అందజేశారు. భారత ఆటోమొబైల్ హబ్స్‌లో గుజరాత్ ఒకటిగా నిలిచిందని, ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని సీఎం 'ఎక్స్' వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారత్-జపాన్ భాగస్వామ్యాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం హర్ష్ సంఘ్వీ, మారుతీ సుజుకీ ప్రతినిధులు పాల్గొన్నారు. 1983లో మారుతీ సుజుకీ దేశీయంగా తన కార్యకలాపాలను ప్రారంభించింది. హరియాణాలోని గురుగ్రామ్‌లో తొలి ఎ÷-లాంట్‌ను నెలకొల్పింది. తర్వాత తన ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకుంటూ వచ్చింది. గుజరాత్‌లో ఇది వరకే ఒక ఎ÷-లాంట్ నెలకొల్పిన ఆ కంపెనీ.. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా కార్ల తయారీని చేపట్టేందుకు కొత్త ఎ÷-లాంట్ ఏర్పాటుకు పూనుకుంది. ఏటా 40 లక్షల కార్ల తయారీని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం 17 మోడళ్లను 650 రకాల వేరియంట్లను మారుతీ దేశ, విదేశీ మార్కెట్లలో విక్రయిస్తోంది. 2025లో 22.55 లక్షల కార్లను మారుతీ ఉత్పత్తి చేసింది.

# గణతంత్ర దినోత్సవ వేళ రాష్ట్రాలకు హై అలర్ట్

మొదటిపేజీ తరువాయి..
పంజాబ్, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, ముంబై, హైదరాబాద్ సహా పలు ప్రధాన నగరాల్లో దాడులకు పాల్పడే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ బ్యూరో(ఎః) హెచ్చరించింది. ఆయా నగరాల్లోని రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఉగ్రమూకలు గగనతలం నుంచి డ్రోన్ల ద్వారా దాడులు జరిపే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని ముఖ్య ప్రాంతాల్లో మాక్‌డ్రిల్ నిర్వహిస్తూ నిఘా పెంచారు అధికారులు. ఇప్పటికే సుమారు 50,000 మందికి పైగా పోలీసులు, 65 కంపెనీల పారామిలిటరీ దళాలు ఢిల్లీలో మోహరించారు. గణతంత్ర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాల భద్రతా బలగాలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో పేర్కొంది.

# జేఈఈ పరీక్షల అడ్మిట్ కార్డుల విడుదల

మొదటిపేజీ తరువాయి..
అందుబాటులో ఉంచింది. దేశవ్యాప్తంగా జనవరి 21, 22, 23, 24, 28 తేదీల్లో జేఈఈ మెయిన్ పేపర్-1 పరీక్ష, 29న పేపర్ -2 పరీక్ష జరగనున్నాయి. ప్రస్తుతానికి తొలి నాలుగు రోజుల అడ్మిట్ కార్డులను విడుదల చేయగా.. 28, 29 తేదీల్లో జరిగే పరీక్షలకు సంబంధించిన అడ్మిట్ కార్డులను తర్వాత విడుదల చేయనున్నారు. మొత్తం రెండు షిఫ్టుల్లో ఈ పరీక్షలు జరుగుతాయి. తొలి షిఫ్టు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు; రెండో షిఫ్టు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తారు.

# తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ

మొదటిపేజీ తరువాయి..
ముందే అధికారుల బదిలీ జరగడం విశేషం. ఈ క్రమంలో 20మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఐజీగా అభిషేక్ మహంతి నియమితులయ్యారు. లాజిస్టిక్స్ ఎడిగా గజారావు భూపాల్, ఇంటెలిజెన్స్ డిఐజిగా ఆర్.భాస్కరన్, ఫ్యూచర్ సిటీ అడిషనల్ సీపీగా చందన దీప్తి, సైబరాబాద్ డిసిపిగా టి.అన్నపూర్ణ, ట్రాఫిక్-3 డిసిపిగా రాహుల్ హెగ్డే బదిలీ అయ్యారు. అలాగే అవిఆ ఎస్పీగా ఆర్.వెంకటేశ్వర్లు, హైదరాబాద్ క్రైమ్ డిసిపిగా ఎస్.చైతన్యకుమార్, ట్రాఫిక్-1 డిసిపిగా అవినాష్ కుమార్, ట్రాఫిక్-2 డిసిపిగా కాజల్, సైబరాబాద్ కమిషనరేట్ డిసిపిగా శేషాద్రిని రెడ్డి, మల్కాజ్‌గిరి కమిషనరేట్ డిసిపిగా రాహుల్ రెడ్డి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ డిసిపిగా శివం ఉపాధ్యాయ, మల్కాజ్‌గిరి ట్రాఫిక్-2 డిసిపిగా వి.శ్రీనివాసులు బదిలీ అయ్యారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కీలక ముందడుగు

మొదటిపేజీ తరువాయి..
రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. శనివారం సాయంత్రానికి మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్ల రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కానుంది. రాత్రికి లేదాఆదివారం ఉదయానికి రాష్ట్ర ఎన్నికల సంఘానికి రిజర్వేషన్ల జాబితా అందజేసే అవకాశం ఉంది. ప్రభుత్వం జీవో ఇచ్చిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు ఎస్ఈసీ సిద్ధంగా ఉంది. ఒకటి, రెండు రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. 10 కార్పొరేషన్లలో ఎస్సీ-1, ఎస్టీ-1, బీసీ-3(ఒకటి మహిళ)లకు కేటాయించారు. జనరల్ కేటగిరీలో ఐదు స్థానాలకు గానూ ఏకంగా నాలుగు స్థానాలను మహిళలకు కేటాయించారు. 121 మున్సిపాలిటీల్లో ఎస్సీ-17, ఎస్టీ-5, బీసీ-38, జనరల్-61 కేటాయించడం జరిగింది.కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు... ఇలా ఉన్నాయి. కొత్తగూడెం కార్పొరేషన్ - ఎస్టీ (జనరల్),రామగుండం కార్పొరేషన్- ఎస్సీ (జనరల్),మహబూబ్‌నగర్ కార్పొరేషన్- బీసీ మహిళ, మంచిర్యాల కార్పొరేషన్- బీసీ (జనరల్), కరీంనగర్ కార్పొరేషన్ - బీసీ (జనరల్), ఖమ్మం కార్పొరేషన్- మహిళ (జనరల్), నిజామాబాద్ కార్పొరేషన్- మహిళ (జనరల్), వరంగల్ కార్పొరేషన్- జనరల్, జీహెచ్ఎంసీ - మహిళ (జనరల్)నల్లగొండ కార్పొరేషన్- మహిళ (జనరల్) కు కేటాయించారు.

**LOST OF PASSPORT**

I, **Ravula Vengal Rao** S/o. Ravula Raghavaiah, R/o. 3-96/1, Shivashakti Sai Colony, Nagaram, Medchal-Malkajgiri District.This notice is hereby given to caution the general public that the above said has lost his original passport bearing no. B2974541, issued at Hyderabad on 03-11-2000, while travelling from house to HAL, Balanagar. A complaint pertaining to lost documents have been registered at Cyberabad Commissionerate Office.The general public are hereby cautioned not to deal with the said lost documents in any manner. If anyone found may handover the documents to the under-mentioned.

**From: Ravula Vengal Rao**
**Mob: 9908769078**

# క్రీడారంగంలో నూతన ఉత్సహంతో దూసుకుపోతున్న డబ్బా?

ఎల్లప్పుడూ అండదండలు ఉంటాయని,అధైర్యపడవద్దని, ధైర్యం నింపుతున్న,డబ్బా సర్పంచ్, దొంగ్రే సంతోష్..





**చింతలమానేపల్లి:జనవరి 17,(ప్రజాజ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతలమానేపల్లి మండలంలోని డబ్బా గ్రామం క్రీడారంగంలో కబడ్డీ, క్రికెట్,, లాంగ్ జంప్,వంటి వివిధ క్రీడాల్లో డబ్బా గ్రామ క్రీడాకారులు ఉ యువకులు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో సత్తా చాటుతు డబ్బా గ్రామ గొప్పతనాన్ని సమాజానికి చాటుతూ ఉత్సహంతో ముందుకు దూసుకెళ్ళుతున్నారు. 1.డబ్బా గ్రామంలో గత వారం నిర్వహించిన కబడ్డీ పోటిల్లో ఆసిఫాబాద్ జిల్లా జట్లతో పాటు మంచిర్యాల జిల్లా, మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా జట్లు పాల్గని ఆడిన కానీ ఎంత పెద్ద జట్లనైనా ఓడించి డబ్బా వారియర్స్ కబడ్డీ జట్టు విజేతగా నిలిచి డబ్బా గ్రామనికే వన్నె తెచ్చిన గౌరవమైన పేరుని నిలిపింది. ఇదే తరుణంలో 2.బెజ్జూర్ మండలంలోని కుంటలమానెపల్లి గ్రామంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ లో డబ్బా వారియర్స్ జట్టు విజేతగా నిలిచి ఔరా..? అనిపించింది. 3.డబ్బా గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో డబ్బా గ్రామ జైభీం జుట్టు క్రికెట్ టోర్నమెంట్లో విజేతగా నిలిచి, డబ్బా గ్రామం అంటే కేవలం ఒకే ఆటకే పరిమితం కాదని, అన్నీ క్రీడాల్లో కూడా సత్తా చాటుతాం అనీ చెప్పుతామని నిరూపిస్తున్నారు. ఇంకో తరుణంలో ఒక సంవత్సరం నర క్రితం 4.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడాల్లో డబ్బా గ్రామ క్రీడాకారుడు దుర్గం నిఖల్ లాంగ్ జంప్ విభాగంలో మొదటి విజేతగా నిలిచి జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ఈ తరుణంలో డబ్బా గ్రామంలో క్రీడాలను ప్రోత్సహిస్తూ క్రీడా రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి నూతనంగా ఎన్నికైన డబ్బా సర్పంచ్ సంతోష్ దొంగ్రిలి డబ్బా స్పోర్ట్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి శ్రీకారం చుట్టారు. క్రీడాలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయి అనీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి దోహదం పడుతాయనీ, భావిస్తు క్రీడాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానీ డబ్బా సర్పంచ్ దొంగ్రే, సంతోష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## లక్ష్మగౌడ్ పెద్ద కర్మ కార్యక్రమానికిఆర్థిక సహాయం

- కనికి గ్రామ కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు,, గ్రామస్తులుఅందజేత......




**చింతలమానేపల్లి:జనవరి 17,(ప్రజాజ్యోతి) :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం కనిక గ్రామానికి చెందిన దేవరకొండ లాస్మగౌడ్ 2026జనవరి 01న మృతి చెందారు,వారి మృతికి గ్రామస్తులు విచారం వ్యక్తం చేసి, నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మానవతా భావంతో, దృక్పధంతో,శోకసంతప్త కుటుంబానికి ఆర్థికంగా, నైతికంగా అండగా నిలుస్తూ, 75 కిలోల బియ్యం, ఒక కాటన్ ఆయిల్ ప్యాకెట్‌ను సహాయంగా అందజేశారు. ఈ సహాయం కుటుంబానికి కొంత ఊరట కలిగించిందని గ్రామస్తులు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు,ధైర్యం, భరోసా, మేమున్నాము, అధైర్యపడవద్దుఅని, సమాజంలో ఐక్యతను, మానవీయ విలువలను పెంపొందిస్తాయని,పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు,కనికి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ మున్సిపాలిటీలో ఉపాధి హామీపథకాన్ని కొనసాగించాలి

కేంద్ర మంత్రకి విన్నదించిన జిల్లా బిజెపి అధ్యక్షులు రితిష్ రాథోడ్



**ఖానాపూర్ జనవరి 17 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ గ్రామపంచాయతీ గత ఏడు సంవత్సరాల క్రితం మున్సిపాలిటీగా మారడంతో ఉపాధి హామీ పథకాన్ని తొలగించారు దీంతో ఈ ప్రాంత కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ మేరకు నిర్మల్ జిల్లాకు చెందిన బిజెపి అధ్యక్షులు రితీష్ రాథోడ్, ఖానాపూర్ మున్సిపాలిటీ ప్రజల విన్నపం మేరకు బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ముధోల్ ఎమ్మెల్యే రామ రావు పటేల్‌తో కలిసి ఖానాపూర్ బీజేపీ నాయకులు శనివారం హైదరాబాద్‌లో ఖానా పూర్ మున్సిపాలిటీలో విబిజి రామ్జి పథకాన్ని ప్రారంభించాలని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి అందజేశారు. ఈ సందర్భంగా రితేష్ రాథోడ్ మాట్లాడుతూ. ఖానాపూర్ పంచాయతీలో సుమారు 7వేల జాబ్ కార్డులు ఉండేవని,ఇక్కడి ప్రజలు వ్యవసాయం, వ్యవసాయ కూలీలుగా పనిచేస్తు, జీవనం సాగించేవారని పేర్కొన్నారు. ఖానాపూర్ పట్టణంలో నిరుపేద కూలీలే అత్యధికంగా ఉండడం, ఎలాంటి పరిశ్రమలు లేవని అన్నారు. ఉపాధి హామీ పాథకానికి పట్టణం చుట్టుపక్కల వ్యవసాయ, భూములు, అటవీ ప్రాంతం అనుకూలంగా ఉందని, వెంటనే కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న VB-G RAM-G పథకాన్ని తిరిగి ప్రారంభించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికోరారు దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని రితేష్ రాథోడ్ ప్రజాజ్యోతితో తెలిపారు. ఇందులోజిల్లా ప్రధాన కార్యదర్శి నల్లా రవీందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్, మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం రబ్బెనలో ఎస్సై సూచనలు



**రెబ్బెన 17 ప్రజా జ్యోతి :** రెబ్బెన మండల కేంద్రంలో గురుకుల బాలిక హాస్టల్ ప్రాంగణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటకృష్ణ ప్రజలకు విలువైన సూచనలు తెలియజేసినారు. సంక్రాంతి ముగ్గుల అలంకరణలతో సూచనలు సలహాలు ఇచ్చారు ఎస్సై మాట్లాడుతూ. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని. నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు సీటు బెల్టు ఉపయోగించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని ఇది చట్టరీత్యా నేరమని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు అని సూచించారు. వేగంగా నడపడం మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. పాదచారులు రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు సురక్షితంగా రవాణా నిబంధనలు పాటించాలని కోరారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి ప్రజా జ్యోతి దినపత్రిక





## ప్రజాజ్యోతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**జన్నారం,జనవరి17(ప్రజాజ్యోతి) :** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ప్రజా జ్యోతి దినపత్రిక పనిచేస్తుందని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష, మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్‌లు అన్నారు. శనివారం రోజున ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి ఆ సమస్యల పరిష్కారానికి ప్రజాజ్యోతి దినపత్రిక పని చేస్తుందని అన్నారు.ప్రజాజ్యోతి దిన పత్రిక సమాజంలో ఒక శక్తివంతమైన సమాచార మాధ్యమంగా పనిచేస్తుందని, ప్రజల సమస్యలను, ఆశయాలను, అవసరాలను ప్రభుత్వానికి చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని, అలాగే ప్రభుత్వం తీసుకునే విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించి తెలియజేయడంలో కూడా పత్రిక వారధిగా ప్రజాజ్యోతి దినపత్రిక నిలుస్తుందని అన్నారు. ఈ కార్య క్రమంలో జన్నారం మండల ప్రజాజ్యోతి దినపత్రిక రిపోర్టర్ శీల చంద్ర శేఖర్,కొత్త శ్రీనివాస్,రాజేష్,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ సేవ చేసే అవకాశం లభించడం జీవితంలో గర్వకారణం

- పట్టుదలతో చదివితే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధ్యం
- ఉద్యోగం సాధించిన యువకునికి ఘన సన్మానం



**ఆసిఫాబాద్, జనవరి 17 (ప్రజాజ్యోతి) :** వాంకిడి మండల గ్రామానికి చెందిన యువకుడు సంజీవ్ గ్రామంలోని వాంకిడి లైబ్రరీలో క్రమశిక్షణతో సిద్ధమై సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ లో ఉద్యోగం సాధించి పలువురికి ఆదర్శంగా, గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. ఈ సందర్భంగా ఆయనను లైబ్రరీలో మార్గనిర్దేశం చేసిన లైబ్రేరియన్, సదానందం సన్మానించారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ లైబ్రరీని సద్వినియోగం చేసుకొని పట్టుదలతో చదివితే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధ్యమని ఈ విజయం నిరూపిస్తుందని లైబ్రేరియన్, సదానందం అన్నారు. సంజీవ్ మాట్లాడుతూ...తన విజయంలో లైబ్రేరియన్ సదానందం అందించిన మార్గదర్శనం, ప్రోత్సాహం మరియు వాంకిడి లైబ్రరీలో లభించిన అనుకూల వాతావరణం కీలక పాత్ర పోషించాయని తెలిపారు. దేశ సేవ చేసే అవకాశం లభించడం తన జీవితంలో గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు దీప్ రత్న,విలాస్, ప్రవీణ్, పవన్ స్వామి, సురేందర్, చమల్, రాహుల్, యుగరత్న, గోపాల్, సంజీవ్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బకాయిల సాధనకై చలో బస్ భవన్




**జన్నారం,జనవరి17(ప్రజాజ్యోతి) :** ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు రావలసిన 2017 పే స్కేల్ బకాయిలు వెంటనే చెల్లించాలని, హయ్యర్ డబ్బులు చెల్లించిన వారికి హయ్యర్ పెన్షన్ త్వరగా మంజూరయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని తదితర డిమాండ్ల సాధనకై ఈ నెల 21న తలపెట్టిన చలో బస్ భవన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు తరలిరావాలని జిన్నారం ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం రోజు ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘ నాయకుడు గోపి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ విషయంపై గత ఆరు నెలలుగా మేనేజింగ్ డైరెక్టర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లను, ఇతర సంబంధిత అధికారులను బస్సు భవన్లో కలిసి అనేక పర్యాయాలు విజ్ఞాపన పత్రాలు అందజేసిన ఇంతవరకు పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజయ్య, బుచ్చిరెడ్డి ల పిలుపుమేరకు జనవరి 20న అన్ని రీజియన్ మేనేజర్ కార్యాలల వద్ద నిర్వహించే ధర్నాకు పెద్ద ఎత్తున తరలిరావాలని, అలాగే జనవరి 21న బస్సు భవన్ ముందర ఉదయం 12 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నిర్వహించే బైఠాయింపు కార్యక్రమానికి బకాయిలు రావలసిన ప్రతి ఒక్కరు నా బకాయి డబ్బుల కొరకు నేను అనే నినాదంతో పెద్ద ఎత్తున తరలివచ్చి ఇట్టి కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చుంచు లచ్చన్న,జి ఎస్ నారాయణ ,శంకరయ్య, తిరుపతిరెడ్డి ,జి ఎస్ ఎన్ రెడ్డి, కేఎం రావు, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**ఆసిఫాబాద్, జనవరి 17 (ప్రజాజ్యోతి) :** ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు 'కళ్యాణ లక్ష్మి' చెక్కులను పంపిణీ చేశారు. అలాగే ముగ్గురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను కూడా వారికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమండ్ల జగదీశ్,నూతన ప్రజాప్రతినిధులు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ చుంచు శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ లు ఆత్రం చంద్రశేఖర్, వెడ్మ కమల మాజీ ఎంపీపీ మర్సకోల శ్రీదేవి మరియు పలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు హలో కుమ్మర-ఛలో హైదరాబాద్



**జన్నారం,జనవరి17(ప్రజాజ్యోతి) :** శాలివాహన బెల్ పే ట్రస్ట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో గెలిచిన కుమ్మరి కుల సర్పంచులు ,ఉపసర్పంచులకు, వార్డు మెంబర్లకు ఆదివారం రోజున హైదరాబాద్ స్వాగత్ గ్రాండ్ హోటల్ లో సన్మాన కార్యక్రమం కలదు కావున ఇట్టి కార్యక్రమానికి గెలుపొందిన కుమ్మరి కులస్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల సంఘం మాజీ గౌరవ అధ్యక్షుడు కోడూరు చంద్రయ్య కోరారు.వె సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఉత్తర ప్రదేశ్ ఎమ్మెల్సీ ధరం వీర్, జాతీయ బిజెపి కౌన్సిల్ సభ్యులు దినేష్ భాయ్ అన్నవాడియా, మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రిటైర్డ్ ఐపీఎస్ పూర్ణచందర్రావు, జాతీయ వెనుకబడిన వర్గాల కమిషన్ ఉత్తరప్రదేశ్ ఉపాధ్యక్షుడు లోకేష్ కుమార్ ,శ్రీపతి ధామ్ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ గోవింద్ వల్లభ దాస్ మహారాజ్ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ దాసారం రాజు తదితరులు పాల్గొంటున్నారు కావున ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కుమ్మరి కులస్తులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.

## తుంగెడ గ్రామాభివృద్ధికి కలిసి పనిచేయాలి : అజ్మీరా శ్యామ్ నాయక్



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 17 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్‌ను శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో రెబ్బేన మండల తుంగెడ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తుంగెడ గ్రామ పంచాయతీ సర్పంచ్ పలగని బుచ్చక్కా--పర్వతాలు, ఉప సర్పంచ్ డోంగ్రి రాజశేఖర్‌తో పాటు వార్డు సభ్యులు ఎలుపుల లక్ష్మీ, డోంగ్రి నీలయ్య, మహేందర్, సంతోష్, జ్యోతి పాల్గొన్నారు. అలాగే మాజీ ఎంపీటీసీ జయకర్, వేంకటి, ధర్మయ్య, వెంకటేష్, గణపతి, తిరుపతి తదితరులు హాజరయ్యారు. ఈ భేటీలో అజ్మీరా శ్యామ్ నాయక్ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధికి అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పీటీసీ దుర్గం సోమయ్య, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ గౌడ్‌తో పాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సిర్పూర్(టి)పోలీసుల ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

- విద్యార్థుల సృజనాత్మకత ప్రతిభను గుర్తించడానికి ఎస్ఐ సిహెచ్ సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది




**జనవరి,17,సిర్పూర్ (టి)నియో జకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీసులు మీకోసం లో భాగంగా 7వ తరగతి నుండి10వ తరగతి విద్యార్థులకు సిర్పూర్(టి)ఎస్.ఐ సురేష్ పోలీస్ సిబ్బందితో కలిసి వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. అనంతరం ఎస్సై సురేష్ మాట్లాడుతూ... విద్యార్థుల ప్రతిభ ఆధారంగా వారిలో దాగి వున్న సృజనాత్మకతను బయటికి తీయడానికి వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగిందని అన్నా రు. ఈ వ్యాసరచన పోటీలు విద్యా ర్థుల మెదడు పరీక్షించుకోవడానికి ఉపయోగ పడుతుందని రానున్న పరీక్షలతో పాటు పోటీ పరీక్షలకు విద్యార్థులను ప్రేరేపించడానికి దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులు ఇలాంటి వ్యాసరచన పోటీ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వ్యాస రచన పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పోలీసుల ఆధ్వర్యం లో బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని ఎస్ఎస్సైహెచ్ సురేష్ అన్నారు.



## గ్రామాభివృద్ధే ధ్యేయం.. సమస్యల పరిష్కారమే లక్ష్యం: సర్పంచ్ జుమ్మిడి కిష్టయ్య




**తిర్యాణి, జనవరి 17 (ప్రజాజ్యోతి) :** గ్రామ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని గంభీరావుపేట నూతన సర్పంచ్ జుమ్మిడి కిష్టయ్య పేర్కొన్నారు. శనివారం తిర్యాణి మండలంలోని గంభీరావుపేట పంచాయతీ పరిధిలో ఆయన ఆధ్వర్యంలో హైమాస్ట్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో చీకట్లు తొలగించి వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ప్రాధాన్యత క్రమంలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటు పనులు చేపట్టినట్లు తెలిపారు. కేవలం విద్యుత్ సమస్యలే కాకుండా, తాగునీరు, డ్రైనేజీ మరియు పారిశుధ్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. పంచాయతీ పరిధిలోని ప్రజలు తమ దృష్టికి ఏ సమస్యను తీసుకువచ్చినా సత్వరమే స్పందించి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు సభ్యులు జడ రాజ్‌కుమార్, నాయకులు బొక్కెనపల్లి మునీశ్వర్, మల్యాల అశోక్, నాగ మల్లేష్, విద్యుత్ శాఖ సిబ్బంది రాజేందర్, నగేష్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రాకతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సందడి



**ఆసిఫాబాద్, జనవరి 17 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు నాయకత్వములో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,స్వాగతం పలికిన ఆదివాసీ ముద్దు బిడ్డ ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు సీఎం పర్యటనతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సందడి నెలకొంది.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం

**ప్రభుత్వ పాఠశాల నుంచే ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగాను -- తెలంగాణ విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్‌లు కావాలి : సీఎం రేవంత్ రెడ్డి**

**మహబూబ్‌నగర్, జనవరి 17 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
విద్యతోనే మార్పు సాధ్యమని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవచ్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ విద్యార్థులు భవిషత్ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.
మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం చిట్టె బోయినపల్లి వద్ద సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాల ఆవరణలో రూ.200 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ట్రిపుల్ ఐటీ క్యాంపస్ భవన నిర్మాణానికి సీఎం భూమిపూజ, శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీలు డీకే అరుణ, మల్లు రవి, మహబూబ్‌నగర్, జడ్చర్ల ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విద్యాశాఖ ఎడ్యుకేషన్ స్టాళ్లను సీఎం, మంత్రులు పరిశీలించారు. తరువాత విద్యార్థులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. ట్రిపుల్ ఐటీ విద్యార్థులు పార్థసారథి రెడ్డి, శ్రీవిద్యతో పాటు జెడ్పీ పాఠశాల విద్యార్థినులు ఆరాధ్య, ఉజ్వల, అఫ్సాన్‌లు మహబూబ్‌నగర్ జిల్లాలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు



చేసినందుకు సీఎం కు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లాకు చెందిన బూర్గుల రామకృష్ణ తొలి ముఖ్యమంత్రి కాగా, 75 ఏళ్ల తర్వాత మళ్లీ ఈ జిల్లాకు సీఎం అవకాశం రావడం గర్వకారణమన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.
దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విద్య, సాగునీటికి ప్రాధాన్యత ఇచ్చారని, అదే స్ఫూర్తితో తాను కూడా ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌పై దృష్టి పెట్టినట్లు చెప్పారు. "ఎడ్యుకేషన్ యువత సమస్యలను పరిష్కరిస్తుంది, ఇరిగేషన్ ఆహార సమస్యను తీరుస్తుందని, భాష కమ్యూనికేషన్ సాధనం కాగా, జ్ఞానం సృష్టికి దారితీస్తుంది" అని వివరించారు.
జీవితంలో ఎదగాలంటే కష్టపడటం, భాషపై పట్టు, అవగాహన అవసరమని, ముఖ్యంగా చిత్తశుద్ధి, పట్టుదల అత్యంత ముఖ్యమని సూచించారు. తాను మిడ్జిల్ మండలం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రజాజీవితంలోకి వచ్చానని, జడ్పిటిసి నుంచి ఎమ్మెల్యే, ఎంపీగా పనిచేసి తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నానని గుర్తు చేశారు. ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనే తన ప్రయాణానికి పునాదిగా మారిందన్నారు. భూముల పంపిణీకి ప్రస్తుతం పరిమితులు ఉన్నాయని, ప్రభుత్వం పేదలకు ఇవ్వగలిగే అతి పెద్ద సంపద విద్యేనని సీఎం స్పష్టం చేశారు. "విద్య ఒక్కటే మీ జీవితాలను మార్చుతుంది. తల్లిదండ్రులకు గౌరవం తీసుకొస్తుంది. సమాజంలో గుర్తింపు ఇస్తుంది" అని అన్నారు. అందుకే విద్యను ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతగా తీసుకొని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. పాలమూరు యూనివర్సిటీలో ఇంజినీరింగ్, లా కాలేజీలు, ట్రిపుల్ ఐటీతో పాటు ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు 25 ఎకరాల క్యాంపస్‌తో రూ.200 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అధికారుల నేపథ్యానికి కారణం భూములు కాదు, వారి చదువేనని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, 25 ఏళ్ల వయస్సు వరకు కష్టపడితే మిగతా జీవితం సుఖంగా ఉంటుందని, నిబద్ధతలేని చదువు, జీవితం ప్రయోజనం ఇవ్వదని సీఎం హెచ్చరించారు. సివిల్ సర్వీసులకు సిద్ధమయ్యే విద్యార్థులకు ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లు అందిస్తోందని, లక్ష్యాన్ని ఎత్తుగా పెట్టుకొని కష్టపడితే ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. దేశంలో ఎక్కడైనా తెలంగాణ, పాలమూరు యువత ఐఏఎస్, ఐపీఎస్‌లుగా సేవలందించాలన్నారు. ఏడాదిలోపు ట్రిపుల్ ఐటీ క్యాంపస్ నిర్మాణం పూర్తి చేసి మంచి విద్యావాతావరణం కల్పిస్తామని తెలిపారు. ఎంత స్థాయికి ఎదిగినా తల్లిదండ్రులను, పుట్టిన ఊరును మరవొద్దని సీఎం హితవు పలికారు. అంతకుముందు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో బాసరలో ట్రిపుల్ ఐటీకి శంకుస్థాపన జరిగితే, ఇప్పుడు మహబూబ్‌నగర్ జిల్లాలో కొత్త ట్రిపుల్ ఐటీకి శంకుస్థాపన జరగడం చారిత్రకమన్నారు. విద్య, వైద్యం ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని, 2047 తెలంగాణ రైజింగ్ విజన్‌తో ముందుకు సాగుతున్నామని చెప్పారు. జడ్చర్లలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, నవోదయ పాఠశాల మంజూరు కావడం గర్వకారణమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుండటంతో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగిందని తెలిపారు.

## అలంపూర్ ఆలయాల ఉత్సవాలకు కలెక్టర్ కు ఆహ్వానం

**గద్వాల జనవరి 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
అలంపూర్ లోని శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 19 నుంచి 23 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం కలెక్టర్



కార్యాలయంలో ఆలయ ఈవో దీప్తి జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ కు ఆహ్వాన పత్రికను అందజేశారు.అలాగే ఫిబ్రవరి 14 నుంచి 18 వరకు నిర్వహించు శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి మహాశివరాత్రి మహోత్సవాలకు కూడా రావాల్సిందిగా కలెక్టర్ ను ఆలయ ఈవో ఆహ్వానించారు.

## మఖ్తల్ లో నూతన కోర్టును ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తులు

**ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన మఖ్ స్థల్ (మఖ్తల్) కోర్టులో ప్రజలకు న్యాయం జరుగుతుంది:హైకోర్టు న్యాయమూర్తులు**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 17 (ప్రజా జ్యోతి):**
ప్రాచీన ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన మఖ్ స్థల్ ( మఖ్తల్ )లో న్యాయ స్థానంలో ప్రజలకు సత్వర న్యాయం జరుగుతుందని మఖ్తల్ యజ్ఞస్థలమని ఆధ్యాత్మికగా చారిత్రక ముఖంగా కలిగి ఉన్న ఈ ప్రదేశంలో గుడ్ గవర్నెన్స్



ప్రతి ఒక్కరు పాటుపడాలని హైకోర్టు న్యాయమూర్తి, నారాయణపేట అడ్మినిస్ట్రేటివ్ జడ్జి అనిల్ కుమార్ జూకంటి అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ



రాష్ట్ర హైకోర్టు,ఉ నారాయణపేట జిల్లా పరిపాలనా న్యాయ మూర్తి అనిల్ కుమార్ జుకుంటి,తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవి దేవి హాజరై నూతన కోర్టును ప్రారంభించారు. కోర్టు ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తుందని ప్రజలు సుఖ సంతోషంగా ఉండేందుకు కృషి చేస్తుందని హైకోర్టు న్యాయమూర్తి, నారాయణపేట అడ్మినిస్ట్రేటివ్ జడ్జి అనిల్ కుమార్ జూకంటి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా ప్రజలు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మఖ్తల్ యజ్ఞస్థలమని గుడ్ గవర్నెన్స్ ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. నారాయణపేట, మఖ్తల్ మోడల్ కోర్టు కావాలన్నారు. న్యాయమూర్తి మాధవిలత మాట్లాడుతూ ప్రజలు సంతోషంగా ఉన్నారని కోర్టు అందరికీ న్యాయం చేస్తుందని తెలిపారు. నారాయణపేట జిల్లా శాంతియుతంగా ఉంటుందని కోర్టుకు యువ న్యాయవాదులు రావాలన్నారు. మంచి ప్రాక్టీస్ నేర్చుకోవాలని సాంకేతికంగా ఉపయోగించుకోవాలన్నారు.
జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. 2019 ముందు అన్ని రంగాలలో వెనుకబాటుకు గురైన గత రెండు సంవత్సరాలుగా మంత్రి సహాయ సహకారాలతో మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జిల్లాలో మెడికల్, కళాశాల ఆసుపత్రి, రూ. 200 కోట్లతో సమీకృత పాఠశాల మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో టాప్ టెన్ లో ఉన్నామని కలెక్టర్ అన్నారు. ఎస్ ఎస్ జి గ్రూపుల సహకారంతో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడంతో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మఖ్తల్ లో కోర్టు ఏర్పాటు చేయడం పట్ల కోస్గి నారాయణపేట్ మక్తల్ ప్రజలకు మరింత చేరువైందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మఖ్తల్ ప్రాంతవాసి మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాష్ రెడ్డి,జిల్లా ప్రిన్సిపల్ సేషన్స్ జడ్జి బోయ శ్రీనివాసులు,నారాయణపేట ఇంచార్జ్ ఎస్పీ టి.శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్,న్యాయవాదులు దత్తాత్రేయ, న్యాయవాదులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ హక్కుతో మఖ్తల్ కల సహకారం

## మఖ్తల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు చేతులు కలపాలి: మంత్రి వాకిటి శ్రీహరి







**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 17 (ప్రజా జ్యోతి):**
70 ఏళ్ల స్వతంత్రంలో మఖ్తల్ నియోజకవర్గంగా ఏర్పడ్డిన పరాయి నేతల ప్రాతినిధ్యంతో మఖ్తల్ నియోజక వర్గం అభివృద్ధి చెందక వివక్షతకు గురైందని కాని అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలోని హక్కుతో నియోజకవర్గానికి రావలసిన కోర్టు కార్యాలయాలను సాధించుకున్నామని రాష్ట్ర క్రీడ మత్స్య వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో భారత రాజ్యాంగబద్ధంగా సాధించుకున్నటువంటి జూనియర్ సివిల్ జడ్జి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రారంభం సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాలు చేత పట్టి భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి భారీ బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జూనియర్ సివిల్ జడ్జి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టును ప్రారంభించడానికి అతిథిగా విచ్చేసిన ఈ ప్రాంత వ్యక్తి అమరచింత పట్టణానికి చెందిన మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాష్ రెడ్డి కు రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మఖ్తల్ నియోజకవర్గం తరఫున దేవి.అశోక చక్రంతో తయారుచేసిన గిఫ్టును అందజేశారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ హక్కుల ప్రకారం నియోజకవర్గంలో కోర్టు,ఆర్టీసీ,డివిజనల్ కార్యాలయాలు ఉండాలి కానీ స్థానికేతరుల పాలకుల నిర్లక్ష్యం వల్ల నామ్ కే వాస్తే మఖ్తల్ నియోజకవర్గం కొనసాగిందని అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని హక్కుల ప్రకారం అధిష్టానాన్ని ఒప్పించి కోర్టును సాధించుకున్నామని ఇతర కార్యాలయాలను సాధించుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తానని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర సరిహద్దులో చివరిగా ఉన్న మఖ్తల్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించే నాయకులు స్థానికేతర్లు కావడంతో వివక్షత పక్షపాతంతో నియోజకవర్గానికి మంజూరైన ప్రతి కార్యాలయాన్ని నియోజకవర్గంలోని అంతర్భాగంగా ఉన్న నారాయణపేటకు తరలించే వారని దీనితో నియోజకవర్గ అభివృద్ధి జరగలేదని భౌగోళికంగా నియోజకవర్గం ఏర్పాటుకు కార్యలయాలకు స్థలము నీటి వనరులు రైల్వే లైన్,రహదారులు అందుబాటులో ఉన్న ప్రాతినిధ్యం వహించే నాయకుల పక్షపాత ధోరణితో నియోజకవర్గ అభివృద్ధి సాధించలేదని, స్థానికేతరుల నాయకులు ప్రాతినిధ్యం వల్ల ఈ ప్రాంత ప్రజలని మధ్య పెట్టారని దీని నుండి ప్రతి యువకుడు ప్రతి పౌరుడు బయటపడాలని నియోజకవర్గానికి రావలసిన కార్యాలయాలను అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతో మన హక్కుగా సాధించుకునేందుకు ప్రతి ఒక్కరు చేతులు కలపాలని మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## సంస్కారంతో కూడిన విద్యే సంపూర్ణ విజయానికి బాట

**- ట్రిపుల్ ఐటీ విద్యార్థులతో ముఖాముఖిలో మంత్రి దామోదర్ రాజనర్సింహ**
**- సమాజం పట్ల అవగాహన, బాధ్యతతో ముందుకు సాగాలి**

**మహబూబ్‌నగర్, జనవరి 17 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
సంస్కారం, సమాజం పట్ల అవగాహన, బాధ్యత కలిగిన విద్యా బోధనే విద్యార్థులను



నిజమైన విజయతీరాలకు చేర్చుతుందని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. లక్ష్య సాధనలో తల్లిదండ్రుల ప్రేమ, గురువుల మార్గదర్శకత్వం కీలకమని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్‌లో నూతనంగా నిర్మించనున్న ట్రిపుల్ ఐటీ క్యాంపస్ భవనాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి శనివారం శంకుస్థాపన చేసిన అనంతరం, అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి ట్రిపుల్ ఐటీ విద్యార్థులతో ఇంటరాక్షన్ నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకుంటూ, జీవితంలో విలువలు ఎంత ముఖ్యమో వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "మన సంస్కృతిలో తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలు. మాతృదేవోభవ, పితృదేవోభవ అనేది మన తొలి పాఠం. అమ్మ ప్రేమలో ఆప్యాయత కనిపిస్తే, నాన్న ప్రేమ మౌనంగా ఉంటూనే ఉన్నత శిఖరాలకు నడిపిస్తుంది. తల్లిదండ్రుల ప్రేమ, గురువుల మార్గదర్శకత్వం కలిసినప్పుడే విజయం మీ సొంతమవుతుంది" అని అన్నారు.

### ఐఏఎస్ కావడమే లక్ష్యం:

ఈ సందర్భంగా పార్థసారథి రెడ్డి అనే ఐఐఐటీ విద్యార్థి మాట్లాడుతూ, ఐఏఎస్ అధికారి కావడమే తన లక్ష్యమని, జిల్లా వెనుకబాటుతనాన్ని తొలగించడమే తమ బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. "మీ జీవితంలో స్ఫూర్తి ఎవరు?" అని విద్యార్థి ప్రశ్నించగా, మంత్రి స్పందిస్తూ, "తల్లిదండ్రులు, గురువులే నా స్ఫూర్తి. కేవలం పుస్తక జ్ఞానమే కాదు, విజ్ఞత, సంస్కారం కలిసినప్పుడే విద్యార్థి పరిపూర్ణుడవుతాడు. మీరు సమాజంలో ఒక భాగం, సమాజానికి తిరిగి ఇవ్వాల్సిన బాధ్యత మీపై ఉంది" అని సమాధానమిచ్చారు.

### అమ్మాయిల చదువుకే పెద్దపీట:

అనంతరం శ్రీవిద్య అనే విద్యార్థిని



యూపీఎస్సీ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించి ఐఏఎస్ అవుతానని ఆత్మవిశ్వాసంగా తెలిపింది. దీనిపై మంత్రి స్పందిస్తూ, "చదువులోనూ, నాయకత్వ లక్షణాల్లోనూ అమ్మాయిలే ముందుంటున్నారు. ముఖ్యమంత్రి బాలికల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు" అంటూ, బాలికల విద్య కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. విద్యార్థిని ఇంగ్లీషులో మాట్లాడిన తీరు, ఆమె కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

### వేదికపైనే ప్రత్యక్ష స్ఫూర్తి:

ఐఏఎస్ కావాలన్న విద్యార్థుల లక్ష్యాలకు వేదికపైనే స్ఫూర్తిని నింపుతూ, విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, మహిళా ఐపీఎస్ అధికారిని విద్యార్థులకు పరిచయం చేశారు. "మీరు కోరుకున్న లక్ష్యాలకు ప్రతీకలు మీ ముందే ఉన్నారు. వీరి ప్రయాణం మీకు దారి చూపుతుంది" అని మంత్రి పేర్కొన్నారు. ముగ్గురు అధికారిణులతో విద్యార్థినులు మాట్లాడేలా చేసి, వారి ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

**- లాటరీ పద్ధతిలో మహిళా రిజర్వేషన్లు**
**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి, జనవరి 17 (ప్రజా జ్యోతి):**
ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, సీప్--2024 సర్వే ఆధారంగా మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి వార్డుల





వారీ రిజర్వేషన్లను అత్యంత పారదర్శకంగా ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ హాల్‌లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. మహిళా రిజర్వేషన్లను లాటరీ (లక్కీ డ్రా) పద్ధతిలో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సీప్--2024 సర్వే జనాభా ప్రతినిధ్యాన్ని ఆధారంగా తీసుకుని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వనపర్తి, కొత్తకోట, పెబ్బేరు, ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కేటగిరీలకు సంబంధించిన మహిళా రిజర్వేషన్లను లాటరీ పద్ధతిలో ఖరారు చేశామని తెలిపారు. రిజర్వేషన్ల ఖరారు అనంతరం గెజిట్ విడుదల చేసి, జాబితా ప్రతులను జిల్లా కలెక్టరేట్‌తో పాటు సంబంధిత మున్సిపల్ కార్యాలయాల్లో నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్షులు, ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సోద



పరకాల, జనవరి 18, (ప్రజా జ్యోతి): పరకాల పట్టణ మున్సిపల్ పరిధిలోని 20వ వార్డుకు చెందిన కనుకుంట్ల రాజమౌళి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు నల్లెల్ల అనిల్ కుమార్, పసుల రమేష్, బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు రవి, రాజు, మంజుల, షాహినా బేగం తదితరులు పాల్గొన్నారు.

# 22 వార్డులకు రిజర్వేషన్లు ఖరారు

### కలెక్టరేట్‌లో లాటరీ పద్ధతిన డ్రా



పరకాల, జనవరి 18, (ప్రజా జ్యోతి) : పరకాల మున్సిపాలిటీకి సంబంధించిన 22 వార్డు స్థానాల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ లాటరీ పద్ధతిలో రిజర్వేషన్ల డ్రా తీశారు. అనంతరం వార్డుల వారీగా రిజర్వేషన్ల జాబితాను ప్రకటించారు. డ్రా ప్రకారం 1వ వార్డు అన్‌రిజర్వ్డ్, 2వ వార్డు జనరల్ మహిళ, 3వ వార్డు బీసీ మహిళ, 4వ వార్డు ఎస్సీ మహిళ, 5వ వార్డు బీసీ మహిళ, 6వ వార్డు జనరల్ మహిళ, 7వ వార్డు అన్‌రిజర్వ్డ్, 8వ వార్డు అన్‌రిజర్వ్డ్, 9వ వార్డు అన్‌రిజర్వ్డ్, 10వ వార్డు జనరల్ మహిళగా నిర్ణయించారు. అలాగే 11వ వార్డు ఎస్సీ జనరల్, 12వ వార్డు జనరల్ మహిళ, 13వ వార్డు జనరల్ మహిళ, 14వ వార్డు జనరల్ మహిళ, 15వ వార్డు బీసీ జనరల్, 16వ వార్డు బీసీ జనరల్, 17వ వార్డు ఎస్సీ మహిళ, 18వ వార్డు జనరల్ మహిళ, 19వ వార్డు ఎస్సీ జనరల్, 20వ వార్డు ఎస్టీ జనరల్, 21వ వార్డు ఎస్సీ జనరల్, 22వ వార్డు బీసీ మహిళకు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య గత రిజర్వేషన్లు, ప్రస్తుత రిజర్వేషన్ల కేటాయింపు విధానంపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నెమురుగొమ్ముల రవి, పరకాల ఆర్డీఓ డా.కన్నం నారాయణతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ.వి. శ్రీనివాసరావు, ఆర్నీ జయంత్ లాల్, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, రఘునీకాంత్, ప్రవీణ్ కుమార్, సయ్యద్ ఫైజుల్లా, రాజు, వెంకట్, నేహాల్, శ్రీనివాస్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాయినిని కలిసిన రైల్వే సంఘ్ నేతలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 18, (ప్రజా జ్యోతి) : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాజీపేట రైల్వే విశ్రాంత ఉద్యోగుల సంఘ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘ్ ప్రతినిధులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 20వ తేదీన రైల్వే విశ్రాంత సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వార్షికోత్సవ వేడుకలు మరియు నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యేను వారు ఆహ్వానించారు. దీనికి సంబంధించిన అధికారిక ఆహ్వాన పత్రికను కూడా అందజేశారు. సంఘ్ నాయకుల విన్నపానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. రైల్వే విశ్రాంత ఉద్యోగుల సమస్యలు, సంక్షేమం పట్ల ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, రైల్వే సంఘ్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కృష్ణ మూర్తి, కార్యదర్శి సుధాకర్ రావు, కోశాధికారి చంద్రమోహన్, ఉపాధ్యక్షులు నాగేష్, కుమారస్వామి, భాస్కర్, ఉప కార్యదర్శులు దేవదాస్, బాబూరాజ్,ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు అంజనేయులు ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఇనగాల



హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 18, (ప్రజా జ్యోతి) : వరంగల్ కూడా కు సంబంధించిన భూమిని మరియు డెవలప్మెంట్ పనులను మున్సిపల్ కమిషనర్ కూడా వైస్ చైర్మన్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి సందర్శించడం జరిగింది. పైడిపల్లి గ్రామంలో ఉన్న కూడాకు సంబంధించిన భూమిని అభివృద్ధి చేసేందుకు భూమిని పరిశీలించి ఈ భూమి అభివృద్ధి అయితే చుట్టుపక్కల ఉన్న రైతుల భూములకు గ్రామ ప్రజలకు ప్రాముఖ్యత పెరుగుతుంది అని పేర్కొన్నారు. తదనంతరం కొత్తపేట గ్రామ దారి నుండి పోతున్న ఇన్నర్ రింగ్ రోడ్డు సర్కిల్ పాయింట్ ను పరిశీలించడం జరిగింది. వరంగల్ బస్టాండ్ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూడా అధికారులు సిపిఓ అజిత్ రెడ్డి, ఈ ఈ భీమ్రావు, ఏపీఓ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాం - పరకాల ఎమ్మెల్యే రేవూరి





పరకాల, జనవరి 18, (ప్రజాజ్యోతి) : పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి ఐ షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి. శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల టౌన్ మరియు పరకాల, నడికూడ మండలాలకు చెందిన 123 మంది లబ్ధిదారులకు 1కోటి23 లక్షల 14వేల 268 రూ విలువగల కళ్యాణ లక్ష్మి ఐ షాది ముబారక్ చెక్కులను పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొత్తం కళ్యాణ లక్ష్మి ద్వారా 2576 మందికి 25కోట్ల 78లక్షల 98వేల816 రూ విలువగల చెక్కులను పంపిణీ చేశామని అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్లికి వరంగా మారిందన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.

## డే కేర్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి



పరకాల, జనవరి 18, (ప్రజా జ్యోతి): శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని అమరవీరుల భవనంలో వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్ధులకు అవసరమైన వైద్య సేవలు, విశ్రాంతి, వినోదం మరియు భద్రత కల్పించడమే ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశమని అన్నారు. వయో వృద్ధులు సమాజంలో గౌరవంగా, ఆనందంగా జీవించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వయోవృద్ధుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారులు ప్రపంచ స్థాయికి ఎదగాలి

**- జిల్లా పరిషత్ పాఠశాల నుండి బస్టాండ్ వరకు భారీగా అధికారులు విద్యార్థులతో సీఎం కప్ ర్యాలీ**

**- మండల అభివృద్ధి అధికారి కిషన్**



రాయపర్తి జనవరి 17 ప్రజా జ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం లోని స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ రాయపర్తి పాఠశాల నుండి బస్టాండ్ వరకు క్రీడాకారులు, అధికారులచే, శనివారం ఘనంగా భారీ ర్యాలీ నిర్వహించనైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అభివృద్ధి అధికారి జె కిషన్ ఆధ్వర్యంలో భారీ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారులు ప్రపంచ స్థాయి వరకు ఎదగాలని యువకులకు పిలుపునిచ్చారు. మొదటగా గ్రామస్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించి తదుపరి మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో, పిమ్మట జిల్లా స్థాయిలో మరియు రాష్ట్రస్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుంది. వీరికి నగదు పారితోషకం ఇవ్వబడుతుందని తెలిపి, సీఎం కప్ మార్గదర్శకాలను నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ శ్రీనివాస స్థానిక ఎస్సై ముత్యం రాజేందర్, స్థానిక ఎంఈఓ, వి.శ్రీనివాస్, స్థానిక హెచ్ఎం కృష్ణమూర్తి, సీనియర్ పిడిలు కొమ్ము శ్రీనివాస్, సమ్మయ్య, నరేష్, రమేష్, అన్వర్, రామ్మూర్తి మరియు పరిసర గ్రామ పంచాయతీ కార్యదర్శులు, క్రీడాభిమానులు క్రీడాకారులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం



నర్సంపేట జనవరి 17 (ప్రజా జ్యోతి) : నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిని కలిసిన మహేశ్వరం గ్రామ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు. మహేశ్వరం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ.మహేశ్వరం గ్రామం నర్సంపేట మున్సిపాలిటీలో కలిసిన అనంతరం మూడు వార్డులుగా మహేశ్వరం గ్రామం మున్సిపాలిటీలో విలీనం చేయడం జరిగింది.రానున్న మునిసిపల్ ఎన్నికలలో మహేశ్వరం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ విజయ అవకాశాలపై గ్రామ నాయకులతో చర్చించడం జరిగింది.మహేశ్వరం గ్రామంలో బి ఆర్ ఎస్ బలంగా ఉందని మూడు వార్డులలో తప్పక విజయం సాధిస్తామని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.మహేశ్వరం గ్రామాన్ని బి ఆర్ ఎస్ పార్టీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది, నర్సంపేట మున్సిపాలిటీ ప్రజల బిఆర్ఎస్ పార్టీనీ గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు.హామీలను అమలుచేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం పైన ప్రజలకు నమ్మకంపోయింది,మళ్ళీ రాబోయే మన ప్రభుత్వంలో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ పాక్స్ చైర్మెన్, మాజీ జడ్పీటీసీ,మాజీ ఎంపీపీ,మండల పార్టీ కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు,మాజీ సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు, మండలనాయకులు,నియోజకవర్గయూత్ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కొత్తూరు పాఠశాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా

### సర్పంచ్ స్వప్న సంతోష్



రాయపర్తి జనవరి 17 ప్రజా జ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తూరు నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ శనివారం సందర్శించి పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల శాతము పెంపుదలకు, పలు సలహాలు సూచనలు అందచేయడం జరిగింది.. ఈ సందర్భంగా సర్పంచ్ స్వప్న సంతోష్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తగు సూచనలు చేయుటకై గ్రామంలో విద్యాభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉందని దానిని త్వరలోనే నియమిస్తామని చెప్పడమైనది. పాఠశాలలో విద్యార్థులకు గ్రామపంచాయతీ పాలకవర్గం ఎల్లవేళలా సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని ఉపాధ్యాయులు కూడా సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బాబూరావు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు



రమాదేవి, అనురాధ, కందగట్ల రమేష్, రాజేశ్వరి, అరవింద్ కుమార్, కునిరె రమేష్, పూర్ణచంద్రరావు, ఉమాదేవి,నరేష్, రజిత, సర్వేశ్వర్, రాజు సిఆర్పి , గ్రామ ప్రముఖులు, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు హాజరైనారు.

# గ్రామాలలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే ప్రజా బాట

### ఎస్ ఈ గౌతంరెడ్డి

రాయపర్తి జనవరి 17 ప్రజా జ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి సెక్షన్ కొండూరు గ్రామంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎస్ ఈ గౌతమ్ రెడ్డి . ఈ ఐక్క దానయ్య లు ఈ ప్రజా బాట కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా ఎస్సీ గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల యొక్క సమస్యలు తెలుసుకొని ఈ యొక్క కార్యక్రమం ముఖంగా భద్రత పాటించాలని ఎక్కడైనా ప్రమాదకరంగా ఉన్న స్థలంలో మిడిల్ పోల్ వేయడం గాని లూజ్ ఉన్న చోట ఓవర్ లోడ్ ఉన్నచోట అడిషనల్ గా ఇంకో డి టి ఆర్ పెట్టే విధంగా ఏదైనా సమస్య ఉంటే మా యొక్క సిబ్బందికి తెలియపరిచి మీరు భద్రత పాటించాలని ఈ కార్యక్రమంలో భాగంగా జరుగుతుంది రాయపర్తి ఏ ఈ శ్రీధర్ సబ్ ఇంజనీర్



విక్రమ్ ఎస్ ఎల్ ఐ రవీందర్ రవీందర్ ఏ ఎల్ ఎం సారయ్య రవి రమేష్ ప్రభాకర్ రాజశేఖర్ గ్రామ ప్రజలు వారి యొక్క సమస్యలను విద్యుత్తు అధికారులకు తెలియపరచడం జరిగింది.





## షెడ్ నిర్మాణానికి సంఘమిత్ర ట్రస్ట్ ఆర్థిక సహాయం అందజేత





భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 17 : భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో షెడ్డు నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్ తెలిపారు. భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో అవసరాల నిమిత్తం వచ్చే ప్రజల కోసం షెడ్డు నిర్మాణానికి సంఘమిత్ర ట్రస్ట్ ఇచ్చిన చెక్కును భూపాలపల్లి సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపాల్ ఎలుగూరి హరికృష్ణ భూపాలపల్లి పట్టణ సీఐ నరేష్ కుమార్ కు శ్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ రవీందర్ మాట్లాడుతూ భూపాలపల్లి సిఐ గత కొన్ని రోజుల క్రితం షెడ్డు నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని కోరగా రూ.15 వేలు అందజేయడం జరిగిందని, నిరుపేద ప్రజలకు సంఘమిత్ర ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర కళాశాల లెక్చరర్స్ భూపాల్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, కల్లెపు రాజు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ భూముల పరిరక్షణలో వివక్ష వద్దు

**- అధికారుల తీరు ఏకపక్షం - రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతారా**

**- బాధితుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం - మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి**

నల్లబెల్లి, జనవరి 17 (ప్రజా జ్యోతి) : ఎస్సారెస్పీ భూముల పరిరక్షణ పేరుతో ఇరిగేషన్ అధికారులు అనుసరిస్తున్న తీరు అన్యాయమని, ఒకే గ్రామాన్ని లక్ష్యంగా చేసుకోవడం వెనుక రాజకీయ కుట్రలు దాగి ఉన్నాయని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి విమర్శించారు. శనివారం నల్లబెల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గీసుకొండ నుంచి భూపాలపల్లి వరకు విస్తరించి ఉన్న ఎస్సారెస్పీ డి.బి.ఎం-38 కెనాల్‌కు సంబంధించి హద్దుల నిర్ధారణలో అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని సారంగపాణి ఆరోపించారు. కెనాల్ ప్రారంభం నుంచి చివరి వరకు కాకుండా, కేవలం నల్లబెల్లి గ్రామానికే పరిమితమై హద్దులు కేటాయించడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. నిబంధనల ప్రకారం కెనాల్‌కు రెండు వైపులా శాస్త్రీయంగా హద్దులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పట్టా భూములు కలిగిన రైతులను, ఏళ్ల తరబడి నివసిస్తున్న సామాన్యులను నోటీసుల పేరుతో భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని హితవు పలికారు.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామమైన నల్లబెల్లిలోనే ఈ తరహా చర్యలు చేపట్టడం చూస్తుంటే ఇది పక్కా రాజకీయ ప్రేరేపిత చర్యగా



కనిపిస్తోందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. కొందరిని మాత్రమే లక్ష్యంగా చేసుకుని నోటీసులు జారీ చేయడం వెనుక ఉన్న రాజకీయ ఒత్తిళ్లపై అధికారులు నోరు విప్పాలని డిమాండ్ చేశారు.కాలువ భూముల పరిరక్షణకు తమ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని, అయితే నిబంధనల పేరుతో సామాన్యులను ఇబ్బంది పెడితే సహించేది లేదని స్పష్టం చేశారు. పట్టాదారుల నుంచి భూములు కొనుగోలు చేసి నష్టపోతున్న బాధితులకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికైనా అధికారులు తమ వైఖరి మార్చుకోకపోతే బాధితుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీటీసీ జన్ను జయరావు, మాజీ సర్పంచ్ గుండాల కుమార స్వామి, సర్పంచ్‌లు నాగెల్లి జ్యోతి ప్రకాష్, పులి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు మరియు వార్డు సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లబెల్లి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**- ఆక్రమణల నిరోధానికి మాజీ ఎమ్మెల్యే చొరవ చూపాలి**

**- కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్**



నల్లబెల్లి, జనవరి 17 (ప్రజాజ్యోతి) : నల్లబెల్లి గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ తోడ్పడాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బత్తిని మహేష్ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి రాజకీయ పక్షాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. **కబ్జాలకు అడ్డుకట్ట వేయాలి** : గ్రామ పరిధిలోని ఎస్సారెస్పీ భూముల ఆక్రమణల అంశంపై నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్పందించాలని మహేష్ కోరారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ అందరి బాధ్యతని, కబ్జాలకు అడ్డుకట్ట వేయడంలో మాజీ ఎమ్మెల్యే తన వంతు సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఆక్రమణల విషయంలో స్పష్టమైన వైఖరితో ముందుకు సాగాలని సూచించారు. నల్లబెల్లి గ్రామం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామం కావడంతో, ఇక్కడి అభివృద్ధి పనులపై ఆయన ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ సంక్షేమం కోసం చేపట్టే కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని, రాజకీయ విమర్శలకు పోకుండా గ్రామ ప్రయోజనాలే పరమావధిగా పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణతోనే భవిష్యత్తులో ప్రజోపయోగకరమైన నిర్మాణాలు చేపట్టే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**గుండాల, జనవరి 17 (ప్రజా జ్యోతి):** గుండాల మండలంలోని బండ కొత్తపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన రాస్తాపురం ముత్తయ్య కుటుంబానికి మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించారు.బీర్ల ఐలయ్య సహకారంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ద్యాప కృష్ణ రెడ్డి, గ్రామ సర్పంచ్ గద్వాల ఉపేందర్‌లు ముత్తయ్య కుటుంబానికి 50 కిలోల బియ్యం తో పాటు నగదు సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కష్టకాలంలో ఉన్న



కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు.భవిష్యత్తులో కూడా అవసరమైతే సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు గోపాల్ దాస్, యాదగిరి రాములు, శంకరయ్య, ఆంజనేయులు, చందు, నరసమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, సుధాకర్, చీకటి ఉపేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, శేఖర్ కుమారు, ప్రవీణ్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొదాడలో రోడ్డు భద్రతపై బైక్ ర్యాలీ

### ఎంవీఐ జిలానీ షేక్ పచ్చజెండా ఊపి ప్రారంభం

**కోదాడ టౌన్, జనవరి 17 (ప్రజా జ్యోతి):** కొదాడ పట్టణంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ జిలానీ షేక్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం చేయరాదని సూచించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగంతో ప్రయాణించడం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని తెలిపారు. ఈ బైక్ ర్యాలీ కొదాడ పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా సాగి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించింది. ర్యాలీలో పాల్గొన్న ద్విచక్ర వాహనదారులు "డ్రైవింగ్‌లో సెల్‌ఫోన్ వినియోగం వద్దు", "హెల్మెట్‌తోనే భద్రత" వంటి నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ జి.ఆర్. చరణ్ పాల్గొన్నారు. రవాణా శాఖ సిబ్బంది, స్థానిక యువత పెద్ద సంఖ్యలో ఈ బైక్ ర్యాలీలో భాగమయ్యారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాల ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారు.

## ఈ నెల 21న,డివిజన్ స్థాయిలో సాంఘీక శాస్త్ర టాలెంట్ టెస్ట్

**మిర్యాలగూడ, జనవరి 17,( ప్రజాజ్యోతి ):** నల్లగొండ జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి ఆదేశానుసారం జిల్లాలోని మూడు డివిజన్లలో పదవ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహిస్తున్నట్లు సాంఘిక శాస్త్ర ఫోరం జిల్లా అధ్యక్షుడు నల్లమేకల వెంకయ్య, ప్రధాన కార్యదర్శి పొట్లపల్లి కోటయ్య లు శనివారం తెలిపారు. ప్రతిభాపాటవ పరీక్షను మిర్యాలగూడ డివిజన్ లో



మిర్యాలగూడ పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బఖల్ వాడ యందు, దేవరకొండ డివిజన్ లో దేవరకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు. నల్లగొండ డివిజన్ లో నల్గొండ పట్టణం లోని డైట్ కళాశాల యందు ఈనెల 21 వ తారీఖున నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఆయా డివిజన్లో పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తంగేళ్ల శ్రీనివాసరెడ్డి, మంజుల వంగాల ప్రభాకర్ రెడ్డి, కిరణ్, రహీం,సత్యనారాయణ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## హాలియా మున్సిపాలిటీ చైర్ పర్సన్ జనరల్

**హాలియా,జనవరి17(ప్రజా జ్యోతి):** హాలియా మున్సిపాలిటీ చైర్ పర్సన్ పదవి జనరల్ అయింది. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 12 వార్డుల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. అధికారులు ఈ మేరకు వార్డులు, మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్లను ప్రకటించారు. 4.వార్డులు జనరల్ మహిళకు 2.వార్డులు జనరల్ 2.వార్డులు.బీసీ జనరల్ 1వార్డు బీసి మహిళకు1.వార్డు ఎస్సీ జనరల్ 1.వార్డు.ఎస్సీ మహిళ 1.వార్డు ఎస్టి జనరల్ కు రిజర్వు చేశారు.మున్సిపల్ చైర్మన్ పర్సన్ రిజర్వేన్ జనరల్ కు కేటాయించారు.ఇక 12 వార్డుల రిజర్వేషన్లు ఈ విధంగా ఉన్నాయి. 1వ.వార్డు బీసీ జనరల్ 2వ.వార్డు జనరల్(మహిళ)3వ.వార్డు జనరల్ 4వార్డు -జనరల్ ( మహిళ)5వ వార్డు -జనరల్ (మహిళ)6వ వార్డు -ఎస్సీ జనరల్ 7వ వార్డు -జనరల్ 8వ వార్డు- జనరల్ (మహిళ)9వ వార్డు-బీసి (జనరల్)10వ వార్డు బీసీ (మహిళ)11.వ వార్డు ఎస్టి (జనరల్)12వ వార్డు ఎస్సీ (మహిళ) కు రిజర్వు అయ్యాయి. మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు విడుదల కావడంతో రాజకీయ పార్టీల్లోని ఆశావాహులు పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు.

# రాజకీయ సెగలు రాజుకుంటున్న సూర్యాపేట జిల్లా మున్సిపాలిటీలు

## మునిసిపాలిటీల్లో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు వ్యూహాలకు పదును ఒకవైపు ప్రజాభిప్రాయంమరోవైపు సామాజిక సమీకరణాలు

**కోదాడ టౌన్, జనవరి 17 ( ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లాలో మున్సిపల్ నగారా మోగకముందే రాజకీయ సెగలు రాజుకుంటున్నాయి. జిల్లాలో సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మునిసిపాలిటీల్లో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. మునుపెన్నడూ లేనివిధంగా ఈసారి సర్వేల ఆధారంగానే టికెట్ల కేటాయింపు ఉంటుందని పార్టీలు సంకేతాలిస్తుండటంతో ఆశావహుల్లో టెన్షన్ మొదలైంది.ఒకవైపు ప్రజాభిప్రాయం, మరోవైపు సామాజిక సమీకరణాల మధ్య టికెట్ ఎవరిని వరిస్తుందో అన్నది ఉత్కంఠగా మారింది.లి

**గత అనుభవాలతో ముందుకు....**

గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి పార్టీలు ఆచి తూచి అడుగులు వేస్తున్నాయి. కేవలం సిఫార్సులకే ప్రాధాన్యం ఇవ్వకుండా వార్డు స్థాయిలో అభ్యర్థి వ్యక్తిగత ఇమేజ్, స్థానిక సమస్యలపై వారి స్పందన, సామాజికవర్గాల మద్దతును లెక్కగడుతున్నాయి. ఇందుకోసం



కొన్ని పార్టీలు ప్రొఫెషనల్ సర్వే ఏజెన్సీ లతో రహస్య నివేదికలు తెప్పించుకుంటున్నాయి.టికెట్ ఆశించేవారి సంఖ్య భారీగా ఉండటంతో అసంతృప్త జ్వాలలు ఎగిసిపడే అవకాశం ఉంది. సర్వేల పేరుతో సీనియర్లను పక్కన పెడితే తిరుగు బాటు తప్పదని ఆశవాహులు చెప్పకనే చెబుతున్నారు.

**గ్రామ పంచాయతీ ఎన్నికల ఉత్సాహంతో కాంగ్రెస్...**

గ్రామ పంచాయతీ ఎన్నికల ఉత్సాహంతో మున్సిపల్ ఎన్నికల్లోనూ జెండా పాతాలని కాంగ్రెస్ చూస్తోంది. సంక్షేమ పథకాలే తమకు శ్రీరామరక్ష అని భావిస్తోంది. పార్టీ మారుతారనే అనుమానం ఉన్న నేతలపై నిఘా పెట్టింది. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నేతలపై నిఘా పెట్టినట్టు సమాచారం. కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో జరిగే విషయలని బీఆర్ ఎస్ పార్టీ కి సమాచారం ఇస్తున్నారని అనుమానంతో పసిగట్టిన కాంగ్రెస్ పార్టీ నేతలు సమాచారం ఇస్తున్న ఓ ఇద్దరిని తీవ్రంగా మందలించినట్లు ప్రచారం జరిగింది. అలాగే, కౌన్సిలర్ అభ్యర్థులకు టికెట్ కేటాయించే విషయంలోనూ ఆ వ్యక్తి పూర్వాపరాలను క్షుణ్ణంగా పరిశీలించి పార్టీ నిర్ణయం తీసుకుంటుందని తెలుస్తుంది.

బీఆర్ఎస్ పార్టీ జిల్లాను కంచుకోటగా భావిస్తున్న గులాబీ పార్టీ జిల్లావ్యాప్తంగా ఐదు మున్సిపాలిటీల్లో అత్యధిక స్థానాలు గెలుచుకోవాలని పట్టుదలతోఉశీది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీని మరింత పటిష్టంగా మలుచుకునే దిశగా పావులు కదుపుతోంది. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత తుది జాబితాను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి అన్ని పార్టీల్లో అంతర్గత కసరత్తు రిజర్వేషన్ల కేటాయింపు తర్వాతే అభ్యర్థుల విషయంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అప్పటివరకు పార్టీ నేతలను ప్రసన్నం చేసుకోవడంతో పాటు స్థానికంగా ఓటర్ల మద్దతును కూడగొట్టే పనిలో ఆశావహులు నిమగ్నమయ్యారు.

**పెద్ద సంఖ్యలో ఆశావహులు...**

మున్సిపల్ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ పోటీ చేసేందుకు ఆశావహులు ఇప్పటికే సన్నాహాలు మొదలుపెట్టారు. ముఖ్యంగా మాజీ కౌన్సిలర్ల తో పాటు ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు సైతం పోటీకి ఆసక్తి కనబరుస్తున్నారు. అన్ని మున్సిపాలిటీల్లో ఆశావహులు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. తమకు టికెట్ కేటాయించక పోతే రెబల్స్ నైనా ఉంటామని స్పష్టం చేస్తున్నారు. వార్డుల్లో అందరి నీ కలుస్తూ ప్రచారం చేసుకుంటున్నారు. వ్యక్తి గత సర్వేలు కూడా చేసుకుంటారు.

## వెంపటి, అన్నారం, తుంగతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఆరోగ్య సమితి సమావేశం

### ఆశా వర్కర్లకు చీరలు పంపిణీ చేసిన ఆయా గ్రామాల సర్పంచులు

**తుంగతుర్తి, జనవరి 17,(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని వెంపటి, అన్నారం గ్రామాల ఆరోగ్య కేంద్రంలో (పిహెచ్ సి)



శనివారం ఆయా గ్రామాల సర్పంచుల తప్పట్ల ఎల్లయ్య, కుంచాల శ్రీనివాస్ రెడ్డి, మల్లెపాక సాయిబాబా అధ్యక్షతన జన ఆరోగ్య సమితి సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా పలు అంశాలను చర్చించారు. సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రామీణ ప్రాంతాలకు ఆస్పత్రులు రావడంతో పాటు ప్రజలకు మహర్దశ పట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆశా వర్కర్లకు చీరలు పంపిణీ చేశారు. మండల వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి ఆధ్వర్యంలో అన్నారం, తుంగతుర్తి, వెంపటి,రావులపల్లి, సంగెం ,వెలుగుపల్లి, మరియు గొట్టిపర్తి గ్రామాలకు చెందిన మొత్తం 41 మంది ఆశా



వర్కర్లకు ఒక్కొక్కరికి రెండు చొప్పున మొత్తం 82 చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఆశ వర్కర్ల సేవలను గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్లు మౌనిక రాథోడ్, విజయ్ కుమార్,మౌనిక, భూమిక, సరిత, బైన రమ్య,అన్నారం ఏఎన్ఎం సిహెచ్ రజిత, నాగలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న, ఆశా కార్యకర్తలు సిహెచ్ రమ, బి. పద్మ, లీలమ్మ, మేరమ్మ, వై. రమ తదితరులు పాల్గొన్నారు.

## రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఆరోగ్య సమితి సమావేశం

**మునగాల జనవరి 17 (ప్రజా జ్యోతి):** రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఆరోగ్య సమితి (జే ఏ ఎస్) సమావేశం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన రేపాల, నరసింహులగూడెం, సీతానగర్ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొన్నారు. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో దీన్ దయాల్ రమేష్ హాజరై, గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు నూతన పాలకవర్గానికి పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం ఎంపీడీవో ను సన్మానించారు. సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, జన ఆరోగ్య



సమితి ( జే ఏ ఎస్ కమిటీ) ప్రాధాన్యత గురించి వివరించారు. అనంతరం ఆశా కార్యకర్తలకు ఏకరూప చీరలను ఎంపీడీవో మరియు నూతన పాలకవర్గ సభ్యులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రేపాల సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ, ఉపసర్పంచ్ తుమ్మ సతీష్, సీతానగర్ సర్పంచ్ బాదావత్ వీరన్న నాయక్, ఉపసర్పంచ్ వరికుప్పల ఎల్లయ్య, నరసింహులగూడెం సర్పంచ్ కుంచం ఇందిరా నరసయ్య, ఉపసర్పంచ్ మొగిలిచర్ల సీతారాములు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే వైద్య సిబ్బంది హెల్త్ సూపర్వైజర్ జయమ్మ, హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ, ఏఎన్ఎం పద్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డి, ఆశా కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మున్సిపల్ రిజర్వేషన్ల లో బీసీలకు అన్యాయం

### మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీ మహిళకు అవకాశం కల్పించాలి

**మిర్యాలగూడ, జనవరి 17,( ప్రజాజ్యోతి ):** పార్టీలకతీతంగా బీసీల ఓట్లు బీసీలకే వేసి మున్సిపల్ ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్ అన్నారు. శనివారం స్థానికంగా మాట్లాడుతూ మున్సిపల్ రిజర్వేషన్ల విషయంలో బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి 32 శాతం రిజర్వేషన్లతోని ఎన్నికలు జరపడం బాధాకరమన్నారు.మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా జనరల్ మహిళలకు రిజర్వ్ అయినందున బీసీ మహిళకు అవకాశం కల్పించాలని లింగంగౌడ్ అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా అందరూ అగ్ర కులానికి చెందిన వారే ఉన్నారని.ప్రస్తుతం కూడా అగ్ర కులానికి చెందిన వారే ఉన్నారు కాబట్టి జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు సామాజిక న్యాయం పాటించి మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీ మహిళకే కేటాయించాలని



అన్నారు.అంతే కాకుండా జనరల్ స్థానంలో కూడా బీసీలకు కౌన్సిలర్లుగా అవకాశం కల్పించి రాజకీయంగా ప్రోత్స హించాల్సిన బాధ్యత ఈ పార్టీలదేనన్నారు.పార్టీలకతీతంగా బీసీల ఓట్లు బీసీలకే వేసుకొని మున్సిపల్ ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలని లింగంగౌడ్ కోరారు.ఆయన వెంట పలువురు బిసి నాయకులు వున్నారు.

## సూర్యాపేట మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 17(ప్రజాజ్యోతి):** సూర్యాపేట మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారయ్యాయి. శనివారం జిల్లా కలెక్టరేట్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వార్డుల రిజర్వేషన్లను ప్రకటించారు. 1వ వార్డు - ఎస్టీ జనరల్,2వ వార్డు - బీసీ, జనరల్, 3వ వార్డు - ఎస్సీ జనరల్, 4వ వార్డు - జనరల్ మహిళ, 5వ వార్డు ఎస్టీ మహిళ, 6వ వార్డు - జనరల్,7వ వార్డు ఎస్సీ జనరల్,8వ వార్డు - ఎస్సీ మహిళ,9వ వార్డు - జనరల్ మహిళ,10వ వార్డు - జనరల్,11వ వార్డు బీసీ మహిళ,12వ వార్డు - బీసీ జనరల్, 13వ వార్డు ఎస్టీ మహిళ, 14వ వార్డు - బీసీ జనరల్,15వ వార్డు - బీసీ మహిళ,16వ వార్డు - జనరల్,17వ వార్డు - బీసీ మహిళ,18వ వార్డు - జనరల్,19వ వార్డు - ఎస్సీ జనరల్,20వ వార్డు - జనరల్ మహిళ,21వ వార్డు - ఎస్సీ మహిళ,22వ వార్డు - జనరల్ మహిళ,23వ వార్డు - జనరల్ మహిళ,24వ వార్డు - జనరల్,25వ వార్డు - జనరల్ మహిళ,26వ వార్డు - జనరల్ మహిళ,27వ వార్డు - జనరల్ మహిళ,28వ వార్డు - ఎస్సీ,29వ వార్డు - జనరల్ మహిళ,30వ వార్డు - ఎస్సీ మహిళ,31వ వార్డు - జనరల్,32వ వార్డు - ఎస్టీ జనరల్,33వ వార్డు - జనరల్,34వ వార్డు - బీసీ జనరల్,35వ వార్డు - జనరల్ మహిళ,36వ వార్డు - బీసీ మహిళ, 37వ వార్డు - జనరల్, 38వ వార్డు - జనరల్, 39వ వార్డు - బీసీ మహిళ, 40వ వార్డు - జనరల్, 41వ వార్డు - బీసీ, 42వ వార్డు - జనరల్, 43వ వార్డు - బీసీ మహిళ, 44వ వార్డు - జనరల్ మహిళ, 45వ వార్డు - జనరల్ మహిళ, 46వ వార్డు - జనరల్ మహిళ, 47వ వార్డు - బీసీ జనరల్, 48వ వార్డు - బీసీ జనరల్.

## గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా : సర్పంచ్ చల్ల గురవయ్య

**మునగాల జనవరి 17 (ప్రజా జ్యోతి):** గ్రామ అభివృద్ధి చేయటమే తన ప్రధాన ధ్యేయమని గ్రామ సర్పంచ్ చల్ల గురవయ్య గారు స్పష్టం చేశారు. శనివారం మనగల



మండలం బరాకత్ గూడెం గ్రామ పరిధిలోని శ్రీనివాస్ నగర్ ఇందిరమ్మ కాలనీలో పేరుకుపోయిన చెత్త, కంప చెట్లను జేసీబీ సహాయంతో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చల్ల గురవయ్య గారు మాట్లాడుతూ, త్వరలోనే ఇందిరమ్మ కాలనీలోని వీధుల్లో మట్టి తొలగించి, సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు. అనేక సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని ఈ కాలనీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవరం శ్వేత, గ్రామ నాయకులు రాయిరాల సుమన్, బానోతు సురేష్, అంగోతు మోహన్ రాము, వట్టే నాగయ్యతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## సీఎం కప్ టార్చ్‌ను ప్రారంభించిన ఎంపీడీఓ



**ధర్పల్లి: జనవరి/ 17 (ప్రజాజ్యోతి)** ధర్పల్లి మండల కేంద్రంలో రెండవ దశ సీఎం కప్ టార్చ్ ర్యాలీ ఎంపీడీవో లక్ష్మారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాజ్యోతిని ప్రారంభించారు. ఈ క్రీడాజ్యోతి గ్రామపంచాయతీ కార్యాలయం నుండి నెహ్రూ విగ్రహం, హనుమాన్ మందిర్ మీదుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకున్నరూ. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ మనమందరం పాల్గొనాలి గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఆటల పోటీలు నిర్వహిస్తూ అందులో విజేతలను ఇంకా పై స్థాయికి పంపడమే ఇందులో ఉద్దేశం. అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మారెడ్డి, ఎంపీ ఓ రాజేష్, ఎమ్మార్వో శాంత, సిఐ బిక్షపతి, సిరికొండ ఎస్సై రామకృష్ణ, దర్పల్లి ఎస్సై శ్రీనివాస్, ధర్పల్లి గ్రామ సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు, ఉపసర్పంచ్ ఎజ్జ శ్రీకాంత్, చక్రపాణి, ప్రశాంత్, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హాకీ క్రీడలకు పల్లికొండ విద్యార్థిని ఎంపిక




**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జనవరి 17** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల్ పల్లికొండ గ్రామంలో ఈనెల 8 9 మరియు 10 తేదీలో జరిగినటువంటి వా+ఖీ అండర్ 17 సంవత్సరాల బాలికల విభాగంలో మాలావత్ అఖిల రాష్ట్రస్థాయి హాకీ క్రీడలలో రెండవ స్థానం సాధించి జాతీయస్థాయి హాకీ క్రీడలకు ఎంపికయింది. ఈ క్రీడాకారిని ఈనెల 28 నుండి ఫిబ్రవరి 4వ తారీఖు వరకు జరుగు జాతీయ స్థాయి హాకీ క్రీడలలో ఝార్ఖండ్ లో (రాంచీ) జరుగు జాతీయ స్థాయి హాకీ క్రీడలో పాల్గొనానుది అని స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ తెలిపారు. ఈ సందర్భంగా పల్లికొండ గ్రామ సర్పంచ్ గొల్లపిండి మనుష అశోక్ మాలవత్ అఖిల కు ఆర్థిక సహాయం అందజేస్తూ క్రీడాకారుని అభినందించారు. ఈ కార్యక్రమంలో పల్లికొండ ఉపసర్పంచ్ ఏనుపోతుల చిన్న బాలయ్య జిల్లా హాకీ ముఖ్య కార్యదర్శులు శ్రీ సదామస్తుల రమణ భీంగల్ మండలం వా=ఖ అధ్యక్షులు ఎడ్ల శేఖర్, వీడిసి వద్యాల ల లక్ష్మణ్, దొనకంటి రాజేష్,సుంకరి గంగాధర్, పల్లికొండ సీనియర్ కోకో క్రీడాకారుడు శివ సీనియర్ హాకీ క్రీడాకారుడు రాజు మరియు సృజన్ సీనియర్ ఉపాధ్యాయులు విట్టల్ గౌడ్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బ్రాహ్మణపల్లి సర్పంచ్ బట్టు శివప్రసాద్



**నిజామాబాద్ జనవరి/ 17 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండల్ బ్రాహ్మణపల్లి గ్రామం మన ప్రియతమ నాయకుడు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి గ్రామ నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బట్టు శివ ప్రసాద్ ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వారితో పాటు గ్రామ యువకులు పెద్ద ఎత్తున సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది మాజీ డిసిఎంహెచ్ చైర్మన్ మునిపల్లి సాయి రెడ్డి మునిపల్లి గ్రామ సర్పంచ్ చిన్న సాయి రెడ్డి ఆర్మూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనక రవి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఉత్కం శ్రీనివాస్ గౌడ్, 7 వ వార్డు మెంబర్ మాదరి సంతోష-స్వామి బాయ్ బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోడ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## చౌట్‌పల్లిలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ




**కమ్మర్‌పల్లి జనవరి 17,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం చౌట్ పల్లి పీఎం జడ్పిహెచ్ఎస్ స్కూల్‌లో శనివారం ఉదయం పది గంటలకు సీఎం కప్ టార్చ్ ర్యాలీని చైర్మన్ సర్పంచ్ మహబూబ్, కన్వీనర్ హెచ్ఎం ఆంధ్రయ్య ప్రారంభించినారు,ఈ ర్యాలీని స్కూల్ నుంచి మార్కెట్ యార్డ్ వరకు నిర్వహించడం జరిగింది ఈనెల 17 నుంచి 22 వరకు గ్రామస్థాయి క్రీడలను నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సట్టా విశాల్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు కె ప్రవీణ్ రెడ్డి,ఉపాధ్యక్షులు జి రవీందర్,క్యాషియర్ సిహెచ్ శ్రీనివాస్, మరియు వార్డు మెంబర్స్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,యువజన సంఘాలు ఆర్గనైజింగ్ సెక్రటరీ కె నాగేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు

## హాస కొత్తూరులో సీఎం కప్ ర్యాలీ

**కమ్మర్‌పల్లి జనవరి 17,ప్రజాజ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం హాస కొత్తూరులో సిఎం కప్ టార్చ్ ర్యాలీ ని సర్పంచ్ నలిమెల రేవతి గంగారెడ్డి కాగడా జ్యోతి వెలిగించి ప్రారంభించరు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పెద్ది సృజాన్ ,కుందేటి శ్రీనివాస్, జుంబరత్ అశోక్,కనక నర్సయ్య, కల్లెడ రాణి మరియు కల్లెడ కాశవ్వ, పంచాయతీ కార్యదర్శి నవీన్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు అరుణ శ్రీ, మరియు ఉపాధ్యాయులు, ఏ ఎన్ ఏం సుజాత, అంగన్వాడి లు మరియు ఆశలు పాల్గొన్నారు.




## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 99 కేసులు.. 5 లక్షల 80 వేల జరిమానా

– పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి




**నిజామాబాద్ రూరల్: జనవరి, 17 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గడిచిన వారం రోజులలో డ్రంకన్ డ్రైవ్‌పై నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 99 కేసులు నమోదు కాగా, సంబంధిత కోర్టులు మొత్తం రూ.5,80,000 జరిమానా విధించాయని పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్ వెల్లడించారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లతో పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సరిహద్దుల్లో జనవరి 12 నుంచి 17 వరకు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 99 మందిని గుర్తించి కేసులు నమోదు చేసి కోర్టుల్లో హాజరు పరచగా జరిమానాలు విధించడంతో పాటు ముగ్గురికి వారం రోజుల జైలు శిక్ష కూడా విధించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని, వాహనదారులు తప్పనిసరిగా వాహనాలకు సంబంధించిన పత్రాలు సక్రమంగా తమ వద్ద ఉంచుకోవాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన సర్పంచ్

**మెండోర,జనవరి/17 (ప్రజా జ్యోతి)** మెండోరా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజన పథకాన్ని గ్రామ సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటగది పరిశుభ్రత ,విద్యార్థులకు అందుతున్న ఆహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు పోషక ఆహారం సక్రమంగా అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారాన్ని చక్కగా అందిస్తున్నందుకు మధ్యాహ్న భోజన సిబ్బందిని అభినందించి ప్రతిరోజు అదే విధంగా నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రాజ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ పది, ఇంటర్ పరీక్ష ఫీజు ప్రత్యేక షెడ్యూలు

– పాల్వంచ స్టడీ సెంటర్ అసిస్టెంట్ కో-ఆర్డినెంట్ గంగా కిషన్




**కామారెడ్డి ప్రతినిధి జనవరి 17.(ప్రజాజ్యోతి)** ఈ విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ పది, ఇంటర్ లలో ప్రవేశాలు పొందిన వారు అభ్యర్థుల విజ్ఞాపన దృష్ట్యా ఈనెల 25 వరకు పరీక్ష ఫీజు అపరాధ రుసుము తో చెల్లించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాల్వంచ స్టడీ సెంటర్ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ సి గంగా కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా గతంలో ఫెయిల్ అయిన వారు కూడా పరీక్ష ఫీజు చెల్లించవచ్చని తెలిపారు. ఇదే చివరి అవకాశమని, ఇప్పుడు ఫీజు చెల్లించ కుంటే వచ్చే సంవత్సరం వరకు ఆగాలని ఇతర వివరాలకు పాఠశాలకు వచ్చి లేదా సెల్ నంబర్ 9493859898 కు సంప్రదించాలని కోరారు.

## యువత క్రీడా ప్రతిభకు సీఎం కప్ పోటీలు దోహదం

– ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్



**నాగిరెడ్డిపేట్,జనవరి17(ప్రజాజ్యోతి):** యువత తమ క్రీడా ప్రతిభను కనబరచడానికి సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశమని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని రామాలయం నుంచి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వరకు సీఎం కప్ టార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక,మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ నెల 28 నుంచి 31 వరకు మండల స్థాయిలో క్రీడలు నిర్వహించి ప్రతిభ చాటిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహాశీల్దార్ రాజేశ్వర్, మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి, ఎస్సై భార్గవ్ గౌడ్, గోపాల్ పెట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాంరెడ్డి,గోపాల్ సర్పంచ్ వంశీగౌడ్, ఆయా పాఠశాలల పీడీ, పిఈటీలు, వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అరగంటలోనే తల్లి చెంతకు చేరిన చిన్నారి

– తప్పిపోయిన చిన్నారిని తల్లి చెంతకు చేర్చిన పట్టణ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 17. (ప్రజాజ్యోతి)** ఫరీద్‌పేట్ గ్రామానికి చెందిన యస్.సబిత శనివారం నాడు తమ పిల్లలతో కలిసి పాల్వంచ--మర్రి బస్సులో కామారెడ్డికి ప్రయాణిస్తున్నారు. బస్సులో ప్రయాణికులు అధికంగా ఉండటంతో, తనకు తెలియకుండానే మార్గమధ్యంలో ఆమె కూతురు సుదీక్ష అలియాస్ చెర్రీ (7 సంవత్సరాలు) బస్సు నుండి దిగిపోయింది. బస్సు దిగిన అనంతరం కూతురు కనిపించకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురైన సబిత వెంటనే కామారెడ్డి పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న వెంటనే కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ నరహరి ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర కు మరియు ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి కి తెలియపరచారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్‌హెచ్‌ఓ నరహరి ఆధ్వర్యంలో తక్షణమే ఐదు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. బస్ స్టాండ్ పరిసర ప్రాంతాలు, రహదారులు మరియు సీసీటీవీ కెమెరాల ఆధారంగా పోలీసులు వేగవంతమైన గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు చేపట్టిన సమన్వయంతో కూడిన చర్యల ఫలితంగా, కేవలం అరగంట వ్యవధిలోనే తప్పిపోయిన చిన్నారి సుదీక్షను సురక్షితంగా గుర్తించి ఆమె తల్లి చెంతకు చేర్చారు. తప్పిపోయిన ఏడేళ్ల చిన్నారిని అతి తక్కువ సమయంలో గుర్తించి తల్లికి అప్పగించినందుకు గాను కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఎస్‌హెచ్‌ఓ నరహరి తో పాటు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## గాంధారిలో ఘనంగా ముఖ్యమంత్రి కప్-2వ ఎడిషన్ ర్యాలీ






**గాంధారి, జనవరి 17 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కప్ రెండవ ఎడిషన్‌ను పురస్కరించుకొని శుక్రవారం ఘనంగా ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి నెహ్రూ చౌరస్తా వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించాలనే ఉద్దేశంతో గత సంవత్సరం నుంచి ముఖ్యమంత్రి కప్ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తున్నదని తెలిపారు. ర్యాలీకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేశ్వర్ కాగడా వెలిగించి ప్రారంభించారు. విద్యార్థులు జెండాలు ఊపుతూ, ఉత్సాహభరిత నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొని క్రీడల ప్రాధాన్యతను చాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుక--సంజీవ్ యాదవ్, ఎమ్మార్వో రేణుక చౌహాన్, ఎస్ఐ ఆంజనేయులు, ఎంఇఓ శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగసని శ్రీనివాస్, మాజీ సింగిల్ విండో చైర్మన్ సాయికుమార్, స్థానిక పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్‌తో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పోతంగల్ కుర్దులో ప్రజాబాటలో విద్యుత్ అధికారులు

**గాంధారి, జనవరి 17 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని చిన్న పోతంగల్ గ్రామంలో శనివారం విద్యుత్ శాఖ అధికారులు ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు నేరుగా గ్రామంలో పర్యటించి, వినియోగదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి డీఈ వై. విజయ సారథి మాట్లాడుతూ, రైతులు అందరూ మోటార్ల వద్ద తప్పనిసరిగా కెపాసిటీర్లు వినియోగించాలని సూచించారు. నేరుగా విద్యుత్ వాహకాలను తాకకూడదని, విద్యుత్‌కు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం, వ్యవసాయ విద్యుత్ సబ్సిడీపై వివరాలను వినియోగదారులకు తెలియజేసి, సంబంధించిన గ్రీటింగ్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న పోతంగల్ గ్రామ సర్పంచ్ బెస్త సంతోష్, ఉపసర్పంచ్ సారంగు శేఖర్, లైన్ మెన్ దూది తిరుపతి రెడ్డి, పి. కుమార్, బి. సంతోష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.




## మైపాల్ తండాలో గ్యాస్ సిలిండర్ పేలుడు

– రూ.2.50 లక్షల ఆస్తి నష్టం







**నిజామాబాద్ రూరల్: జనవరి, 17 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామ మైపాల్ తండాలో శుక్రవారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలుడు చోటుచేసుకుంది. బాణావత్ తులసి హరిచంద్‌కు చెందిన నివాస గృహం (హౌస్ నెంబర్ 3-141)లో జరిగిన ఈ ఘటనలో సుమారు రూ.2,50,000 విలువైన ఆస్తి నష్టం జరిగినట్లు సిరికొండ తహసిల్దార్ కె. రవీందర్ రావు తెలిపారు. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగకపోవడం ఊరట కలిగించిందని, సంఘటనపై వివరాలు సేకరించి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## ఎక్‌దమ్ డక్కి

– ప్రజాస్వామ్యంలో ప్రజా సేకరణకు విలువ లేదా
– నామ మాత్రపు ప్రజా సేకరణ ఎందుకు పెట్టినట్లు
– ప్రజా ప్రయోజనాలు పక్కకు పెట్టి బడా బాబుల అడ్డగోలుదంద
– ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం అంటున్న కంచర్లవాసి

**భిక్కనూరు, జనవరి 17 (ప్రజజ్యోతి)** భిక్కనూరు మండలంలో గతంలో ఏర్పడిన పరిశ్రమల కారణంగా వాతావరణ కాలుష్యంతో పరిసర గ్రామాల ప్రజలు అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. ఈ కాలుష్యం సరిపోదన్నట్టుగా నూతన ఫార్మా కంపెనీకి అనుమతులను ఇచ్చి, జనాలను మభ్యపెట్టడం కోసం ప్రజా సేకరణ అనే కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చి 18 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా తీర్మానాలు చేసినప్పటికీ, ఫ్యూజన్ ఫార్మా కంపెనీ నిర్మాణ పనులు ఆగకపోవడంపై బడాబాబుల హస్తము ఎంత ఉందో అర్థమవుతుంది. ప్రతిరోజు ఏదో ఒక గ్రామం వాళ్లు నిర్మాణ పనులను అడ్డుకుంటున్నప్పటికీ, ఏ అధికారి పట్టించుకోకపోవడం పై ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమ నిర్మాణానికి వ్యతిరేకత తెలుపుతూ.. కంచర్ల గ్రామస్తుడైన గొల్ల మహేందర్ యాదవ్ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కంపెనీ ఏర్పాటు చేయడం పట్ల మండిపడుతూ.. నిర్మాణ పనులను వెంటనే ఆపివేయాలని లేని పక్షంలో ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపాడు.



## శబ్దిపూర్ తండాల్లో యువకుడు ఆత్మహత్య



**కామారెడ్డి రూరల్ జనవరి 17 ప్రజాజ్యోతి** కామారెడ్డి మండలం శబ్దిపూర్ తండాల్లో ఉదయం శబ్దిపూర్ తండాకు చెందిన మలవత్ సాయికుమార్ తండ్రి ప్రకాష్ వయసు 20 సంవత్సరాలు వృత్తి ప్రైవేట్ ఉద్యోగం అనువ్యక్తి ఈరోజు ఉదయం కుటుంబంలో చిన్నపాటి గొడవ జరగగా, అతను మనస్థాపన చెంది శబ్దీపూర్ తాండ శివారులో గల పుల్చేరుకుంట లో దూకి ఆత్మహత్య చేసుకున్నా డు. వెంటనే తాండవాసులు అతన్ని నీటిలో నుంచి బయటకు తీయగా అప్పటికే మృతి చెందినాడు. మృతుడు యొక్క తల్లి అయిన లక్ష్మి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగింది. మృతునికి ఇంకా వివాహం కాలేదు దేవునిపల్లి ఎస్సై రంజిత్ భువనేశ్వర్ ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు మొదలుపెట్టారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

## – రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా కొనసాగిన ప్రక్రియ









**సంగారెడ్డి, జనవరి 17 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లాలోని అందోల్ బి జోగిపేట్ , గడ్డపోతారం, గుమ్మడిదల, ఇంద్రేశం, ఇస్నాపూర్ , జిన్నారం , కోహిర్, నారాయణఖేడ్, సదాశివపేట్, సంగారెడ్డి, జహీరాబాద్ మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్ లు ఖరారు చేయడం జరిగిందని అడిషనల్ కలెక్టర్ మాధురి తెలిపారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు మాధురి, ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ పాండు తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. జిల్లాలోని సంగారెడ్డి మునిసిపాలిటీ పరిధిలోని 38 వార్డులకు, అందోల్ జోగిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులు, గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులు, గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకు , ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులకు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 26 వార్డులకు, జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు, కోహిర్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులకు, నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని 15 వార్డులకు, సదాశివ పేట మున్సిపల్ పరిధిలోని 26 వార్డులకు, జహీరాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని 37 వార్డు స్థానాల కోసం ఎస్.సి, ఎస్సీ(మహిళా), ఎస్.టి, ఎస్టీ(మహిళా), బి.సి, బీసీ(మహిళా), అన్ రిజర్వ్డు, అన్ రిజర్వ్డు (మహిళా) కేటగిరీల రిజర్వేషన్లను నిబంధనలను అనుసరిస్తూ ఖరారు చేశారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి 1 వార్డు కేటాయించబడగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి 3 వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి 2 వార్డులు ఖరారయ్యాయని అడిషనల్ కలెక్టర్ మాధురి తెలిపారు. అదేవిధంగా బీ.సీ జనరల్ కు 7 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వ్డు జనరల్ కేటగిరీకి 8 , అన్ రిజర్వ్డు (మహిళా) కేటగిరీకి 11 వార్డులు రిజర్వ్ అయ్యాయని వివరించారు. జహీరాబాద్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి 2 వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి 2 వార్డు కేటాయించబడిందని ఆమె వెల్లడించారు. బీ.సీ జనరల్ కు 7 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వ్డు కేటగిరీకి 9, అన్ రిజర్వ్డు (మహిళా) కేటగిరీకి 10 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. సదాశివపేట మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒక వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించడం జరిగిందని వెల్లడించారు. బీ.సీ జనరల్ కు 5 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 5 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వ్డు కేటగిరీకి 6, అన్ రిజర్వ్డు (మహిళా) కేటగిరీకి 7 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. ఆందోల్ జోగిపేట్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 3 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 3 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వ్డు కేటగిరీకి 4, అన్ రిజర్వ్డు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 2 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 2 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వ్డు కేటగిరీకి 4, అన్ రిజర్వ్డు (మహిళా) కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి 2 వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 4 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వ్డు కేటగిరీకి 6, అన్ రిజర్వ్డు (మహిళా) కేటగిరీకి 7 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.జిన్నారం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 3 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 3 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వ్డు కేటగిరీకి 4, అన్ రిజర్వ్డు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. కోహిర్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 2 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వ్డు కేటగిరీకి 3, అన్ రిజర్వ్డు (మహిళా) కేటగిరీకి 5 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. గడ్డపోతారం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 3 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 2 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వ్డు కేటగిరీకి 3, అన్ రిజర్వ్డు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. గుమ్మడిదల మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒకటి, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 4 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వ్డు కేటగిరీకి 5, అన్ రిజర్వ్డు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. ఇంద్రేశం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి మూడు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 2 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వ్డు కేటగిరీకి 3, అన్ రిజర్వ్డు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, అన్‌రిజర్వ్డ్ కేటగిరీలకు కేటాయించిన వార్డుల వివరాలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఖరారు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. మహిళలకు రిజర్వ్ చేసిన వార్డులను డ్రా విధానంలో ఎంపిక చేసి ప్రకటించినట్లు తెలిపారు. రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియలో జెడ్పి సీఈవో జానకి రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు ,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా హమాలీ కాలనీలో పాలింకర్ సంతోష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు





**జహీరాబాద్, జనవరి 17( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ పట్టణ పరిధిలోని సంక్రాంతి పండుగ సందర్భంగా హమాలి కాలని మహిళలకు పెద్దమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం నాడు యువ నాయకులు పాలెంకర్ సంతోష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీలు భాగంగా కాలనీ మహిళలు పాల్గొని పోటాపోటీగా చుక్కల ముగ్గులు వేసి మహిళలు సత్తా చాటుకున్నారు. కాలోనికి అవసరమయ్యే విధానంగా కాలనీ ప్రజలతో మమేకమై ఉంటానని పాలెం కార్ సంతోష్ అన్నారు. సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందించారు. మన సాంప్రదాయాలను గౌరవిస్తూ మహిళలు అత్యంత ఉత్సాహంతో ఈ పోటీలో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు, ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### రెవెన్యూ అధికారులు ఇంత నిర్లక్ష్యమెందుకు

## పదకొండు దాటినా విధులకు రారెందుకు





**చిన్నకోడూరు, జనవరి17,(ప్రజా జ్యోతి):-** నిత్యం ప్రజాసేవలే లక్ష్యంగా పనిచేయాల్సిన రెవెన్యూ శాఖఅధికారులు, ఉద్యోగుల తీరుతో చిన్నకోదురు మండల రెవెన్యూ కార్యాలయం నిర్లక్ష్యానికి ప్రతీకగా మారుతోంది. పని వేళలు దాటినా అధికారులు విధులకు చేరకపోవడంతో చిన్న పనుల కోసం వచ్చినా గంటల తరబడి ఎదురు చూడాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంది. ప్రధానంగా భూముల రికార్డులు, ఆయా రకాల సర్టిఫికెట్లు, దరఖాస్తుల పరిశీలన వంటి కీలక పనులు ఆలస్యమవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సమయపాలన పాటించకపోవడం వల్ల రోజువారీ పనులు నిలిచిపోతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి చిన్నకోదురు రెవెన్యూ కార్యాలయంలో క్రమశిక్షణ నెలకొల్పాలని, ప్రజలకు తక్షణమే న్యాయం జరగేలా చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

### – బాధిత కుటుంబానికి సర్పంచ్ తక్షణ ఆర్థికసహాయం



**మిరుదొడ్డి, జనవరి 17,( ప్రజాజ్యోతి) :** మిరుదొడ్డి మండల కేంద్రంలోని 4వ వార్డు లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదవశాత్తు గుడిసె కాలిపోయిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. నిన్న రాత్రి సుమారు 9:00 గంటల సమయంలో ముక్కపల్లి ఎల్లవ్వ గుడిసె పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో వారు ఇల్లు నిర్మించుకోవడానికి దాచుకున్న సుమారు రూ.50,000 నగదు అగ్నికి ఆహుతైంది. సంఘటన విషయం 4వ వార్డు పెద్దమతారి ఎల్లవ్వ ద్వారా తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఎలుముల మహేశ్వరి దేవరాజ్ వెంటనే స్పందించి, ఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.5,000 నగదు అందజేశారు. అలాగే ప్రభుత్వం తరపున కూడా తగిన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామ సెక్రటరీ ఎండీ ఫహీమ్, లైన్‌మాన్ నవీన్ కు ఫోన్ ద్వారా సంప్రదించి, ప్రభుత్వం నుంచి సహాయం పొందేందుకు అవసరమైన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దకురుమ కరుణాకర్, వార్డు సభ్యులు పెద్దమతారి ఎల్లవ్వ, గుండోళ్ల మల్లేశం, లక్ష్మణ్, మద్దెల రాజయ్య, పూస రాజు, కాలనివాసులు పెద్దమ్మతారి మల్లేశం, ముక్కపల్లి కనకరాజు, ఎర్రోళ్ల దీపక్, చిన్నగాళ్ల బాలరాజయ్య, ఎర్రోళ్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం నిర్వీర్యానికే విబి రాంజీ చట్టం

### – సీఐటీయు జిల్లా కార్యదర్శి గోపాలస్వామి

### – లేబర్ కోడ్లు, విబి రాంజీ చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సవరణ బిల్లుల రద్దుకై పోరుబాట



**తొగుట, జనవరి 17(ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికే కేంద్ర ప్రభుత్వం విబి రాంజీ చట్టం తీసుకొని వస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి కే.గోపాలస్వామి ఆరోపించారు. లేబర్ కోడ్లు, విబి రాంజీ చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సవరణ బిల్లుల రద్దుకై ఈ నెల 19 న సిద్దిపేట జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన సభను జయప్రదం చేయాలని కోరుతూ సిద్దిపేట జిల్లా తొగుట మండల కేంద్రానికి చేరుకున్న పోరు జీపు జాత సందర్భంగా మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి కే గోపాలస్వామి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక, వ్యవసాయ కార్మికుల, రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొస్తూ దేశ సంపదను లూటీ చేసే కుట్రలు చేస్తుందని, అందులో భాగంగానే 29 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్లు, ఉపాధి హామీ నిర్వీర్యానికి వీబీ రాంజీ చట్టం తీసుకువచ్చారని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని దివాలా తీసే విధంగా జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లు తీసుకువచ్చి కార్మికులను రైతులను, వ్యవసాయ కార్మికులను మోసం చేస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తుందని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లబండ శశిధర్ మాట్లాడుతూ వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చిందని మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ చట్టాన్ని మారుస్తూ పథకం రూపంలో విబి రాంజీ చట్టం తీసుకు వచ్చారని విమర్శించారు. దీనివల్ల గ్రామీణ స్థాయిలో పేదలు ఉపాధి కోల్పోయి మళ్లీ ఇతర పట్టణాలకు వలసలు వెళ్లే దుస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని దశలవారీగా పూర్తిగా తొలగించే కుట్రలో భాగంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. రాజ్యాంగ హక్కు ప్రకారం విత్తన చట్టం రాష్ట్రాల పరిధిలో ఉండాలి కానీ కేంద్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకొని రైతులను మోసం చేసే విధంగా కుట్రలు చేస్తుందని విమర్శించారు. వీటన్నిటికీ వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా జనవరి 16 నుండి 18 వరకు జీపు జాత నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల19న సిద్ధిపేట జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. తొగుట మండల ప్రాంత ప్రజలు, కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున ఈ పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి, సిఐటియు జిల్లా కోశాధికారి జి.భాస్కర్, సిఐటియు తొగుట మండల కన్వీనర్ ఏ.వసంత, కార్మికులు వరమ్మ, పుష్పలత, హేమలత, అరుణ, మాణిక్యం, పోచయ్య, మల్లేశం, శ్యామల, శంకయ్య, భూదవ్వ, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి జాతరకు తరలిరండి

### – తొగుట మండలం వెంకట్రావుపేట వాగుగడ్డ వద్ద జాతర నిర్వహణ



**తొగుట, జనవరి 17 (ప్రజాజ్యోతి):** ప్రతి ఏటా మాఘ అమావాస్య జాతర సందర్భంగా ఆదివారం తొగుట మండలం వెంకట్రావుపేట లోని వాగుగడ్డ వద్ద జరిగే వెంకటేశ్వర స్వామి జాతర ను విజయవంతం చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం నిర్వహించే జాతరకు గ్రామ సర్పంచ్ బండారు కవిత స్వామిగౌడ్ ఆధ్వర్యంలో విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయడంతో పాటు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జాతర సందర్భంగా ఉదయం 11గంటలకు గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఉత్సవ విగ్రహాన్ని సేవ ద్వారా జాతర వద్దకు తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ జాతర సందర్భంగా ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ల ప్రదర్శన ఉంటుందని, కావున పెద్ద ఎత్తున ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు ఏర్పాటు చేసి జాతరను విజయవంతం చేయాలని కోరారు. జాతర సందర్భంగా గుట్ట వద్ద వెలసిన యోగేశ్వరాలయం, ఎల్లమ్మ, చౌడాలమ్మ, దుర్గమ్మ దేవాలయాలను, దర్గాను కూడా దర్శించుకొనే అవకాశం ఉంటుందని తెలిపారు. యోగేశ్వరాలయం ఎంతో ప్రసిద్ధి గాంచిందని మూడువైపులా పెద్ద బండలు ఉండగా ఈశాన్యంలో దారి ఉంటుందని వాస్తు రిత్యా ఆలయంకు ఈశాన్యంలో కూడవెల్లి ప్రవహిస్తుండటంతో వాస్తు రీత్యా ఎంతో ప్రశస్తం చెందిందన్నారు. ఇక్కడ కొలువు తీరిన యోగేశ్వరుడు భక్తుల పాలిట కొంగు బంగారమై నిలిచాడని పేర్కొన్నారు. ఈ జాతర కార్యక్రమం సాయంత్రం 4 నుండి రాత్రి 9 వరకు జరుగుతుంది. జాతరకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరు కావడం జరుగుతుందని ఆయన తెలిపారు. కావున వెంకట్రావుపేట గ్రామ ప్రజలతో పాటు చుట్టు పక్కల గ్రామాల వారు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, తరలివచ్చి జాతరను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ముందస్తు అడ్మిషన్లపై చర్యలు తీసుకోవాలి



**సిద్దిపేట రూరల్ , జనవరి 17 , (ప్రజాజ్యోతి) :**విద్యా చట్టాలను ట్రాఫిక్ నిబంధనల మాదిరిగా కఠినంగా అమలు చేయాలని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్లాపురం మధు అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ విద్యా సంవత్సరం కొనసాగుతుండగానే కొన్ని పాఠశాలలు వచ్చే విద్యా సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభించడం వల్ల తల్లిదండ్రులపై భారం పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గుడికందుల రవి తదితరులు పాల్గొన్నారు.

## తొగుటలో టీపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ




**తొగుట, జనవరి 17 (ప్రజాజ్యోతి):** టిపిటీఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆ శాఖ మండల అధ్యక్షుడు ఏ .ఉపేందర్, తొగుట కాంప్లెక్స్ హెచ్ఎం లు శనివారం విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం పిఆర్సి ని ప్రకటించి అది అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని టిపిటిఎఫ్ తొగుట మండలాధ్యక్షుడు బి.రాములు విజ్ఞప్తి చేశారు. 2023 జూలై మాసం డి.ఏ ప్రకటించి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఉద్యోగస్తులకు ఎంతో కృషి చేస్తున్నట్టుగా ప్రకటించుకుందని, ఇప్పటివరకు నాలుగు డిఏలు ప్రకటించవలసి ఉందని, గత రెండు సంవత్సరాలుగా రావాల్సిన నాలుగు డిఏ లను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టెట్ పరీక్ష అనేది ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి గాని అటు కేంద్ర ప్రభుత్వాన్నికి కానీ ఎడ్యుకేషన్ పాలసీ మీద పూర్తిస్థాయిలో అవగాహన లేదని, ఉత్తర భారత దేశంలోని కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలలో డీ.ఈడీ, బీఈడీ కంప్లీట్ చేసిన అభ్యర్థులు పొందిన మార్కులపై వారికి టీచర్ పోస్టులు కేటాయించడం జరుగుతుందని, ఆ రాష్ట్రాలలో డీఎస్సీ అనేది నిర్వహించడం లేదు కానీ దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాలలో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఎంపిక చేయడం ద్వారా ఈ వృత్తిలోకి రావడం జరుగుతుందన్నారు. జాతీయ నూతన విద్యా విధానం ప్రకారం ప్రతి టీచర్ డీఎస్సీ ద్వారా ఎంపిక అయిన తర్వాత ఉపాధ్యాయ వృత్తి లోకి రావడం జరిగిందని, టెట్ పేపర్ 1 టెట్ పేపర్ 2 లను సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులందరికీ మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ బాలరాజు, మోహన్ ,అన్నపూర్ణ, నాగలక్ష్మి, కవిత, మేఘమాల మేడం ,విశ్వరూప చారి, ఎస్ శ్రీనివాస్, శంభు రెడ్డి, లక్ష్మయ్య, రాజు, రామాచారి, బాల ఎల్లయ్య, శ్రీనివాస్, బ్రహ్మచారి పాల్గొన్నారు.

# దుకాణ సముదాయ నిర్మాణంలో అవకతవకలు

- దేవాదాయశాఖ నిబంధనలమేరకు కెటాయింపులు జరుగాలి
- మీడియా సమావేశంలో ఇందూరు మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ పటేల్



**తాండూరు జనవరి 17 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణం లోని శ్రీ భావిగి భద్రేశ్వర్ స్వామి దేవాలయ దుకాణ సముదాయం నిర్మాణంలో అవకతవకలు జరిగాయని ఇందూరు మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ పటేల్ మీడియా ముందు వెల్లడించారు. శనివారం రోజు తాండూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవాలయ సముదాయంలో ఎన్నో ఏండ్లుగా నివాసం ఉంటున్న వీరశైవ సమాజం కుటుంబాలను బలవంతంగా బయటికి నెట్టేసారని ఆవేదన వ్యక్తపరిచారు. దేవదాయశాఖ నియమాల ప్రకారం కాకుండా శ్రీ భద్రేశ్వర దేవాలయం చైర్మన్ ఇష్టానుసారంగా పురపాలక శాఖ గానీ, దేవదాయ శాఖ నుండి అనుమతులు పొందకుండానే దుకాణాలను నిర్మించాలని చెప్పారు. అలాగే పాలకవర్గం పదవి కాలం ముగిసిన కూడ ఎలా ప్రారంభించారని ప్రశ్నించారు. దుకాణ సముదాయాన్ని ప్రారంభించేందుకు ఏమి హక్కు ఉందని హడవుడి చేసి అధికారులను తప్పుదారి పట్టించారని చెప్పారు. ఇట్టి దుకాణ సముదాల పైన వీరశైవ సమాజ్యం కు సర్వ హక్కులు ఉన్నాయన్నారు. దుకాణాలను ఈనెల 31 వరకు కూడ ఎవరికి కేటాయించవద్దని కోర్టు సమయం ఇచ్చిందని గుర్తు చేశారు. కోర్టు జారీ చేసిన ఆర్డర్ పత్రాలు ప్రిన్సిపాల్ సెక్రటరీ అఫ్ ఎండోమెంట్ డిపార్ట్మెంట్, మున్సిపల్ కమిషనర్ కు కూడ అందాయని చెప్పారు. దేవాలయంకు సంబందించిన హస్తినిలోపకారి ఒప్పందం ప్రకారమే కేటాయింపులు చేశారని ఆరోపించారు. చట్ట ప్రకారం దుకాణాలను కేటాయించే వరకు తన పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.




# కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ అక్రమ అరెస్ట్

**సికింద్రాబాద్/బోయిన్ పల్లి, జనవరి 17.(ప్రజా జ్యోతి) :** సికింద్రాబాద్‌కు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో నిర్వహించిన శాంతి ర్యాలీ సందర్భంగా డాక్టర్ సామల హేమను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు. శనివారం ఎం.జి రోడ్ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జరిగిన ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. శాంతియుతంగా నిర్వహించనున్న ర్యాలీకి ముందుగా అనుమతులు ఇచ్చి, అర్ధరాత్రి సమయంలో అవి రద్దు చేయడం అన్యాయమని డాక్టర్ సామల హేమ మండి పడ్డారు. అనుమతులు ఇచ్చిన తర్వాత అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆమె పేర్కొన్నారు. పోలీసుల ప్రవర్తన దారుణంగా ఉందని, ఒక మహిళ ప్రజాప్రతి నిధి అని కూడా చూడకుండా దురుసుగా వ్యవహరించారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని అరెస్టులు చేసినా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు అయ్యే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా సికింద్రాబాద్‌ను ప్రత్యేక కార్పొరేషన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు విజయ, పింకీ, లక్ష్మి, గగన, లలిత, జ్యోతి, ప్రవళిక, సుజాత, భాగ్య, మనిమంజరి, సత్యవతి, పద్మ, అర్చనతో పాటు పెద్ద సంఖ్యలో మద్దతుదారులు పాల్గొన్నారు.





# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కలిసిన కుత్బుల్లాపూర్ టియూడబ్ల్యూజే హెచ్-143 నూతన కార్యవర్గం



**కుత్బుల్లాపూర్ జనవరి 17 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ టియూడబ్ల్యూజే హెచ్-143 నూతన కమిటీ వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే హెచ్ -143 రాష్ట్ర నాయకులు శివాజీ, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల, కుత్బుల్లాపూర్ టియుడబ్ల్యుజే హెచ్ 143 నూతన కమిటీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నాలేటి మాధవరెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, ఉపాధ్యక్షులు బాన్సువాడ వెంకటేష్, జాయింట్ సెక్రటరీ ఎర్రం గుప్తా, కార్యవర్గ సభ్యులు పి శివ, ఎన్ శివ, రవీందర్, ప్రసాద్ గుప్తా, కె ప్రసాద్ తదితర జర్నలిస్టు పాల్గొన్నారు. తదనంతరం ప్రజాజ్వాల తెలుగు దినపత్రిక క్యాలెండర్ స్థానిక జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు.

# సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు అయ్యే వరకు పోరాటం ఆగదు







**సికింద్రాబాద్/బోయిన్ పల్లి, జనవరి 17. (ప్రజా జ్యోతి) :** సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు తమ పోరాటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపేది లేదని లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నల్ల జెండాలు చేతబూని, మెడలో నల్ల కండువాలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మోండా మార్కెట్ నుంచి బాటా, జనరల్ బజార్ మీదుగా ఎం.జి రోడ్ మహాత్మా గాంధీ విగ్రహం వరకు చేరుకొని అక్కడ కొద్దిసేపు బైఠాయించారు. ర్యాలీకి అనుమతి లేదని పేర్కొంటూ పోలీసులు అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్‌తో పాటు పాల్గొన్న వారిని అరెస్ట్ చేసి రాంగోపాల్ పేట పోలీస్ స్టేషన్కు తరలించారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ పోలీస్ స్టేషన్‌లో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, లష్కర్ జిల్లా ఏర్పాటు కోసం గత రెండు సంవత్సరాలుగా పోరాటం కొనసాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఒకటి, నాలుగు నియోజకవర్గాలతో కూడిన జిల్లాలు కూడా ఉన్నాయని, ఈ విషయాన్ని ఇటీవల అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రస్తావించినట్టు గుర్తు చేశారు. అలాంటిది 14 నియోజకవర్గాలకు హైదరాబాద్ ఒక్కటే జిల్లా ఉండటం అన్యాయమని అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలతో లష్కర్ జిల్లా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఈ ప్రాంత ఎంపీగా ఉన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, అలాగే ఈ ప్రాంతానికే చెందిన ప్రస్తుత హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయలకు విజ్ఞాపనలు అందజేసినట్లు వివరించారు. ఇటీవల ప్రభుత్వం జిహెచ్ఎంసి ను డీలిమిటేషన్‌లో భాగంగా ఓ ఆర్ ఆర్ వరకు విస్తరించి 300 డివిజన్లకు పెంచిందని, ఆ 300 డివిజన్లను మూడు కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసే ప్రయత్నంలో 220 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన సికింద్రాబాద్ పేరు, ఈ ప్రాంత అస్తిత్వాన్ని దెబ్బతీయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. జిహెచ్ఎంసి ఏర్పాటుకు ముందు సికింద్రాబాద్ ప్రత్యేక మున్సిపాలిటీగా ఉన్న విషయాన్ని గుర్తు చేస్తూ, సికింద్రాబాద్ పేరుతోనే మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు అన్ని వర్గాల నుండి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలందరికీ తమ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని లేఖలు కూడా పంపినట్లు చెప్పారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సికింద్రాబాద్ గురించి "మేమేమీ చేయలేద"ని చెప్పడం పూర్తిగా అసత్యమని మండిపడ్డారు. సికింద్రాబాద్ పరిధిలోని పోలీస్ సర్కిల్స్, జిహెచ్ఎంసి డివిజన్లను మల్కాజిగిరి జోన్లలో కలపడం ఇప్పటికే అమలులో ఉందని తెలిపారు. ఈ ప్రాంత చరిత్ర, అస్తిత్వం కాపాడాలంటే సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు తప్పనిసరి అని అన్నారు. దీనికోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా తలసాని శ్రీనివాస్ యాదవ్ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి శాంతి ర్యాలీకి పిలుపునిచ్చారని, అనుమతుల విషయంలో పోలీసు అధికారుల మధ్యనే స్పష్టత లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని వివరించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయించి అనుమతులు తెచ్చుకొని భారీ ర్యాలీ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. శనివారం నిర్వహించిన ర్యాలీకి హాజరై మద్దతు తెలిపిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణతో పాటు తలసాని స్కైలాబ్ యాదవ్, శ్రీహరి, నాగులు, కె. కిషోర్ కుమార్, కొండాపురం మహేష్ యాదవ్, ఆరీఫ్, నాగలక్ష్మి, అమర్, జగదీష్, సత్యనారాయణ, మహేశ్వర్ రెడ్డి, పాండు యాదవ్, లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్

# సికింద్రాబాద్‌కు ప్రత్యేక కార్పొరేషన్ డిమాండ్‌తో భారీ శాంతి ర్యాలీ

చారిత్రక పేరు మార్పు యత్నాలను తీవ్రంగా వ్యతిరేకించిన ప్రజలు



**సికింద్రాబాద్ / బోయిన్ పల్లి, జనవరి 17.(ప్రజా జ్యోతి) :** మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు, తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఇన్‌చార్జ్ గజ్జెల నాగేష్ నాయకత్వంలో సికింద్రాబాద్‌కు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో పాటు, సికింద్రాబాద్ చారిత్రక పేరును మార్చే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ భారీ ఎత్తున శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ శాంతి ర్యాలీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి ప్రారంభమై శాంతియుతంగా కొనసాగింది. ర్యాలీలో మాజీ బోర్డు సభ్యులు, ప్రముఖ నాయకులు అనితా ప్రభాకర్, జక్కుల మహేశ్వర్ రెడ్డి, లోకనాథ్, నళిని వెంకట్రావు, పండు యాదవ్ పాల్గొన్నారు. అలాగే బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్, వార్డు నెం.5 డివిజన్ అధ్యక్షుడు కిరణ్, వార్డు నెం.4 పానస సంతోష్, వార్డు నెం.3 సాయి కిరణ్, ఏఎల్ ఆనంద్, కంకయ్య, శివ యాదవ్, శేఖర్, నిత్య, నవీన్, గణేష్, నారాయణ, బాబు, శత్రు, జోడీ బ్రదర్స్, రాపోలు మాధురి, నిసి, బాబమ్మ, ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు పెద్ద సంఖ్యలో మహిళా నాయకులు, అలాగే బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కూడా ఈ ర్యాలీలో పాల్గొని ఉద్యమానికి మద్దతు తెలిపారు. కంటోన్మెంట్ ప్రాంతానికి చెందిన ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించారు. ర్యాలీ పూర్తిగా శాంతియుతంగా కొనసాగుతున్నప్పటికీ, పోలీసులు చట్టవిరుద్ధంగా నాయకులు, కార్యకర్తలను బలవంతంగా అరెస్టు చేసి ఓస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ అన్యాయ పోలీసు చర్యను కంటోన్మెంట్ ప్రజలు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సికింద్రాబాద్ గుర్తింపు, చరిత్ర, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడతామని స్పష్టం చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అడ్డుకోలేరని, సికింద్రాబాద్‌కు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు అయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

# సీనియర్ అకౌంటెంట్‌గా శ్రీనివాస్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 17 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని భజ్జ్యు నాయక్ తాండకి చెందిన శ్రీనివాస్ గ్రూప్ – 3 పరీక్షల్లో సీనియర్ అకౌంటెంట్‌గా సత్తా చాటాడు. శుక్రవారం రోజు నగరంలోని శిల్పకళ వేదికలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి సీనియర్ అకౌంటెంట్‌గా నియామక పత్రం అందుకున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజన విద్యార్థి శ్రీనివాస్ గ్రూప్ – 3 పరీక్షల్లో సత్తా చాటి సీనియర్ అకౌంటెంట్‌గా తాండూర్‌లో విధులు నిర్వహించడానికి నియామక పత్రం అందుకున్న సందర్భంగా గ్రామస్తులు, మండల నాయకులు, ఎస్టీ సెల్ నాయకులు శ్రీనివాస్ పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

# బాచుపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో నవ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్ జనవరి 17(ప్రజా జ్యోతి) :** బాచుపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నవ తెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను జర్నలిస్ట్ సౌభాగ్యవతి మరియు పార్టీ కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాసమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టుల సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ప్రజల పక్షాన నిలిచే మీడియాకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని, తెలంగాణ అభివృద్ధి మరియు సంక్షేమానికి ప్రజలు--మీడియా కలిసి ముందుకు సాగాలని తెలిపారు.

# జిహెచ్ఎంసి రిజర్వేషన్లలో దళితులకు జరిగిన అన్యాయంపై ఎమ్మెల్యే మాణిక్రావుతో మహా ఎమ్మార్పీఎస్ చర్చలు

**కుత్బుల్లాపూర్ జనవరి 17 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో జిహెచ్ఎంసి మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లో దళితులకు జరిగిన తీవ్ర అన్యాయం పై జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్రావు తో సుదీర్ఘంగా చర్చించటం జరిగింది. మహా ఎమ్మార్పీఎస్ తీసుకునే కార్యాచరకు ఎమ్మెల్యే పూర్తి మద్దతు ఇస్తామని తెలియజేయడం జరిగింది.

# తాడ బంద్ చౌరస్తా ప్రజల ఓర్పును పరీక్షిస్తున్న మురుగునీటి ప్రవాహం

– స్పెషల్ ఫోకస్ ప్రజా జ్యోతి ప్రతినిధి

– తాడ బంద్ చౌరస్తా వద్ద ప్రధాన రహదారిపై పొంగిపొర్లుతున్న మురుగునీరు






**బోయిన్ పల్లి, జనవరి 17. (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ పరిధిలోని తాడ బంద్ చౌరస్తా వద్ద మురుగునీటి సమస్య రోజు రోజుకు తీవ్రమవుతోంది. ప్రధాన రహదారిపై మురుగునీరు పొంగిపొర్లుతూ మూడు రోజులుగా నిల్వ ఉండటంతో ఆ ప్రాంతం మొత్తం దుర్వాసనతో నిండిపోయింది. రహదారిపై నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా స్కూల్ పిల్లలు, వృద్ధులు, మహిళలు నడవలేని పరిస్థితి నెలకొంది. మురుగునీటి నిల్వల కారణంగా దోమల బెడద విపరీతంగా పెరిగింది. జ్వరాలు, చర్మ వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు వస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుర్గంధం కారణంగా ఇళ్లలో కూర్చోవడమే కష్టంగా మారిందని, రాత్రి వేళ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని చెబుతున్నారు. ఈ సమస్యపై ఇప్పటికే అనేకసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు మండిపడుతున్నారు. పాలకవర్గం నిర్లక్ష్యం కారణంగానే సమస్య ఇంత తీవ్రంగా మారిందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే డ్రైనేజీ శుభ్రపరిచే పనులు చేపట్టి, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపాలని తాడ బంద్ మిలటరీ క్వార్టర్స్ వాసులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# పవర్ బోర్‌వెల్స్ విద్యుత్ పునరుద్ధరించాలి

– కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి, జనవరి 17.(ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ బోర్డు విద్యుత్ బిల్లులు చెల్లించడం లేదన్న కారణంతో విద్యుత్ అధికారులు పవర్ బోర్‌వెల్‌ల విద్యుత్ కనెక్షన్లను తొలగిస్తుండటంతో బస్తీల్లో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను టీఎస్‌పీడీసీఎల్ బోయిన్‌పల్లి డివిజన్ డీఈ వేణుగోపాల్ రావు దృష్టికి జంపన ప్రతాప్ తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన డీఈ వేణుగోపాల్ రావును మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ, పవర్ బోర్‌వెల్‌ల విద్యుత్ కనెక్షన్లు తొలగించడంతో ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వివరించారు. ఈ సందర్భంగా డీఈ వేణుగోపాల్ రావు మాట్లాడుతూ, కంటోన్మెంట్ బోర్డు సీఈఓకు ఇప్పటికే మూడు లేఖలు రాసినప్పటికీ ఎలాంటి స్పందన రాకపోవడంతోనే పవర్ బోర్‌వెల్‌ల విద్యుత్ కనెక్షన్లను తొలగించాల్సి వస్తోందని తెలిపారు. సమస్య పరిష్కారానికి కంటోన్మెంట్ బోర్డు సీఈఓతో చర్చించాలని జంపన ప్రతాప్‌కు సూచించారు. దీనిపై జంపన ప్రతాప్ స్పందిస్తూ, ఈ సమస్యను తాను సీఈఓ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని, అప్పటి వరకు పవర్ బోర్‌వెల్‌ల విద్యుత్ కనెక్షన్లు తొలగించవద్దని కోరారు. తాగునీటి సమస్య ప్రజల నిత్యావసర సమస్య అని, దీనిపై అధికారులు మానవతా దృక్పథంతో స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాశ్ బాంటియాతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న తోటి స్నేహ బృందం



**తలకొండపల్లి జనవరి17 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94వ సంవత్సరంలో పదవతరగతి పూర్తి చేసుకున్న స్నేహితులలో ఒకరైన గంగనముని మల్లేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న తోటి స్నేహితుల బృందం శనివారం గంగనముని మల్లేష్ యొక్క స్వగ్రామమైన కొత్తూరు గ్రామానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.60వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏం.కృష్ణయ్య, డి.అశోక్, ఎస్.చంద్రయ్య, ఎం.జైపాల్, ఈ.వెంకటయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

## ప్రమాదంలో గాయపడిన బిక్షపతిని పరామర్శించిన గూడూరు సర్పంచ్ చీటి సునీత వెంకటనర్సింగరావు



**ముస్తాబాద్, జనవరి 17 (ప్రజాజ్యోతి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామానికి చెందిన పుల్లూరు బిక్షపతి శుక్రవారం రోజున సుమారు 7 గంటల సమయంలో ప్రమాదవశాత్తు పని చేస్తుండగా గాయపడారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే గూడూరు గ్రామ సర్పంచ్ చీటి సునీత వెంకటనర్సింగరావు బాధితుడి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. బిక్షపతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అవసరమైన వైద్య సహాయం అందించాలని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. గ్రామ ప్రజలంతా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో 8వ వార్డు మెంబర్ పుల్లూరి సంతోష్, కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్, బి ఆర్ ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి కోడూరి మనీష్, చెక్కపెల్లి ఆంజనేయులు, అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## గూడెం గ్రామంలో కేంద్ర నిధులతో బోరు మోటార్ ఏర్పాటు

**– బండిసంజయ్‌కు గ్రామ ప్రజల కృతజ్ఞతలు**



**ముస్తాబాద్, జనవరి 17 (ప్రజా జ్యోతి) :** గూడెం గ్రామంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిధుల ద్వారా గ్రామానికి బోరు మోటార్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గూడెం గ్రామ ప్రజల తరఫున గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు బండి సంజయ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బీజేపీ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, బీజేపీ కుటుంబ సభ్యులు గూడెం గ్రామ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడెం గ్రామ సర్పంచ్ తాటిపల్లి శంకర్, ఉపసర్పంచ్ భవిత నవీన్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, బీజేపీ బూత్ అధ్యక్షులు దుంపలపల్లి అజయ్ గౌడ్, మెంగని అనిల్, పెంటమ్ నరేష్, చేపూరి శశి గౌడ్, బట్టు కుమార్, మాజీ సర్పంచ్ సరిత శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ బోరు మోటార్ ఏర్పాటు ద్వారా గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి.....

**– సుల్తానాబాద్ ఎస్సై అశోక్ రెడ్డి**



**సుల్తానాబాద్,జనవరి 17 (ప్రజా జ్యోతి) :** రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సుల్తానాబాద్ ఎస్సై అశోక్ రెడ్డి,ఏఎస్ఐ కరుణాకర్ అన్నారు. రోడ్డు భద్రత అవగాహన సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,చిన్న వయస్సు నుంచే రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అలాగే నాలుగు చక్రాల వాహనాలు నడిపేటప్పుడు సీటు బెల్ట్ ధరించడం ఎంతో అవసరమని సూచించారు. వేగ నియంత్రణ పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తప్పకుండా పాటించాలని విద్యార్థులకు వివరించారు.డ్రాయింగ్ పోటీల ద్వారా విద్యార్థులు రోడ్డు భద్రతపై చక్కటి సందేశాలను చిత్రాల రూపంలో తెలియజేశారని ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మునిందర్, అలీ,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థుల ఎంపిక.....



**సుల్తానాబాద్, జనవరి 17 (ప్రజా జ్యోతి) :** రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్)కు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.ఈ నెల 10వ తేదీన ఎన్‌టీపీసీ జ్యోతి నగర్ జడ్‌పి హెచ్‌ఎస్ పాఠశాలలో పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఐపీఎస్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు.అండర్ 8 విభాగంలో రన్నింగ్,లాంగ్ జంప్ పోటీల్లో అద్విత మాన్వి, అండర్10 విభాగంలో లాంగ్ జంప్‌లో బొల్లి దేవాన్ష్, అండర్ 14 విభాగంలో రన్నింగ్ పోటీలో మాటేటి సంప్రీత్ జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 18న ఆదిలాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు.విద్యార్థుల విజయం వెనుక ఉపాధ్యాయుల కృషి, క్రమశిక్షణ, కఠిన సాధన ముఖ్య కారణమని, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మరింత ప్రతిష్ఠ తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,శివ,సతీష్,మమతల తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మశాలి, భావన ఋషి సేవ సంఘం ఎన్నికలు



**వేములవాడ, జనవరి, 17: ప్రజాజ్యోతి :** వేములవాడ మార్కండేయ నగర్ 25వార్డ్‌లో పద్మశాలి కులస్తులు ప్రతి రెండు సంవత్సరంలకు ఒక సారిఎన్నికలు నిర్వహిస్తారు. ఎన్నికలు, హారహోరిగా జరుగుతాయి..ఈ ఎన్నికలు కౌన్సిలర్ అభ్యర్థి గెలుపునుచూసిస్తాయి.సంఘము, కట్టుబాట్లు క్రమశిక్షణకు, మారుపేరు, కలిగిన సంఘముగా, వేములవాడ పట్టణంలో పేరుంది. సంఘముసభ్యులు, వేములవాడపట్టణం మొత్తంలో ఇరవై అయిదు శాతం ఉంటే, డెబ్బైఅయిదుశాతం ప్రజలు మార్కండేయ నగర్, 25వార్డు లోనే నివాసం ఉన్నారు... అందువల్ల ఈ ఎన్నికలు ముఖ్యం గా మారినాయి. ఎన్నికలో, సి.ఏ, చదివిన, విద్యా వంతుడు, దూస.రఘుపోటీ చేయుచున్నాడు, ఇతనికి, పోటీలో సీనియర్పత్రికేయుడు మద్దిరాల.నరేశ్,పోటీలోఉన్నాడు. ఎన్నికలు వేములవాడలో రసభరింతముగా మారినవి. సంఘము సభ్యులును గత రెండు రోజులుగా హెూరాహెూరి ప్రచారం చేయుచున్నారు. ఈ ఎన్నికలు మునిసిపల్ ఎన్నికలు తలపిస్తున్నాయి. ఎవరుగెలుస్తారో వేచిచూడాలి ఎన్నికలు అధికారులుగా బూర. సదానందం,ఈగ,శ్రీనివాస్,మహేష్ వ్యవహరిస్తున్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్షలకు నోటిఫికేషన్ విడుదల

**జగిత్యాల, జనవరి 17: (ప్రజాదర్బార్) :** తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధిం చి 6వ తరగతిలో ప్రవేశానికి అలాగే 7 నుండి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి (మ్యాకప్ అడ్మిషన్స్) ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.?ఈ ప్రవేశ పరీక్షకు సంబంధించిన వివరాలు ? తేదీలు ?ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ 2026 జనవరి 11 నుండి 2026 ఫిబ్రవరి 28 వరకు.?హాల్ టికెట్ల డౌన్‌లోడ్ 2026 ఏప్రిల్ 9 నుండి.?పరీక్ష నిర్వహణ తేదీ 2026 ఏప్రిల్ 19 ఆదివారం వరకు ?పరీక్షా సమయాలు ?6వ తరగతి ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు.?7 నుండి 10వ తరగతి: మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు.?దరఖాస్తు రుసుము ఓబీసీ విద్యార్థులకు రూ. 200/- ఎస్ సి,ఎస్ టి,బీసీ,పిచ్ గా ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ. 125/-రూపాయలు ?దరఖాస్తు విధానం?అర్హులైన విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ట్ఠిజూం:₹/స్రఎ.వశ్రీఖఅస్త్రుఖు.స్రశీజ.అఅ ద్వారా నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి కోరారు.

## మాస శివరాత్రి సందర్భంగా జగిత్యాల నుండి పొలాస సహస్ర లింగాల దేవాలయం వరకు పాదయాత్ర



**జగిత్యాల టౌన్, జనవరి 17,ప్రజాజ్యోతి :** జగిత్యాల పట్టణంలోని పురానిపేట ఆంజనేయస్వామి ఆలయం నుండి జగిత్యాల భక్తబృందం ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు.మాస శివరాత్రి పురస్కరించుకొని శనివారం ఉదయం జగిత్యాల పట్టణంలోని పురానిపేట ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి అక్కడి నుండి భక్తి పాటలతో భజనలతో పాదయాత్రగా మహిళలు భక్తులు పొలాసలోని సహస్ర లింగాల దేవాలయం వరకు పాదయాత్ర చేపట్టారు.ఆలయానికి చేరుకొని సహస్ర లింగాలకు ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వాదాన్ని అందజేశారుఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు నలమాసు గంగాధర్ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో సీఎం కప్ టార్చ్ రిలే కార్యక్రమం ఘనంగా ప్రారంభం



**ముస్తాబాద్, జనవరి 17 (ప్రజా జ్యోతి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో సీఎం కప్ టార్చ్ రిలే కార్యక్రమాన్ని జిల్లా యువజన క్రీడా అధికారి రాందాస్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల యువత పల్లెల నుంచి ప్రపంచ స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో సీఎం కప్ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. క్రీడల ద్వారా యువతలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి సీఎం కప్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, పోటీ తత్వాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. టార్చ్ రిలే అనేది దీపపు కర్రల లేదా జ్వాలల పరంపరగా ఒక వ్యక్తి నుంచి మరొకరికి, ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి మంటను అందజేస్తూ తీసుకువెళ్లే ప్రతీకాత్మక కార్యక్రమమని వివరించారు. ముఖ్యంగా ఒలింపిక్ వంటి అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పురాతన ఒలింపియాలో వెలిగించిన జ్వాలను క్రీడల ప్రారంభానికి తీసుకువెళ్లే సంప్రదాయమే టార్చ్ రిలే అని తెలిపారు. ఇది ఐక్యత, శాంతి, క్రీడాస్ఫూర్తిని ప్రతిబింబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు చిగురు నరేష్, మెంగని శ్రీనివాస్, నక్కదాసరి రవి, మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి, ఎంపీడీవో లచ్చాలు, స్థానిక ఎస్సై గణేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, మండల వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్, శ్రీనివాస్, రాజశేఖర్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ-బీఆర్ఎస్‌లు అవినీతి కవలలు

**– బిఆర్ఎస్ హయాంలో స్మార్ట్ సిటీలో భారీ అవినీతి – కరీంనగర్‌లో మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటాం**

**– చొప్పదండి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం**



**కరీంనగర్ బ్యూరో, జనవరి 17( ప్రజాజ్యోతి) :** బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అవినీతి కవలలుగా మారి ప్రజల కష్టార్జితాన్ని దోచుకున్నాయని కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తీవ్ర విమర్శలు చేశారు. ఈ రెండు పార్టీలకు ప్రజలు ఇప్పటికే రెండుసార్లు అవకాశం ఇచ్చారని, వారి పాలనలో అభివృద్ధి కంటే పర్సంటేజీ కల్చర్‌నే చూశారని ఆయన అన్నారు.కరీంనగర్ నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్‌తో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో 90 శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రత్యక్ష పార్టీ గుర్తు లేకపోయినా కాంగ్రెస్ మద్దతుదారులు 70 శాతానికి పైగా స్థానాల్లో విజయం సాధించారని గుర్తు చేశారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ పొత్తు పెట్టుకున్నా కాంగ్రెస్‌ను దెబ్బతీయలేవని అన్నారు. గత ఎన్నికల్లోనే బి ఆర్ ఎస్, బిజెపిలకు ప్రజలు 30 శాతం మద్దతు కూడా ఇవ్వలేదని, రాబోయే ఎన్నికల్లో 10 శాతానికి పరిమితం అవుతారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఎక్కడా లేనివిధంగా అమలవుతున్నాయని చెప్పారు. రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలు ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. కరీంనగర్ నగరాన్ని గత పదేళ్లుగా బీఆర్ఎస్, బీజేపీ పాలకులు అవినీతికి అడ్డాగా మార్చారని ఆరోపించారు. స్మార్ట్ సిటీ పనులు, కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని, ఇంటింటికి తాగునీరు హామీ ఇచ్చినా పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్‌కు చెందిన కొందరు నేతలు ఇప్పుడు మరో అవతారంలో బీజేపీలోకి వెళ్లుతున్నారని, అవినీతి రూపం మారుతుందే తప్ప అవినీతి మాత్రం మారడం లేదని అన్నారు. కరీంనగర్ అభివృద్ధి కావాలంటే ఈసారి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున నగరాన్ని హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేయగలమని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలుచుకుని కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో నాయకులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మేనేని రాజనర్సింగారావు, ముద్దం తిరుపతి, ముద్దసాని రంగన్న, బానోతు శ్రవణ్ నాయక్, కొర్వి అరుణ్ కుమార్, రామిడి రాజిరెడ్డి, సురేందర్ రెడ్డి, లింగంపల్లి బాబు, కుంభాల రాజ్ కుమార్, సిరికొండ శివప్రసాద్, నెల్లి నరేష్, కంకణాల అనిల్ కుమార్, ఇరుమళ్ల మల్లేశం, ఇమ్రాన్, పెంట శేఖర్, పర్వత మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలకు ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

**– రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలతో మున్సిపల్ రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి**

**– డ్రా పద్ధతిలో మహిళా రిజర్వేషన్లు ఖరారు**

**– పారదర్శకంగా మున్సిపాలిటీ రిజర్వేషన్ల ఖరారు రాజకీయ పార్టీల హాజరు**

**– సజావుగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలి – జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



**జగిత్యాల టౌన్, జనవరి 17,ప్రజాజ్యోతి :** జగిత్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలకు సంబంధించిన మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియ శనివారం పూర్తయింది. జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ రిజర్వేషన్ల ప్రక్రియను చేపట్టారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీల్లోని కౌన్సిలర్ పదవులను ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు జనరల్ కేటగిరీల వారిగా విభజించి రిజర్వేషన్లను ఖరారు చేశారు. అనంతరం మహిళలకు కేటాయించాల్సిన రిజర్వేషన్లను డ్రా పద్ధతి ద్వారా నిర్ణయించారు.ఈ రిజర్వేషన్ల ఖరారు కార్యక్రమం పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలోనిర్వహించ బడిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్సిపల్ శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు ఈ ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షిస్తూ పాల్గొన్నారు.సజావుగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులు, ప్రజలు సహకరించాలని కోరారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగానే మున్సిపాలిటీల రిజర్వేషన్లను ఖరారు చేశామని తెలిపారు.మహిళా రిజర్వేషన్లను పూర్తిగా డ్రా పద్ధతిలో ఖరారు చేయడం జరిగిందని,ఎక్కడా వివక్షకు తావు లేకుండా ప్రక్రియను నిర్వహించామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం మొత్తం ప్రశాంత వాతావరణంలో, నియమ నిబంధనలకు అనుగుణంగా పూర్తయిందని చెప్పారు.

రిజర్వేషన్లకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారికంగా నమోదు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం సజావుగా కొనసాగేందుకు అన్ని వర్గాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజగౌడ్, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 2వ ఎడిషన్ సీఎం కప్ 2025-26 టార్చ్ ర్యాలీ



**కొడిమ్యాల, జనవరి 17, (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని జడ్పీ స్కూల్ గ్రౌండ్‌లో 2వ ఎడిషన్ చీఫ్ మినిస్టర్స్ కప్–2025 టార్చ్ ర్యాలీని ఎంపీడీఓ స్వరూప,ఎస్సై సందీప్, ఎంఈఓ శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైె క్రీడాకారు లను వెలికితీయడమే ఈ పోటీల ప్రధానోద్దేశ్యమన్నారు. క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, మండలం నుండి రాష్ట్రస్థాయి పోటీలలో పతకాలు సాధించాలని తెలిపారు.

గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీలో విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య, హెచ్‌ఎం విజయేంద్ర, ఎస్జీఎఫ్ మండల కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య, క్రీడాకారులు, పోలీస్ సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

వివిధ స్థాయిల్లో ఇలా..

- గ్రామ పంచాయతీ: ఈ నెల 17 నుండి 22
- మండల స్థాయి:ఈ నెల 28 నుంచి 31
- నియోజకవర్గ స్థాయి: ఫిబ్రవరి 3 నుంచి 5
- జిల్లా స్థాయి: ఫిబ్రవరి 9 నుండి 12
- రాష్ట్ర స్థాయి: ఫిబ్రవరి 20 నుండి 23 వరకు నిర్వహించనున్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు కళాశాల అభివృద్ధి కొరకు వినతిపత్రాన్ని సమర్పణ



**జగిత్యాల టౌన్, జనవరి 17, ప్రజాజ్యోతి :** జగిత్యాల ఎస్.కె.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అభివృద్ధికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించారు. శనివారం ఎస్.కె.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల జగిత్యాల యాజమాన్యం, అధ్యాపక బృందం, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి కళాశాల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కళాశాల కోసం మహిళలు మరియు పురుషులకు వేర్వేరు వసతి గృహాలు (హాస్టల్స్), ఆడిటోరియం నిర్మాణం, అలాగే కొత్త పీజీ కోర్సుల మంజూరు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రిని అభ్యర్థించారు. ఈ సదుపాయాలు అమలులోకి వస్తే, జగిత్యాల ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య మరింత అందుబాటులోకి వస్తుందని వివరించారు.వినతిపత్రానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ,ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్.కె.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల విద్యార్థులు మరియు సిబ్బంది అంతా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూల స్పందనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిపాదిత వసతులు, విద్యా విస్తరణలు త్వరలోనే అమలులోకి వచ్చి, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతాయని కళాశాల వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఏ. శ్రీనివాస్, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ ఆఫీసర్, జూలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్. పర్లపల్లి రాజు, వాణిజ్య విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ అంకం గోవర్ధన్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## బిఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపికైన పొన్నం మణికి అభినందనల వెల్లువ

**బిజెపి యూత్ అధ్యక్షుడు మూల ప్రశాంత్, యువత ఆధ్వర్యంలో ఘన సన్మానం**

**ఎండపల్లి, జనవరి 17, ప్రజా జ్యోతి :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన పొన్నం మణి ఇటీవల విడుదలైన స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్సెస్సీ జిడి) విడుదల చేసిన ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరిచి బిఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపిక కావడంతో,బిజెపి గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు,వార్డు సభ్యులు మూల ప్రశాంత్ ఆధ్వర్యంలో యువకులు, సంతోషం వ్యక్తం చేస్తూ ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మన గ్రామంలో పొన్నం మణి బిఎస్ఎఫ్ కానిస్టేబుల్ గా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, నిరుద్యోగ యువకులు కష్టపడి చదివితే ఫలితం అదే వస్తుందని, ప్రయత్నిస్తే సాధ్యం కానిది ఏం లేదని అలాగే ఎస్సెస్సీ జిడి ఫలితాల్లో బిఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా విజయం సాధించి ఎంతోమంది యువతకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు, ఈ కార్యక్రమంలో యువత, పాల్గొన్నారు



# రైతు బావుంటే.. రాష్ట్రం బావుంటుంది..

- అంకితభావంతో పనిచేస్తే భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉంటాం
- అవసరమైన ప్రతిఒక్కరికి సంక్షేమం అందాల్సిందే
- మన దేశంలో ఉన్న వనరులు అవకాశాలు యువత ఏ దేశానికి లేదు
- 10 లక్షల ఎకరాలలో పామాయిల్ పంటను సాగు చేసే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం
- నలుగురు ముఖ్యమంత్రిలతో పనిచేశా ఎవరి ప్రత్యేకత వారిది
- దేశ రాజధానిలో మనుషులు జీవించలేని పరిస్థితి వస్తుంది
- భూమాతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది
- గోదావరిలో నౌకాయాణానికి ప్రణాళికలు రూపొందిస్తాం
- కోకోనట్ బోర్డ్..ఆయిల్ ఫామ్ రిఫైనరీ ల కోసం ప్రయత్నిస్తున్నాం
- రహదారులు, ఎయిర్, రైల్వే, నౌకాయానం అనుసంధానం చేస్తే మరింత అభివృద్ధి సాధిస్తాం
- శ్రీరామనవమి రోజు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రామాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రేవంత్ రెడ్డి కిందిస్థాయి నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన తీరు యువరాజకీయ వేత్తలకు స్ఫూర్తి
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖామంత్రి తుమ్మల





**అశ్వారావుపేట, జనవరి 17, ప్రజాజ్యోతి :** రైతు బావుంటే రాష్ట్రం బావుంటుందని వ్యాపారం రాజకీయం ఉద్యోగం ఏదైనా సమాజం పట్ల అంకితభావంతో పనిచేస్తే భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉంటామని అప్పుడే మనం, మన కుటుంబం, మన రాష్ట్రం ఆనందంగా ఉంటుందని ఇది స్వయంకృషితోనే సాధ్యమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఉదయం మండలంలోని గంగారంలో తమ వ్యవసాయ క్షేత్రంలో మీడియా మిత్రులతో ఆయన చిట్ చాట్ నిర్వహించారు. మన దేశమే వ్యవసాయ ఆధారిత దేశమని అందుకే తెలంగాణ రాష్ట్రంలోని ప్రజాప్రభుత్వం వ్యవసాయనికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రతి అంశం రైతు చుట్టూనే అల్లుకొని ఉంటుందని రైతు అర్థికంగా అభివృద్ధి చెందితే సమాజంలోని అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని, రైతులకు అందించే అభివృద్ధి సంక్షేమ విషయంలో వెనకడిగేసే ప్రసక్తే లేదన్నారు. భూమాతనే రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వ్యవసాయానికి ఎక్కువగా ఎరువులు, పురుగుమందులు వాడకుండా సేంద్రియ వ్యవసాయం చేసేలా రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆయిల్ ఫామ్ గాని పంట గతంలో సత్తుపల్లి నియోజకవర్గానికి మాత్రమే పరిమితమైందని, కానీ నేడు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో 10 వేల ఎకరాల పైన పంట సాగుతుందన్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో అన్ని జిల్లాల్లోనూ పామాయిల్ ఫ్యాక్టరీలను తీసుకొచ్చేలా ప్రయత్నిస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేయటమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. పంటకు గ్యారెంటీ ఉంటే రైతుకు ఇబ్బంది లేదని అటువంటి పంట ఆయిల్ ఫామ్ కాబట్టి రైతులు ఆసక్తి చూపుతున్నారన్నారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు వస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని సంపద పెంచాలి అంటే వ్యవసాయం ఒకటే ప్రధాన మార్గమన్నారు. ఈ ప్రాంతంలో కోకోనట్ బోర్డు, ఆయిల్ ఫామ్ రిఫైనరీకి ప్రయత్నిస్తున్నామన్నారు. సన్నధాన్యానికి రూ.500 రూపాయలు బానిస ఇవ్వటం వల్ల ఉత్పత్తి పెరిగిందని తద్వారా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న సన్న బియ్యం పథకానికి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రైతు వేదికలకు సోలార్ సిస్టం ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాజకీయాలు వ్యక్తిగత స్వార్థంతో చేస్తే భవిష్యత్ తరాలకు నష్టం చేసిన వారిమవుతామని, చేసే ప్రతి పని చిత్తశుద్ధితో చేయాలన్నారు.

**శ్రీరామనవమి రోజు రామాలయం అభివృద్ధి పనులకు శ్రీకారం**

గత ప్రభుత్వంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం రామాలయం అభివృద్ధి పనులకు కార్యాచరణ ప్రారంభించిన నిధులు లేమి నోచుకోలేదని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి రామాలయం అభివృద్ధి సమస్యను తీసుకెళ్లిన వెంటనే స్థల సేకరణకు రూ.60 కోట్లు నిధులను కేటాయించరన్నారు రాబోయే శ్రీరామనవమి రోజు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టమన్నారు.

**గోదావరిలో నౌకాయాణానికి ప్రణాళికల రూపొందిస్తాం**

పోలవరం నిలువ నీరు భద్రాచలం వరకు ఉంటుందని సీతారామ ప్రాజెక్టుతో అనుసంధానం చేసి నౌకాయానానికి కూడా ప్రాణాలికలు రూపొందిస్తున్నామన్నారు. రహదారులు ఎయిర్ రైల్వే నౌకాయానం అనుసంధానం చేయడం ద్వారా మరింత అభివృద్ధి సాధిస్తామన్నారు.

**సూర్యాపేట నుండి అశ్వారావుపేట వరకు నాలుగు లైన్ల రహదారి**

సూర్యాపేట నుండి అశ్వారావుపేట వరకు ప్రస్తుతం ఉన్న రహదారిని జాతీయ రహదారిని నాలుగు లైన్లుగా విస్తరించేందుకు అనుమతులు వచ్చాయన్నారు. ఈ రహదారిని జీలుగుమిల్లి నుండి పోలవరం వెళ్లే జాతీయ రహదారికి అనుసంధానం చేయడం ద్వారా గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారికి కూడా కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ఈ రహదారి అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు.

## అన్నపురెడ్డిపల్లి మండలంలో సీఎం కప్ క్రీడల సందడి

– ఎర్రగుంట, అన్నపురెడ్డిపల్లి క్లస్టర్లలో గ్రామస్థాయి క్రీడల ర్యాలీలు





**అన్నపురెడ్డిపల్లి, జనవరి 17, ప్రజా జ్యోతి :** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల వివిధ గ్రామ పంచాయతీలలో సీ.ఎం కప్ గ్రామస్థాయి క్రీడలకు సంబంధించి ర్యాలీలను ఘనంగా నిర్వహించారు. అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని అన్నపురెడ్డిపల్లి మండలంలో ఈ కార్యక్రమాలు ఉత్సాహభరితంగా సాగాయి. ఉదయం ఎర్రగుంట క్లస్టర్ పరిధిలో పెద్దిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీలో సీ.ఎం కప్ గ్రామస్థాయి క్రీడల ర్యాలీని సర్పంచ్ సున్నం నాగభూషణం, ఉప సర్పంచ్ వేముల నరేష్ ప్రారంభించారు. అదే విధంగా అన్నపురెడ్డిపల్లి క్లస్టర్ పరిధిలో అన్నపురెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ లకావత్ లక్ష్మి, ఉప సర్పంచ్ మారగాని అశోక్ సీ.ఎం కప్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమాలు మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా, క్రీడల ఇంచార్జులు సున్నం కృష్ణారావు, లకావత్ జయరాం కార్యక్రమాల నిర్వహణను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మండల సీ.ఎం కప్ కన్వీనర్ మరియు మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ, గ్రామస్థాయి క్రీడా పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని క్రీడాస్ఫూర్తిని చాటాలని కోరారు. ఈ ర్యాలీలలో సబ్ ఇన్స్పెక్టర్ విజయ సింహారెడ్డి, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మారగాని శ్రీనివాసరావు, ఆలూరి కృష్ణారెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆంగోత్ వెంకటేశ్వరరావు, ఎర్రగుంట ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గుత్తెన శంకర్ మహదేవన్, మండల ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు నరేష్, యూనిస్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, క్రీడాకారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకే మద్దతు

– పార్టీ ఏదైనా బీసీ అభ్యర్థులు గెలుపుకు కృషి చేస్తా: మడత వెంకట్ గౌడ్



**ఇల్లెందు టౌన్, జనవరి 17, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థులు గెలుపుకు తన మద్దతు ఉంటుందని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ స్పష్టం చేశారు. శనివారం ఏక్తా హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ విషయంలో చేస్తున్న పోరాటంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇల్లెందు మున్సిపల్ ఎన్నికల్లో బిసి అభ్యర్థుల గెలుపుకు శక్తివంతం లేకుండా కృషి చేస్తారని తెలిపారు. ముఖ్యంగా యువతకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో ఎల్లవేళలా ముందుంటానని ఎన్నికల్లో రిజర్వేషన్ వచ్చిన రాకున్నా బిసి అభ్యర్థుల గెలుపుకు ముందు ఉంటానని స్పష్టం చేశారు. ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో తమ హయాంలో రూ. 150 కోట్ల నిధులను సమీకరించానని, ఆ నిధులను వినియోగించుకోవడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. పార్టీలకు అతీతంగా వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పోరాడుతానని స్పష్టం చేశారు. బీసీ ఉద్యమంలో తన వంతు పాత్రగా ముందుంటారని బీసీలకు న్యాయం చేసే దిశగా పోరాడుతానన్నారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మడత రమ మాట్లాడుతూ తమ పాలనలో ఇల్లందు మున్సిపాలిటీ అన్ని వార్డుల్లో మహిళలు తాగునీటి కోసం బిందెలు పట్టుకోకుండా ఇంటింటికి నీటిని సరఫరా చేశామని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో రాబోయే ఎన్నికల్లో మళ్లీ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

– జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

– ఖమ్మంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక మద్దులపల్లి నర్సింగ్ కళాశాల వద్ద హెలిపాడ్,పైలాన్,గ్రీన్ మాట్ అలంకరణ పనులను పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మూరు దయాకర్ రెడ్డి ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ రాయల నాగేశ్వరరావు, తుమ్మూరు దయాకరరెడ్డి లతో కలిసి మాట్లాడుతూ నేడు 18- 01- 2026 న ఉదయం 11.00 గంటలకు ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలకు విచ్చేయుచున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికి,బహిరంగ సభను జయప్రదం చేయుటకు శాసనమండలి మాజి సభ్యులు,శాసనసభ మాజి సభ్యులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘ అధ్యక్షులు, ప్రస్థుత , మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాస్వామికవాదులు, బ్లాక్ మండల, పట్టణ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు,జిల్లా అన్ని నియోజకవర్గాల కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమమును జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్ మూడుముంతల గంగరాజు యాదవ్,కిలారి అనిల్ కుమార్, ఏలూరి రవికుమార్, గజ్జి సూర్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఇల్లందు మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్లు ఖరారు



**ఇల్లందు, జనవరి 17, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని వార్డులకు సంబంధించిన రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ లాటరీ పద్ధతిలో నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనల మేరకు పూర్తి పారదర్శకతతో ఈ ప్రక్రియను నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారుల సమక్షంలో లాటరీ ప్రక్రియ కొనసాగినట్లు పేర్కొన్నారు. ఇల్లందు మున్సిపాలిటీలో మొత్తం 24 వార్డులు ఉండగా, వాటిలో షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎస్టీ)కు 2 వార్డులు, షెడ్యూల్డ్ కాస్ట్స్ (ఎస్సీ)కు 4 వార్డులు, బ్యాక్వర్డ్ క్లాసెస్ (బీసీ)కు 6 వార్డులు, సాధారణ మహిళలకు 6 వార్డులు, అన్‌రిజర్వ్డ్ కేటగిరీలో 6 వార్డులు కేటాయించినట్లు తెలిపారు. ఎస్టీకి కేటాయించిన 2 వార్డులలో వార్డు నెంబర్లు 11, 3గా ఖరారయ్యాయని, ఇందులో ఎస్టీ మహిళలకు వార్డు నెంబర్ 11, ఎస్టీ జనరల్‌కు వార్డు నెంబర్ 3 కేటాయించారన్నారు. ఎస్సీకి మొత్తం 4 వార్డులు రిజర్వ్ చేయగా వార్డు నెంబర్లు 24, 12, 21, 14గా నిర్ణయించగా, వీటిలో ఎస్సీ మహిళలకు 12, 24 వార్డులు, ఎస్సీ జనరల్‌కు 21, 14 వార్డులు కేటాయించినట్లు తెలిపారు. బ్యాక్వర్డ్ క్లాసెస్ (బీసీ) కేటగిరీలో 6 వార్డులు రిజర్వ్ వార్డు నెంబర్లు 13, 10, 15, 2, 17, 9గా ఖరారయ్యాయని, ఇందులో బీసీ మహిళలకు 9, 2, 15 వార్డులు, బీసీ జనరల్‌కు 13, 10, 17 వార్డులు కేటాయించినట్లు పేర్కొన్నారు. సాధారణ మహిళలకు మొత్తం 6 వార్డులు రిజర్వ్ వార్డు నెంబర్లు 16, 4, 6, 19, 5, 18గా నిర్ణయించడం జరిగిందన్నారు. అన్‌రిజర్వ్డ్ కేటగిరీలో మొత్తం 6 వార్డులలో 8, 7, 23, 1, 20, 22 గా ఖరారైనట్లు తెలిపారు. 2011 జనాభా ప్రాతిపదికన బీసీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరిస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ఇల్లందు మున్సిపాలిటీ వార్డులకు రిజర్వేషన్లు కేటాయించినట్లు స్పష్టం చేశారు. లాటరీ పద్ధతిలో ఖరారైన ఈ రిజర్వేషన్ల పూర్తి వివరాలను ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు నివేదించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సంబంధిత మున్సిపల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ చేసిన అభివృద్ధే మున్సిపాలిటీ గెలుపు

– కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలి: ఎమ్మెల్యే









**ఇల్లందు, జనవరి 17, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలు కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్దే మున్సిపాలిటీ గెలుపులో కీలకమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మున్సిపల్ పరిధిలోని 4, 5 వార్డులలో ఎమ్మెల్యే ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎవరైనా ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి ప్రజల కళ్ళకు కనిపిస్తుందని, మీ ఓటుతో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. పదేళ్ళు పాలించిన నాయకులు ఒక్క ఇళ్ళు అయిన మున్సిపాలిటికి తెచ్చారా అని, బిఆర్ఎస్ నాయకులు ఇంటికి వస్తే అడుగమని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రేషన్ కార్డులు, వడ్డీలేని ఋణాలు వంటి మరెన్నో పథకాలను ప్రవేశ పెట్టడం వల్ల లబ్ది పొందిన ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. అదేవిధంగా ఆయా వార్డులలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. అనంతరం తమ ఇండ్ల వద్దకు వచ్చిన ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, సీనియర్ నాయకులు కోరం సురేందర్, మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు యదలపల్లి అనసూయ, దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ చైర్మన్ లు పులిగళ్ల మాధవరావు, సయ్యద్ జానీ పాషా, హరిహర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందె సదానందం, నాయకులు జాఫర్, సుదర్శన్ కోరి, పింగళి నరేష్, మేకల శ్యామ్, ఇది గణేష్, గోచికొండ శ్రీదేవి, పడిదల నవీన్, పత్తి రంజిత్, సర్పంచులు పాయం లలిత, పాయం స్వాతి, బానోత్ శారద,వల్లాల మంగమ్మ, మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, కొండూరి నాగేష్, దండుగుల శివ, దాసు, పాయం ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తగూడెం, అశ్వరావుపేట, ఇల్లందు మున్సిపాలిటీ/కార్పొరేషన్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు


– జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి జితేష్ పాటిల్



**పాల్వంచ :కొత్తగూడెం కలెక్టరేట్: జనవరి 17: ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, అశ్వరావుపేట మున్సిపాలిటీ, ఇల్లందు మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ లాటరీ పద్ధతిలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తెలిపారు, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మరియు నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకతతో రిజర్వేషన్ ప్రక్రియను చేపట్టినట్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు సంబంధిత అధికారుల సమక్షంలో లాటరీ ప్రక్రియ పూర్తయినట్లు స్పష్టం చేశారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 60 వార్డులున్నాయి. వీటిలో ఎస్టీ 11, ఎస్సీ 12, బీసీ 7, సాధారణ మహిళలు 30 మరియు అన్‌రిజర్వ్డ్ 14 వార్డులు ఉన్నాయి. ఎస్టీ వార్డులు 20, 34, 9, 33, 23, 19, 3, 48, 31, 52, 32 గా ఖరారు అయ్యాయి. వీటిలో మహిళలు 34, 52, 31, 23, 9, జనరల్ వర్గానికి 20, 33, 19, 3, 48, 32 అనుగుణంగా ఉన్నాయి. ఎస్సీ వార్డులు 18, 47, 24, 13, 26, 17, 43, 15, 12, 27, 35, 28; మహిళలు 18, 13, 27, 15, 12, 35, జనరల్ 47, 24, 26, 17, 43, 28 గా ఉన్నాయి. బీసీ వార్డులు 46, 59, 21, 60, 30, 55, 53; మహిళలు 46, 60, 21, జనరల్ 59, 30, 55, 53. సాధారణ మహిళలు 10,5,11,54, 36,7,22,4,56,8,41, 37,57,2,1,16 అన్‌రిజర్వ్డ్ వార్డులు 5, 6, 14, 25, 29, 38, 39, 40, 42, 44, 45, 49, 50, 58 గా నిర్ణయించబడ్డాయి. అశ్వారావుపేట మున్సిపాలిటీ 22 వార్డులతో ఉంది. ఎస్టీ 3 (12, 14, 9) వార్డులు, వీటిలో మహిళ 12, జనరల్ 14, 9. ఎస్సీ 4 (2, 21, 7, 22), మహిళలు 2, 21, జనరల్ 7, 22. బీసీ 4 (1, 3, 4, 5), మహిళలు 4, 5, జనరల్ 1, 3. సాధారణ మహిళలు 6 (6, 8, 15, 16, 17, 20), అన్‌రిజర్వ్డ్ 5 (10, 11, 13, 18, 19) గా ఖరారు అయ్యాయి. ఇల్లందు మున్సిపాలిటీలి 24 వార్డులతో ఉంది. ఎస్టీ 2 (3, 11), మహిళ 11, జనరల్ 3. ఎస్సీ 4 (12, 14, 21, 24), మహిళలు 12, 24, జనరల్ 14, 21. బీసీ 6 (2, 9, 10, 13, 15, 17), మహిళలు 2, 9, 15, జనరల్ 10, 13, 17. సాధారణ మహిళలు 6 (4, 5, 6, 16, 18, 19), అన్‌రిజర్వ్డ్ 6 (1, 7, 8, 20, 22, 23) గా ఖరారు అయ్యాయి.జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వివరించారు, ఈ రిజర్వేషన్లు 2011 జనాభా ఆధారంగా, బీసీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరిస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలు మరియు మార్గదర్శకాలకు అనుగుణంగా ఖరారు చేయబడ్డాయి. లాటరీ ద్వారా ఖరారైన రిజర్వేషన్ల పూర్తి వివరాలను ప్రభుత్వం మరియు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కి నివేదించనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సంబంధిత మున్సిపల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సత్తా చాటేదెవరు..?



## నేడు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో సీఎం పర్యటన

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభిస్తారు. వ్యవసాయ మార్కెట్ ప్రారంభంతో పాటు మున్నేరు లింక్ కెనాల్ ప్రారంభిస్తారు. కూసుమంచిలో వందపడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తారు. ఇకపోతే వరంగల్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారు. మేడారంలో అమ్మవారి గద్దెలను ప్రారంభిస్తారు. అనంతరం మేడారంలో కేబినెట్ భేటీ ఉంటుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మంత్రులంతా అక్కడికి చేరుకుంటారు. మేడారంలో జరుగుతున్న సమ్మక్క–సారలమ్మ జాతర ఏర్పాట్లను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఇప్పటికే పరిశీలించారు. జాతర పనులు తుది దశకు చేరుకున్నాయని ఆమె వెల్లడించారు. ఆ తల్లుల దర్శనం కోసం అన్నివర్గాల ప్రజలు ఈ జాతరకు తరలివస్తారన్నారు. దాదాపు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని సీతక్క చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు. మేడారం భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి.. సమ్మక్క సారలమ్మ తల్లులతో ఎంతో భావోద్వేగ బంధం ఉందని గుర్తుచేశారు. అందుకే రూ.260 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పుకొచ్చారు. జనవరి 18న మేడారంలో దేవాలయాన్ని ప్రారంభించేందుకు సీఎం విచ్చేయనున్నారని తెలిపారు. ఇక్కడే కేబినెట్ సమావేశం సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కేబినేట్‌లో పలు కీలక అంశాలు చర్చించనున్నారు. అలాగే మున్సిపల్ ఎన్నికలపైనా చర్చిస్తారని సమాచారం. ఇకపోతే మేడారం వాట్సప్ చాట్ బాత్‌తోపాటు మొబైల్ యాప్‌నూ విడుదల చేశారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో హెల్త్ క్యాంప్, టాయిలెట్ బాక్సులు, రూట్ మ్యాప్‌లు, ట్రాఫిక్ అప్‌డేట్‌లు, సహాయ కేంద్రాల ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ, నీటి సౌకర్యం తదితర అన్ని సౌకర్యాల సమాచారం కోసం వాట్సాప్ నంబర్ 7658912300 అందుబాటులోకి తీసుకొచ్చినట్లు సీతక్క వివరించారు.

## తుగ్లక్ పాలన ఏంటో చూస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

మొట్టమొదటి పని టీఎస్‌ను టీజీగా చేశారు.. దీనివల్ల ఏ పేదవాడికి న్యాయం జరిగిందో తెలియదు.. తెలంగాణ తల్లిని తీసేసి కాంగ్రెస్ తల్లిని తీసుకొచ్చి పెట్టారన్నారు. ప్రజల దగ్గరికి పాలన పోవాలని అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందాలని వికేంద్రీకరణను ఒక విశాల దృక్పథంతోనే కేసీఆర్ ప్రారంభించారని.. కొత్త గ్రామాలు మండలాలు రెవెన్యూ డివిజన్లు జిల్లాలను ఏర్పాటు చేశారన్నారు. 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చారని.. హైదరాబాదులోనూ వార్డులను జోన్లను పెంచడం జరిగిందన్నారు. వాటికి అభివృద్ధి నిధులను కూడా అధికంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ సికింద్రాబాద్ అనేది తెలంగాణ ప్రజల గొప్ప అస్తిత్వం చిహ్నాలు.. కానీ రేవంత్ రెడ్డి తీసుకున్న తుగ్లకు నిర్ణయం వలన సికింద్రాబాద్‌కి చారిత్రక గుర్తింపు పూర్తిగా పోయేటట్లు ఉన్నదని అభిప్రాయపడ్డారు. సికింద్రాబాద్లోని అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై.. ప్రభుత్వ



నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. ప్రజలంతా సంఘటితమై.. మా పార్టీని ఆహ్వానించడం జరిగిందని.. అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు మొత్తం మా పార్టీకి చెందిన వార అన్నారు. సికింద్రాబాద్లో పుట్టిన బిడ్డలుగా సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడాలని పోరాటం చేస్తున్నారు.. అధికారం ఇచ్చింది పట్టణాల అస్తిత్వాలను ప్రజల అస్తిత్వాలను గుర్తు లేకుండా చేరుపడం కోసం కాదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.. 'అధికారం ఇచ్చింది గ్యారెంటీలను అమలు చేయడానికి అధికారం ఇచ్చింది ప్రజలు వారికి మంచి చేయాలని.. కానీ ఇలాంటి ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేయడం లేదు.. హైదరాబాద్ నగరంలో రెండు సంవత్సరాలుగా ఒక్క ఇటుక కూడా పెట్టలేదు.. ఒక్క రోడ్డు కూడా వేయలేదు ఒక ఇల్లు కూడా కట్టలేదు.. కానీ నగరం మొత్తం తన విధ్వంసం ప్రణాళికలతోని ముందుకు పోతున్నారు.. ఈరోజు శాంతి ర్యాలీ పేరుతో సికింద్రాబాద్ ప్రజలు ప్రజాప్రతినిధులు ఒక కార్యక్రమాన్ని శాంతియుతంగా చేపట్టారు.. ప్రజల కోరిక మేరకు ప్రజాప్రతినిధులని కోరిక మేరకు తెలంగాణ భవన్ నుంచి బయలుదేరి వెళ్తామని సిద్ధంగా ఉన్నాం.. కానీ నిన్న రాత్రి వరకు అనుమతి ఉందని చెప్పి, ఇప్పుడు అనుమతి లేదని చెప్పి వేలాది మందిని కార్పొరేటర్లను, మాజీ కార్పొరేటర్ లను పార్టీ సీనియర్ నాయకులను సాధారణ ప్రజలను ఎక్కడికి అక్కడ అరెస్టు చేశారు.. ఇంత అరాచకంగా అక్రమంగా పనిచేస్తున్న ప్రభుత్వం అధికారం శాస్వతంగా కాదని గుర్తుపెట్టుకోవాలి.. ఇప్పుడున్న పదవిలో ఎల్లకాలం కొనసాగరని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలకు పరిపాలన ఫలాలు అందకుండా జిల్లాల పునర్విభజన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం జిల్లాల రద్దుపై చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ముఖ్య నేతలతో ఆయన మాట్లాడారు. పాలమూరు, నల్గొండ జిల్లాలకు సంబంధించిన పాలమూరు?రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనుల్లో జరుగుతున్న ఆలస్యం, కృష్ణా జలాల వాటా వంటి కీలక అంశాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు.

### మెదక్ మున్సిపల్ ఛైర్పర్సన్ గా బీసీ మహిళ..

### మహిళా జనరల్ ఛైర్పర్సన్ లుగా నర్సాపూర్, రామాయంపేట, తుప్రాన్

### మెదక్ మున్సిపాలిటీలకు రిజర్వేషన్లు ఖరారు

### గతంలో అన్నిస్థానాలూ బీఆర్ఎస్ వే

**పురపోరు లో సత్తా చాటేందుకు ప్రధాన పార్టీ లు సై అంటున్నాయి. ఇటీవల జరిగిన పంచా యితి ఎన్నికల్లో పార్టీల గుర్తు లేకపోవడంతో ఎవ్వరూ గెలిచినా మా వారే అంటూ గొప్పలకు పోయిన పార్టీలన్నింటికి ఎవరేంటో తేలిపోయే సమయం ఆసన్న మైంది. జిల్లాలోని రామాయంపేట, తుప్రాన్, నర్సాపూర్ తో పాటు మెదక్ మున్సిపాలిటీలకు రిజర్వేషన్ లను అధికారులు ఖరారు చేశారు. ఇప్పటి వరకు జరిగినవి ఒక లెక్క ఇప్పటి నుండి ఒక లెక్క అన్న చందంగా మునిసిపల్ పోరు అత్యంత ప్రతిష్ఠాత్మకం కానుంది. అన్నీ పార్టీలకు జీవన్మరణ సమస్య గా మారిన పురపోరులో సత్తా చాటేందుకు అన్ని పార్టీలు వ్యూహా లకు పదును పెడుతున్నారు. ఎట్లా చూసినా మార్చి నెల చివరి లోగా మునిసిపల్ ఎన్నికలు జరుగ నుండటంతో ఎలాగైనా సత్తా చాటేందుకు ప్రధాన పార్టీలన్నీ సిద్ధమవుతున్నాయి.**

మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి): పురపోరు లో సత్తా చాటేందుకు ప్రధాన పార్టీ లు సై అంటున్నాయి. ఇటీవల జరిగిన పంచా యితి ఎన్నికల్లో పార్టీల గుర్తు లేకపోవడంతో ఎవ్వరూ గెలిచినా మా వారే అంటూ గొప్పలకు పోయిన పార్టీలన్నింటికి ఎవరేంటో తేలిపోయే సమయం ఆసన్న మైంది. జిల్లాలోని రామాయంపేట, తుప్రాన్, నర్సాపూర్ తో పాటు మెదక్ మున్సిపాలిటీలకు రిజర్వేషన్ లను అధికారులు ఖరారు చేశారు. ఇప్పటి వరకు జరిగినవి ఒక లెక్క ఇప్పటి నుండి ఒక లెక్క అన్న చందంగా మునిసిపల్ పోరు అత్యంత ప్రతిష్ఠాత్మకం కానుంది. అన్నీ పార్టీలకు జీవన్మరణ సమస్య గా మారిన పురపోరులో సత్తా చాటేందుకు అన్ని పార్టీలు వ్యూహా లకు పదును పెడుతున్నారు. ఎట్లా చూసినా మార్చి నెల చివరి లోగా మునిసిపల్ ఎన్నికలు జరుగ నుండటంతో ఎలాగైనా సత్తా చాటేందుకు ప్రధాన పార్టీలన్నీ సిద్ధమ వుతున్నాయి.

**సత్తా చాటేదెవరు..?**

జిల్లాలోని నాలుగు మునిసిపల్ స్థానాలనూ గతంలో బీఆర్ ఎస్ పార్టీ చేజిక్కించుకుంది. అయితే 2023 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండటమే కాకుండా ఏకంగా ఎనిమిది పార్లమెంట్ స్థానాల్లో జయకేతనం ఎగురవేసింది.

అందులో మెదక్ పార్లమెంటు కూడా ఉంది. ఇటీవల జరిగిన పంచాయితి ఎన్నికల్లోనూ నర్సాపూర్ మినహా ఎక్కడా కూడా బీఆర్ఎస్ పార్టీ




అనుకున్న స్థాయిలో సత్తా చూపలేక పోయింది. అయితే పంచాయితి ఎన్నికల్లో గతంలో ఎప్పుడు లేని విదంగా కాంగ్రెస్, బిజెపి లు సైతం పుంజుకుని గతంలో ఎప్పుడూ సాధించని స్థానాలను కైవసం చేసుకున్నాయి. దీంతో పుర పోరులో సత్తా చాటిన వారి పార్టీకి రాజకీయ మనుగడ మరింత దీటుగా వెళ్లే అవకాశం ఉండటంతో అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా ఎన్నికల పోరుకు సిద్ధమవుతున్నాయి.

**గతంలో అన్నీ స్థానాలు బీఆర్ ఎస్ ఖాతాలోనే..**

జిల్లాలోని మెదక్ తో సహా మిగిలిన రామాయంపేట, తుప్రాన్, నర్సాపూర్ మునిసిపాలిటీల్లో బీఆర్ ఎస్ సత్తా చాటింది. నాలుగుకు నాలుగు స్థానాల్లోనూ గులాబీ జెండా ఎరుగవేశాయి. అయితే రాబోయే ఎన్నికల్లో బీఆర్ ఎస్ ప్రభావం ఆశించిన స్థాయిలో ఉండకపోయినప్పటికి కాంగ్రెస్, బీజేపీల్లో ఉన్న కాసింత దూరాన్ని దొరక బుచ్చుకుని అనుకున్న ఫలితాలు సాదించటంలో బిఆర్ ఎస్ మాత్రం కృషి చేయడం ఖాయమని మాత్రం చెప్పవచ్చు. ఇదే సమయంలో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో ఎలాగైనా సత్తా చాటేందుకు బీజేపీ, కాంగ్రెస్ లు సిద్దమవుతున్నాయి.ఇటీవల జరిగిన పంచాయితి ఎన్నికల్లో కాసిన్ని స్థానాలను గెలుచుకున్న కాంగ్రెస్, బిజెపి లు మునిసిపల్ ఎన్నికల్లో మాత్రం సత్తా చాటేందుకు సిద్ధమవు తున్నారు. ఇటీవల జరిగిన పంచాయతి ఎన్నికల్లో మెదక్ నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ గొప్ప విజయం సాధించినప్పటి కి,నర్సాపూర్ లో అనుకున్న స్థాయిలో ఫలితాలు పొందలేకపోయారు. పంచాయతి ఎన్నికల్లో జరిగిన తప్పులను మళ్ళీ పునరావృతం కాకుండా సత్తా చాటడమే లక్ష్యంగా అన్ని పార్టీలు సిద్ధమవుతునున్నాయి.

**ఖరారైన మున్సిపల్ రిజర్వేషన్లు:**

జిల్లాలోని మెదక్, రామాయంపేట, నర్సాపూర్, తూప్రాన్ మున్సిపాల్టీల రిజర్వేషన్లు శనివారం జిల్లా కలెక్టరేట్ లో ఖరారు చేశారు. అన్ని రాజకీయ పార్టీల నేతల సమక్షంలో మహిళా వార్డు స్థానాలను డ్రా విధానంలో ఎంపిక చేశారు. మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ స్థానం బీసీ మహిళలు కేటాయించారు.

**మెదక్ మున్సిపల్ 32 వార్డుల రిజర్వేషన్ వివరాలు..**

1. ఎస్సీ మహిళా, 2. ఎస్టీ జనరల్, 3. జనరల్ మహిళ, 4. జనరల్ మహిళ, 5. జనరల్, 6. జనరల్, 7. బీసీ మహిళ, 8. బీసీ మహిళ,9. జనరల్, 10. జనరల్ మహిళ, 11. బీసీ మహిళ,12. బీసీ మహిళ, 13. ఎస్సి మహిళా, 14. మహిళ జనరల్, 15. బీసీ జనరల్, 16. బీసీ జనరల్, 17. జనరల్ మహిళ, 18. ఎస్సీ జనరల్, 19. జనరల్, 20. బీసీ జనరల్, 21. బీసీ మహిళ, 22. జనరల్, 23.జనరల్ మహిళ, 24. బీసీ జనరల్, 25. బీసీ జనరల్, 26. ఎస్సీ జనరల్, 27. జనరల్ మహిళ, 28. జనరల్ మహిళ, 29. బీసీ జనరల్, 30. జనరల్, 31.జనరల్, 32.జనరల్ మహిళా ఇలా కేటాయిస్తూ ప్రకటన చేశారు.

## ఇరాన్ అల్లర్ల కుట్రదారు ట్రంప్

మొదటిపేజీ తరువాయి..

ఆరోపించారు. ఇటీవల చోటు చేసుకున్న ఆందోళనల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఖమేనీ తొలిసారి ప్రస్తావించారు. ఇటీవల ఆందోళనల వెనుక అమెరికా కుట్ర దాగుంది. ఇరాన్‌ను అణచివేయడం, ఆధిపత్యం చలాయించడం వారి లక్ష్యం. ఆందోళనల వేళ అమెరికా అధ్యక్షుడు స్వయంగా వ్యాఖ్యలు చేస్తూ నిరసనకారులకు మద్దతు ప్రకటించారు. అందుకే ఆయన్ను నేరస్థుడిగా పరిగణిస్తున్నాం. నిరసనల్లో పాల్గొన్నవారు అమెరికా కోసం పనిచేసిన వారే. విద్యా సంస్థలు, ప్రార్థనా మందిరాలను ధ్వంసం చేశారు. ఎంతో మందిని గాయపరిచారు' అని సుప్రీం లీడర్ ఖమేనీ పేర్కొన్నారు. ఆందోళనకారులు విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న మందుగుండు సామగ్రిని వినియోగించారని ఖమేనీ ఆరోపించారు. యుద్ధం వైపు దేశాన్ని తీసుకెళ్లాలని అనుకోవడం లేదన్నారు. నేరస్థుల్లో విదేశీయులూ ఉన్నారన్నారు. నేరస్థులెవరినీ విడిచిపెట్టబోమని, కేసులను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఆందోళనల్లో పాల్గొన్న వారిలో దాదాపు 800 మందికి ఇరాన్ మరణశిక్ష అమలు చేస్తుందనే వార్తలు వచ్చాయి. అమెరికా హెచ్చరికల నేపథ్యంలో గల్ఫ్ దేశాలు జోక్యం చేసుకోవడం తదితర పరిణామాల తర్వాత ఇరు దేశాలు వెనక్కి తగ్గినట్లు కనిపించింది. ఈ నేపథ్యంలో ఖమేనీ స్పందిస్తూ అమెరికాపై తీవ్ర వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మరోవైపు ఇరాన్ హింసాత్మక ఘటనల్లో ఇప్పటి వరకు 3వేలకు పైగా మరణించినట్లు అంతర్జాతీయ నివేదికలు వెల్లడించాయి.

## జనవరి 28నుండి మేడారం జాతర


మొదటిపేజీ తరువాయి..

ములుగు జిల్లాలో జరిగే అతిపెద్ద, విశిష్ట ఆదివాసిల జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రతి రెండు సంవత్సరాల కొకసారి జరుగుతుంది. ఈ సంవత్సరం జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల నుంచి సుమారు కోటిన్నరకు పైగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఇది ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా పేరొందింది. 12వ శతాబ్దంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాల ప్రాంతంలోని పొలవాసను పాలించే ఆదివాసి దొర మేడరాజు ఏకైక కుమార్తె సమ్మక్కను ఆయన మేనల్లుడైన మేడారం పాలకుడు పగిడిద్దరాజు కిచ్చి వివాహం చేశారు. ఈ దంపతులకు సారలమ్మ, జంపన్న ఇద్దరు సంతానం. కాకతీయులకు ప్రతీ సంవత్సరం చెల్లించే కప్పం కట్టలేదన్న కారణంతో కాకతీయ ప్రభువు మొదటి ప్రతాపరుద్రుడు పొలవాసపై దండెత్తుతాడు. ఆయన దాడికి తట్టుకోలేక మేడరాజు మేడారం పోయి అజ్ఞాత వాసం గడుపుతుంటాడు. మేడారాన్ని పాలించే పగిడిద్దరాజు కాకతీయుల సామంతునిగా వుంటూ కరువు కాటకాల కారణంగా కప్పం కట్టలేక పోతాడు. కప్పం కట్టకపోవడం, మేడరాజుకు ఆశ్రయం కల్పించడం, కోయ ఆదివాసిల సార్వభౌమునికి వ్యతిరేకంగా తిరుగుబాటు భావాజాలాన్ని నూరిపోసి రాజ్యాధికారాన్ని ధిక్కరిస్తున్నాడనే కారణాలతో పగిడిద్దరాజుపై ఆగ్రహం చెందిన ప్రతాపరుద్రుడు అతడిని అణచివేయడానికి తన ప్రధానమంత్రి యుగంధరుడితో మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారంపై దండెత్తుతాడు. సాంప్రదాయ ఆయుధాలు ధరించి పోరాడిన పగిడిద్దరాజు, సమ్మక్క, సారక్క, జంపన్న, గోవిందరాజులు విరోచితంగా పోరాటం చేసినప్పటికీ సుశిక్షితులైన అపార కాకతీయ సేనల ధాటికి తట్టుకోలేక పగిడిద్దరాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవిందరాజులు యుద్ధంలో మరణిస్తారు. పరాజయ వార్త విన్న జంపన్న అవమానాన్ని తట్టుకోలేక సంపెంగ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడతాడు. అప్పటి నుంచి సంపెంగవాగు జంపన్న వాగుగా ప్రసిద్ధి చెందింది. ఇక సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్పు తిప్పలు పెడుతుంది. ఆదివాసి మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాపరుద్రుడు ఆశ్చర్యచకితుడు అవుతాడు. చివరికి సమ్మక్కను కాకతీయుల సైన్యం వెనుక వైపు నుండి బరిసెతో పొడుస్తారు. శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుకల గుట్టవైపు వెళుతూ మార్గమధ్యములోనే అదృశ్యమవుతుంది. సమ్మక్కను వెతుక్కుంటూ వెళ్ళిన అనుచరులకు ఆమె జాడ కనిపించలేదు. కానీ ఆ ప్రాంతంలో ఒక పుట్ట దగ్గర పసుపు, కుంకుమలు గల కుంకుమ భరిణ లభిస్తుంది. దాన్ని సమ్మక్కగా భావించి అప్పటి నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున సమ్మక్క – సారలమ్మ జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. గిరిజనుల ఆచారం మేరకు ఈ సంప్రదాయ జాతరకు ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేసింది. గద్దెలను కొత్తగా నిర్మించింది. ఈ పనులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదివారం ప్రారంభిస్తారు.

## బంగ్లాలో ఆగని హింస

మొదటిపేజీ తరువాయి..

మీడియా కథనాల ప్రకారం రాజ్‌బరిలోని కరీం ఫిల్లింగ్ స్టేషన్‌లో రిపోన్ సాహా (30) పనిచేస్తున్నాడు. శుక్రవారం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బిఎన్‌పి) రాజ్‌బరి జిల్లా యూనిట్ మాజీ కోశాధికారి అబుల్ హాషేమ్ పెట్రోల్ కోసం వచ్చాడు. పెట్రోల్ కొట్టించుకున్నాక డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించాడు. రిపోన్ డబ్బు ఇవ్వాల్సిందిగా హాషేమ్‌ను అడగ్గా అతడిపైకి కారుతో దూసుకెళ్లాడు. కారు తనపై నుంచి వెళ్లడంతో తీవ్రగాయాల పాలైన రిపోన్ మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అబుల్ హాషేమ్‌ను, అతడి కారు డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967